
# తత్వజ్ఞానం



మహాత్మా శ్రీ రాంచంద్రజీ మహారాజ్

## లాలాజీ మహారాజ్

హృదయంలో పరమార్ధ చింతన, పరమేశ్వరుని యందు ప్రేమ వంటి సంస్కారములుదయించిననాడు సత్సంగము, సాహచర్యము కొఱకు అన్వేషణ తథ్యమగును.

జైమిని మహాముని కర్మ మార్గమునకు, వ్యాసమహర్షి జ్ఞాన మార్గమునకు ప్రాధాన్యత నిచ్చారు. కాలక్రమేణ అవియే కర్మసూత్రములని, బ్రహ్మ సూత్రములు (వేదాంత సూత్రములు) గ పేరుపొందాయి. యథార్థ జ్ఞాన ప్రాప్తికొఱకు సాధకుడు ముందుగా ఈ రెండు మార్గములను పాటించవలెను. వేదాంతమును గ్రహించుటకు మనిషికి తన జీవితమందలి అనుభవ జ్ఞానము అవసరం. ఆధ్యాత్మిక సాధన వలన ఆత్మోపరి ఆవరణలన్ని తొలగి జ్ఞానము యొక్క యథార్థస్థితి లభ్యమగును.

బ్రహ్మ విద్యా సర్వోపరి యది శూద్రహోపరోయ్

తడఃఉసే అపనాయియే జాతి వర్గకుల ఖోయ్

జాతి పాతి పోఛోనకోయి

హరికోభజైసోహరికాహోయి

బ్రహ్మవిద్య సర్వోత్కృష్టమైనది. ఈ విద్య జాతి కుల వర్గ విభేదాలు నశించిన నాడే లభ్యమగును. ఈ విద్యలో కులమతములకు ప్రాధాన్యత లేదు. ఈశ్వరుని ధ్యానించువాడు ఈశ్వరునికే చెందును. ఈ బ్రహ్మకార వృత్తిని గ్రహించి దానిని వ్యాప్తిగావించు సత్పురుషుడు త్రిలోక పూజ్యుడు, వందనీయుడు. అతడే మానవునికి నిజమయిన గురువు.

భోజో హారనుః ఢూండ్

ఢూండ్నా హారను ఢూండ్లే

బ్రహ్మకార వృత్తిని తెలుసుకొని సద్గురువు నాశ్రయించువాని జీవననౌక అతని సంసార సాగర దరిజేరుకుంటుంది. అతడు వృద్ధి చెందిన తన ఆత్మజ్ఞాన సంపదను గ్రహిస్తాడు. ధన్యజీవులు అట్టి

బ్రహ్మజ్ఞానమును మరింత గ్రహించి వృద్ధి పొందుతారు. ఆధ్యాత్మిక జీవనములో వారు ఇతరులను తమతో బాటు తోడుగ తీసుకొని వెడతారు.

సుఖదేవే దుఃఖకోహరే, దూర కర్రై అపరాధ్

కహే కబీరు వహకట్ మల్లై పరమ్ స్నేహీసాథ్

ఈశ్వరుని కృపాదృష్టి మానవునిపై పడినపుడే అతనికి భాగ్యోదయమవుతుంది. అతనికి సుఖసంతోషములు కల్గి దుఃఖములన్నీ దూరమగును. అపరాధములన్నింటికి క్షమా భిక్ష లభించును. పరమ స్నేహియైన మహాత్ముని సాన్నిహిత్యం లభించిన నాడు పరమేశ్వర ప్రాప్తి కల్గునని కబీర్ దాస్ అన్నారు.

జగత్ మేఁ చార్ రాంహై, తీన్ రాంవ్యోహార్

చౌతారాం నిజసార్ హై తాకా కరోవిచార్

ఏక్ రాం దశరథ్ ఘర్ డోలే, ఏక్రాం ఘట్ ఘట్ మే బోలే

ఏక్ రాం సకల్ పసారా ఏకాం నిర్గుణసే న్యారా

కౌన్ రాం ధశరథ్ ఘర్ లే, కౌన్ రాం ఘట్ ఘట్ మే బోలే

కౌన్ రాం సకల్ పసారా, కౌన్ రాం నిర్గుణ్సేన్యారా

ఆకార్ రాం దశరథ డోలై నిరాకార్ ఘట్ ఘట్ మే బోలే

బుంద్ రాం కా సకల్ పసారా నిరాలంబ్ సబ్ సేన్యారా

యహరాం వాస్తవ్ మే సత్ నాంహై ఔర్వ పాచవాపథ్ హై

సత్ నామ్! సత్ నామ్ ప్రాకృతమయినది. ఇదే ప్రతిజీవియొక్క అంతః కరణములో ప్రతిధ్వనించుచున్నది. సతో ఎక్కడ సాంగత్యం జరుగునో అదే సత్సంగం. సత్ అనగా ఈశ్వర్. ఈశ్వర సాంగత్యమే సత్సంగం. ఇది ఈశ్వరోపాసనం యొక్క సుందర స్వరూపం. సత్ నామం చేత ఆధ్యాత్మికత లభించి తద్వారా వాస్తవికత దృగ్గోచరమగును. అట్లే సత్సంగం చేత తత్వజ్ఞానము లభించి తద్వారా వాస్తవికత అవగాహనమగును.

ఏ మహాత్ముని దివ్య ప్రభావము చేత సత్ నామము, సత్సంగం వైపు ఆత్మ మళ్ళునో అతడే సద్గురువు.

ఈశ్ కృపాబినా గురునహీం గురుబినా నహీం జ్ఞాన్

జ్ఞాన్ బినా ఆత్మానహీం గావహి వేద పురాణ్

పరమేశ్వర కృపలేనిదే గురువు లభించడు. గురువు లేనిదే జ్ఞాన ప్రాప్తి దుర్లభము. ఈశ్వరుని పొందడం ఎంత కఠినమో, జ్ఞానమును పొందకయే ఆత్మను గ్రహించుట అంత కఠినము అని వేదపురాణములు ఘోషించుచున్నవి.

గురుకీబానీ బానీ గుడ్

బానీబీచ్ అమృత్ సారా

గురువుయొక్క వాణి బెల్లమువలె మధురము. గురువు యొక్క వాక్కులో అమృతసారం దాగి యున్నది. అది కేవలం జ్ఞానం ద్వారానే ప్రాప్త మగును. సద్గురువు పరమేశ్వరుని, మానవుని కలిపే సంధాన కర్త. వారియొక్క సహాయము చేతనే మనిషి ఈశ్వరుని వరకు చేరగలడు. కేవలం గురుశక్తి చేతనే మానవ జీవన సమస్యలు, కష్టములు తీరగలవు. అట్లే గురువు భగవంతుని నుండి మనిషికి గల దూరమును తగ్గించగలడు.

సత్ గురు మేరా సూర్మాకరే శబ్దకీచోట్

నా సద్గురువు గొప్ప మహాత్ముడు. వారు తమ పలుకులములుకులతో ఉచితానుచితమైన జ్ఞానమును కల్పింతురు.

దివ్యశక్తికి మారు పేరే దేవత లేదా ఈశ్వర్. ప్రతి ప్రాణి యందు దివ్యశక్తి నివాసముండును. అనగా ఈశ్వరాంశయే ప్రాణియందు ఆత్మరూపమయి సర్వదా విరజిల్లుచున్నది. అయినను ఆ దివ్యశక్తి గురించిన జ్ఞానము సామాన్య మానవునికి కల్గుట లేదు. ఈశ్వరేచ్ఛ లేదా గురు సహాయము లభించిన నాడే మనిషి యొక్క దృష్టి ఆ లక్ష్యము వైపు మళ్ళును. ప్రభువు కృపతో మానవునిలో నిక్షిప్తమైన ఆధ్యాత్మిక శక్తి ప్రకటితమగును. సిద్ధశక్తులు ఈ ఆధ్యాత్మిక శక్తి ముందు దిగదుడుపే. ఈ భూమండలముపై వెలసిన అవతార పురుషులందరు మాతృ గర్భమునుండి

జనించినవారే. మానవుని యందు ఏదేని ఒక దివ్యశక్తిగాని యోగ్యతగాని సిద్ధించినపుడు అది అతని యందు విభిన్న శక్తులుగ ప్రకటితమగును.

ప్రప్రథమంగా యున్నది వాస్తవికతయే నని అది నిగూఢమయి ఉన్నదని ఉపనిషత్తులు చాటుచున్నవి. ఆ వాస్తవికత స్థూలత్వమును పొంది పురుషుడయినాడు. ఈ పురుషుడు మానవుడే. శరీరములో నుండువాడు పురుషుడు. ఆత్మ శరీరములో సర్వ వేళలా బందీ అయి ఉండును. పురుషునికన్నా ఎంతో ఉన్నతమయిన స్థానములో సత్పురుషుడు అధికార హోదాలో ఉండును. ఒకరకంగా ప్రభువు రచనాకారుడు. ఈ ఆధిపత్యము చేతనే ప్రపంచము నందలి కార్యకలాపములన్నియు నడుచునున్నవి. సూర్యకిరణములు నలుదిక్కులా విరజిమ్మినట్లు, మణియొక్క కాంతిపుంజములు మెరియుచున్నట్లు గాను, సత్పురుషునికి నిమ్న భాగమున ఆదిమాయ ఆశ్రయించియున్నది. ఈ మాయ ఎప్పుడూ వలయాకారమున పరిభ్రమించుచున్నది. ఈ చక్ర భ్రమణ మందు సత్ పురుషుని నీడ పడినప్పుడు మాయా ప్రభావ మిశ్రితమయి మనిషిని నీడ ఆవరించిన తీరున ఒక విశేషమయిన వ్యక్తిత్వముగా పరిణమించినది. ఈ నీడ సత్పురుషుని నుండి ప్రకటితమైన కారణంగా ఒక విశేషమయిన వ్యక్తి ఉద్భవించినాడు. మాయలో నున్న శక్తియే ఈ వ్యక్తి యందు కూడా నిండియున్నది. ఈ మాయా కారణంగానే మనిషియందు అహంకార రూపమగు తత్వం దర్శితమగుచున్నది. అభిమానము ( అభి = విలువ, మానము = మనస్సును ఐక్యము చేయుట) అనగా మనస్సులో ఒక విలువను ధారణ చేయుట. మానవుడు అనగా అభిమానము కలవాడు. అభిమానియైనవాడు. ఒక వయోవృద్ధునితో సంబంధము పెట్టుకొని పెరిగి పెద్దవాడై వారివలనే తయారు కావలెనని అభిలాషపడుతాడు. కాని నిజానికి వారి వలె లేడు. అట్లే ఛాయా పురుషుడు తనలోని అభిమానము చేతనే తాను ఛాయా పురుషుడుగా గ్రహిస్తాడు. సత్ పురుషుని యొక్క తత్వమును తన తత్వముగా త్రికరణశుద్ధిగా స్వీకరిస్తాడు. ఉన్నదినేనే (అహం) అని తన అస్తిత్వమును ప్రకటించుకుంటాడు. ఈ అహంకారమే తన తత్వమునందు ఒక సామర్థ్యముగా పరిణమించినది. ఇలా పుట్టిన ఛాయా (సాయా) పురుషున్నే కాల పురుషుడు అని కూడా అంటారు.

ఈ విధంగా, చక్రభమణము చేయుచున్న మాయా గర్భమునుండి కాల పురుషుని జన్మ సంభవించినది. ఇక్కడినుండియే జనన మరణముల కాలచక్రం యొక్క పరి భ్రమణము మొదలయినది. వలయమనే వలలో మనిషి రాక పోకలతో కూడిన చిక్కుకొనిపోయినాడు.

ఈ కాల పురుషుడు తనంతట తాను రెండు భాగాలుగా విడిపోయినాడు. ఒక భాగం పురుషుడు, రెండవ భాగం ప్రకృతి. పురుషుడు (మానవుడు) అనగా జీవాత్మ (ఆత్మ). అలాగే ప్రకృతి అనగామాయ అని భావము. ఈ రెంటిచేత జరిపించవలసిన నిర్వాహణలో ఈశ్వరునికి సత్ పురుషుని నుండి తీసుకొనవలసి వచ్చినది. ప్రకృతి లేదా మాయ అనునది కేవలం సామర్థ్యమే. అది అన్ని తత్వములకు మూలము. ప్రకృతి ప్రాధాన్యము చేతనే తత్వము ఈ విధంగా సత్ పురుషుని అంశతో కాలపురుషునిగా జన్మించినది. ఎవరైతే ముందుగ ఏదేని ఒక వస్తువును ధారణ చేయగల్గిన యోగ్యతను పొంది ఉంటాడో అతడు ప్రధానమయినాడు. ఇదే ప్రధానతను ఎవరియందు గాని ధారణ జరిగిన తర్వాత ప్రకృతి అని అంటారు. జన్మధారణా క్రమంలో ఏ తత్వమైన పుట్టడమంటూ జరుగదు. అది కేవలం ప్రకటితమవుతుంది. ఈ రకంగా తత్వవిధానంలో ఏద్దైతే జన్మతః వస్తుందో తత్సంబంధమైన జ్ఞానం అది ప్రకటమయ్యే సమయంలోనే కలుగుతుంది. వ్యక్తిలోని భారమే అతని అహంకారం రూపంలో ఉంటుంది. ఈ అహంకారము యొక్క రూపాంతరమే మనస్సు, బుద్ధి, మరియు చిత్తము ఈ మూడు ను పరస్పరం ఒకదానికొకటి కలిసియే యున్నాయి. చిత్తంలో చింతన చేయు శక్తి యున్నది. మనస్సులో మననం లేక చింతన మరియు ఆలోచన చేయు శక్తి ఉన్నది. అహంకారమనేది కేవలం మనిషియొక్క అస్తిత్వమును సూచిస్తుంది. బుద్ధి యొక్క నిర్ణయములో దృఢత్వం ప్రధానంగా ఉంటుంది. కాలపురుషునిలో ఈ నాలుగు తత్వాలు గ్రహించగలిగ జ్ఞానావస్థ ఉదయించిన తరుణంలో ప్రకృతిలో వాటి ప్రాధాన్యత ప్రకటితమవుతుంది. అహంకారము వలననే శబ్దం ప్రకటితమగును. శబ్దం ప్రకటం కాగానే ఆకాశతత్వం జనిస్తుంది. శబ్దమువలన తాకే స్వభావం కల్గిన స్పర్శ జనిస్తుంది. దీనివలన వాయు తత్వవము యొక్క జ్ఞానము గోచరిస్తుంది. వాయువులోని ధ్వని ఆకాశతత్వమందలి భాగమే గాలి లేదా వాయు మథనముచే రూప తత్వము బహిర్గమవుతుంది. అదియే అగ్నియొక్క రూపధారణ చేయును. ఈ అగ్ని తత్వమునకు మూడు విశేషగుణములున్నవి. శబ్దము, స్పర్శ, రూపము. శబ్దము ఆకాశము యొక్క గుణము. స్పర్శవాయువు యొక్క గుణము. అట్లే రూపము అగ్ని యొక్క గుణము. ఈ రూపము చేతనే రుచిని గ్రహింపగల్గి ప్రభావం ఏర్పడుతుంది. ఆ ప్రభావమే నీరుయొక్క రూపాన్ని ధరిస్తుంది. ఈ నీటిలో నాల్గు గుణములున్నవి. శబ్ద స్పర్శ రూప రసములు.

ఆకాశము యొక్క అస్తిత్వమే శబ్దం. వాయువు యొక్క అస్తిత్వమే స్పర్శ. అట్లే అగ్నియొక్క అస్తిత్వమే రూపం. రసం యొక్క అస్తిత్వం స్వయం రసమందే యున్నది. రసతత్వమథనం వలన

పంచభూతాత్మకమైన పృధ్వీతత్వము ప్రాదుర్భవించినది. ఈ రకంగా ప్రకృతియందు సూక్ష్మస్థూల తత్వములు వెలయుచున్నవి.

సత్ పురుషుని శరీరము పంచతత్వములలో ఏ ఒక్క దాని చేతనో తయారు కాలేదు. అది కేవలము చైతన్యముచే తయారయినది. చైతన్యము కూడా ఒక తత్వమే. అదియే జ్ఞానతత్వం. అది సమస్తమునకు ఆధారమయినది. అగ్నికణమునుండి ప్రకాశము వెలువడగానే చీకటి వెలుగు వేరయిన విధముగా వాస్తవికత యొక్క ఆవరణ తొలగగానే చైతన్యము, మాయ వేర్వేరు కాగలవు.

సత్య లోకంలో సత్పురుషుని యొక్క మాయ విశేషమయిన చైతన్య తత్వం తో నిండి ఉంటుంది. అక్కడ నుండి బ్రహ్మలోకమునకుగాని దానికంటె క్రిందిలోకమునకు గాని దిగి వచ్చి కేవలం చైతన్యముతో తయారయిన వ్యక్తిత్వమును కాలపురుషుడంటారు. ఈ కాల పురుషుని మండలము నుండి మాయ యొక్క తెర జారిపడినపుడు మాయా తత్వమును 'మహామూలము' అని అంటారు. పంచభూతాత్మికమయిన స్థూల ప్రపంచ నిర్మాణమునకు కారకమయిన తత్వమదియే. ఇంక క్రింది లోకంలోని సమస్త జీవరాశుల శరీరాలు ఈ పంచ తత్వములతోనే నిర్మితమగుచున్నవి.

ప్రకృతియొక్క ప్రథమ తత్వమయిన పరబ్రహ్మ తత్వమునుండియే బ్రహ్మయొక్క ఉత్పత్తి జరిగినది. ఉపనిషత్తులు మాయాశీలతత్వమునే బ్రహ్మయని తెల్పుచున్నవి. కాలపురుషుడే శుద్ధ బ్రహ్మగ భావించబడుతున్నాడు. శుద్ధ మాయతో గల్గిన సంబంధ కారణముచే పరబ్రహ్మను శుద్ధ బ్రహ్మగ చెప్పుచున్నారు. మాయయొక్క సాంగత్యముతో బ్రహ్మ ప్రపంచసృష్టి రచన చేయుచున్నాడు. అందువల్ల ఇతనిని మాయా శీల బ్రహ్మ అని అంటారు. సత్ పురుషుని అంశకల్గిన కారణాన కాల పురుషుని పరబ్రహ్మయని అంటారు. సత్ పురుషుని వలననే పరబ్రహ్మ తన క్రిందనున్న సృష్టిరచనకు ఆధారమైయున్నాడు. ఈ పరబ్రహ్మ సహాయముతో బ్రహ్మ, పరబ్రహ్మయొక్క ప్రతిబింబమైన త్రిగుణాత్మకమయిన మాయా సహాయంతో పనిచేయుచున్నాడు.

పరమాత్ముని కృపను వివిధ పదాలంకరణలతో గుణగానము చేసిన, శబ్దములు భిన్నమైనప్పటికిని అందులో నిక్షిప్తమైన భావమొక్కటే పరివర్తన ప్రకృతి నియమము. దీని ప్రభావము అను క్షణము ప్రపంచ మందు జరుగుచున్న పరిణామము చేత నిరూపింపబడుచునేయున్నది. సంకోచ వ్యాకోచములతో పాటుగాస్తబ్దత ఎలా ఉన్నదో అట్లే వృద్ధి

క్షయములతో పాటు ఆనందము కుడా ఉన్నది. రావడం పోవడం అనే చర్యలతో పాటు విశ్రాంతి పొందే స్థలము కూడా యున్నది. జన్మించేది అంటూ ఏదైనా ఉన్నచో దానియొక్క అంతము కూడా ఉంటుంది. అంతే కాదు, దానితో బాటు అందులో నిలిచియుండే విరామస్థితి కూడా ఆ మధ్యలో యుండును. సుఖము, శాంతి అనేవి ఒక రకమయిన మానవస్థితి. దీనిని వర్ణించి చెప్పుట కష్టం. అలాగే ప్రకృతి సిద్ధమయిన మానవుని మనస్సు మారుతూ ఉంటుంది. ఒకప్పుడు సంతోషం, మరొకప్పుడు దుఃఖం, ఒకసారి శాంతి, మరొకసారి అశాంతి, ఒకసారి అశక్తత, ఉంటే మరొకసారి శక్తి ఉంటుంది. ఒకసారి బీదరికం, ఒకసారి సంపద, ఒకసారి ఆరోగ్యం, మరొకసారి అనారోగ్యం, వీటన్నింటిలో మధ్యవ్యవస్థ కూడా ఉంటుంది. అందు చేతనే ప్రసన్నతతో అప్రసన్నత యొక్క భయం కూడా దాగి ఉంటుంది. శాంతిలో అశాంతి యొక్క భయం దాగి యుంటుంది. ప్రసన్నతకు దుఃఖం, శాంతికి అశాంతి, ఆరోగ్యానికి అనారోగ్యము ఇవన్నీ ఒక పక్షానికి చెందినవి. మితిమీరిన ఆనందములో కన్నీళ్ళు వస్తాయి. అట్లే హద్దుమీరిన దుఃఖంలో కన్నీళ్ళు వస్తాయి.

నిజానికి మానవుడు ఆధ్యాత్మిక జ్ఞానమునుండి ఎన్నోకోసుల దూరంగా వెళ్ళిపోయి నాడు. దీనికి కారణం ఆధునిక విద్యా వాతావరణముల ప్రభావము. అయినప్పటికి ప్రకృతియొక్క జ్ఞానప్రాప్తికొఱకు, పరమేశ్వర సాన్నిధ్యం పొందుటకొరకు అధ్యాత్మిక సహాయం తీసుకోక తప్పదు. దీనికోసం లయావస్థలో పుస్తకముల జ్ఞానమును గ్రహించవలసి యుంటుంది. మన ఆచరణ విధానంపై ధ్యానము వహించవలసి యుంటుంది. దీనికోసం బ్రహ్మలీనమయిన మహాత్ముల కృప ఎంతో అవసరం. వారే ఒక జీవిని తన జీవన లక్ష్యం వరకు తీసుకొని వెళ్ళగలరు. దీనికోసం గురువుయొక్క ప్రాణాహుతిశక్తియే గాక వారి సత్సంగము యొక్క సహాయము కూడా అవసరమే. సద్గురు కటాక్షం లేకుండ ప్రాణాహుతి శక్తి ప్రాప్తిగాని, గురువు యొక్క సత్సంగం గాని లభించడం దుర్లభం.

ఈ మార్గంలో పయనిస్తూ ఎంతో గొప్ప అధ్యాత్మిక శక్తి లభించినప్పటికి కొద్ది సమయము వెచ్చించి కృషిచేసి కొంతకాలము సత్సంగములో గడపవలెను. అప్పుడే ఆధ్యాత్మికోన్నతి సద్రూపమున లభించును. ఏది సాధించ దలచినా కొంత పరిశ్రమ, కొంత సమయము వినియోగించక తప్పదు. ఈశ్వర ప్రాప్తికై చేయు శ్రమ ఫలము కాకుండాపోవుట అసంభవము. సత్సంగములో మనిషికి అనుభవము లభిస్తుంది. తన లోపములు, తప్పులు, లోటుబాట్లు అన్నీ అవగతమవుతాయి. అనగా ఆధ్యాత్మిక ప్రగతిలోని కష్టాలు కొంతవరకు తగ్గింపబడగలవు. మనం

చేయు దినచర్య, వ్యాపారం అలాగే జీవన రంగాలన్నింటిలోను ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇచ్చిన యెడల లేదా ఆ వ్యాపారాలలో ఆధ్యాత్మికతను జోడించిన యెడల వ్యక్తి తన ఆధ్యాత్మిక జీవన నియమాలకు అనుగుణంగా తనను తాను మలచుకొన్నయెడల ఇహలోకము, పరలోకము రెంటిని పొందగలడు. ఈ విధంగా తన జీవన. లక్ష్యప్రాప్తికై నడిచే బాట సుగమం కాగలదు.

తత్వజ్ఞాన ప్రాప్తి ఆధ్యాత్మిక జ్ఞానసిద్ధి సులభ సాధ్యములు కావు. అయినను కార్యదీక్ష కలవారు అనతి కాలముననే రెంటిని సాధించగలరు. సృష్టికర్త అనుగ్రహముచే మనిషికి ఆ మార్గమున పోవు సహాయము లభించును. అట్లుగాక ఆ మార్గమును వదలి ఆ సృష్టికర్త యొక్క ఉత్పత్తికి సంబంధించిన విషయములు గాని లేక ఈశ్వర సహాయమునకు చెందిన సూత్రాల విషయాలలో గాని చిక్కుకుంటే మనం భ్రమలోనే తిరుగుతూ ఉండిపోతాము. చాలా అరుదైనవారు ఎవరో ఒక్కరు తత్వజ్ఞానమనే అపార సముద్రంలోని రహస్యాలు తెలుసుకోగలరు. అందువలన తత్వజ్ఞానమందలి విశేషాంశములు మాత్రము గ్రహించి అనుభవము ద్వారా ఈ మార్గమున పయనించుట ఉచితము. ఈ తత్వజ్ఞానమనే అగాథ సముద్రములో కొట్టుకొని పోకుండా ఉండాలంటే మన అవగాహనకు మించిన విషయాలలో చిక్కుకోరాదు. ఈ గంభీరమైన సముద్రపు లోతులు కొలిచి ఈ రహస్యములను భేదించగలిగే వారు చాలా అరదుగా ఉంటారు. అందుచేత జీవితంలో మనకు గోచరమయిన విషయములపై అవలోకనము చేయవలెను. మనం ఈ భూమిమీద కాలు మో పే ముందు ఎక్కడ ఉన్నాము. మాతృగర్భములో నాడీ మండలపు ముడులలో చిక్కుకొని తలక్రిందులుగా ప్రేలాడుతూ ఉన్నాము. కొన్ని నాళికల ద్వారా ఆహారము, ప్రాణవాయువు పొందుతూ ఉన్నాము. శ్రీ జాతికి చెందిన జీవియొక్క రక్త పాళిత మాతృగర్భంలోని ఒకానొక కోశమే స్థావరం. అయినప్పటికి ఆ సంబంధం వాస్తవికతతో అనగా పరమేశ్వరునితో ముడిపడియున్నది.

ఈ సంసారం లో అడుగు పెడుతూనే తన అస్థిత్వం అనగా తనకు ఈశ్వరునితో ఉన్న సంబంధం తెగిపోతుంది. మరియు సంసారిక కార్యకలాపాలతో సంబంధం ఏర్పరచుకొని వాటితో వ్యధ చెందుతూ ఉంటాడు. జీవి ఎన్నో జన్మలనెత్తిన పిమ్మట మానవ దేహాన్ని సంపాదించుకొంటుంది. జీవునియొక్క ఈ తిరుగు ప్రయాణము, జడత్వము నుండి చైతన్యమునకు పరిణామము చెందు దశయొక్క ప్రతీక. బీజారోహణము చేసిన చిరుకాలానికే చిగుళ్ళు, ఆకులు, కొమ్మలు, పూలూ, పండ్లు సకాలమునకు ప్రారంభమగును. అట్లే ప్రారంభదశలోని జీవియొక్క స్థితి తమోగుణ ప్రధానమై ఉండును. ఈ తమో గుణము గత జన్మ నుండియే పేరుకొనియున్నది. ఈ స్థితిని మరోవిధంగా

చెప్పాలంటే (వ్యాకులస్థితి) అశ్లీలస్థితి అనవచ్చు. ఈ స్థితిలో తెలివిగాని, లౌకిక సంబంధమయిన ఆవరణలు గాని ఇంకా ఏర్పడలేదు. శిశువుయొక్క ఈ స్థితిని బాల్యావస్థ అంటారు. కొద్దికాలం తర్వాత వ్యాకుల స్థితినుండి ఒక నవజీవనం మొదలవుతుంది. ఈ స్థితిని సుస్థిర స్థితి అంటారు. ఈ స్థితియందు ఇష్టా ఇష్టాలు, గౌరవాగౌరవములు మొదలైన విషయ పరిజ్ఞానం లభిస్తుంది. రజోగుణ ప్రధానమైన ఈ స్థితిలో విచలితమయిన మానవ మనస్సుకు సంకల్పము లేక బుద్ధి అనే ఒక కవచధారణ చేసినట్లయినది. ఉత్తమ స్థితిగతులను సంపాదించుకోవాలనే అభిలాష ఉన్నచోట పరుగుపందెంలాంటి పోటీ తప్పదు. అటువంటి పరుగుల దూరం ఎక్కువ కూడా కావచ్చును. అదే సమయంలో అప్పుడప్పుడు మూడవ మార్గం దొరుకుతుంది. ఈ మార్గాన్ని ఆధ్యాత్మికజీవనమునకు తీసుకొనిపోవు మలుపుదారి అంటారు. ఈ దశ సత్వ గుణ ప్రధానమై ఉంటుంది. మానవాత్మకు శాంతి కావాలని కోరుకున్న రోజు ఈ మార్గం లభ్యమవుతుంది. అనగా ఆత్మతన నిజగృహము (పరమాత్మ) వైపుకు తిరిగి వెళ్ళాలని ఆశిస్తుంది. అప్పుడు మనిషి దైవేచ్ఛతో రాజీపడి మానవుడు తనలోని లోట్లు, బలహీనతలనుండి విముక్తి పొందాలని కోరుకుంటాడు. తన కష్టాలను దాటుకుంటూ ఈదురు గాలులను ఎదుర్కొంటూ కృషి చేసి భగవంతుని చేరుకోవాలనుకుంటాడు. ఈ జన్మలోనే తన ఆరాధ్యదైవమును పొందాలను కుంటాడు. జనన మరణ చిక్కులనుండి తప్పించుకొనుటకు దివ్యద్వార ప్రవేశమును కల్పించే జీవామృతపానం సేవించాలని కోరుకుంటాడు. అప్పుడు గతించిన 21 జన్మల ఫలప్రాప్తిని కలుగజేసే యోగి దొరుకుతాడు. అటుపిమ్మట ఆత్మసాక్షాత్కారముపొంది బ్రహ్మలీనమయిన మహాత్ముడు లభించి ' ఇదిగో ఇదే మార్గం' అంటూ పరమేశ్వర సాక్షాత్కారం ప్రసాదిస్తాడు. అప్పుడు ఈ రాక పోకల బంధం విడిపోతుంది. ఈ రాకపోకల చక్రం ఆగేది కాదు. ప్రాణప్రదాత తన ఒడిలోనికి తీసుకోనంతకాలం మనిషి తన విచలిత, నిశ్చలస్థితియందు జనన మరణ క్రమంలోనూ బిగించుకొని కూర్చుంటాడు.

ఒక విశిష్టమైన వ్యక్తిగా మారవలెనన్న ఇదే శరీరాన్ని ధరించి మరణించవలసి ఉంటుంది. మరణానికి పూర్వమే ఈ శరీరాన్ని ధరించవలసి వస్తుంది. అనగా మానవ శరీరాన్ని పొందవలసి వస్తుంది. ఒక విశిష్ట వ్యక్తి యొక్క స్థితిని పొందడానికి ముందుగా మూడు దశలద్వారా వెళ్ళవలసి వస్తుంది. మొదటి దశలో వ్యక్తి కేవలం మనిషిగ మాత్రమే ఉంటాడు. రెండవ దశలో మొదటి దశలోని స్థితికన్నా కొంత మెఋగైన స్థితి లభిస్తుంది. అట్లే మూడవదశలో రెండవదశలోని స్థితికన్నా మరికొంత మెరుగైన స్థితి లభ్యమగును. అయినప్పటికి సమర్ధవంతమైన వ్యక్తిత్వపు దశను

యింకను పొందలేకపోతాడు. ఈ మూడుస్థితులలోను ఎన్నోసార్లు జనన మరణాలను రుచి చూడవలసి వస్తుంది. ఈ మార్గములో జనన మరణ నిచ్చెనలో ఇంకెన్ని మెట్లు ఎక్కవలసియున్నదో తెలియజాలదు. సమర్థవంతమైన వ్యక్తిత్వపు దశ పొందడానికి కావలసినది ఒక సామాన్యపు మరణావస్థ. ఈ శరీరములో ఉండగనే ఇటువంటి మరణావస్థ పొందవచ్చు. తద్వారా అన్ని చక్రస్థానములను అధిగమించి భగవత్సహాయమున ఆత్మసాక్షాత్కారము పొందవచ్చు.

ఈ సామాన్యమయిన మరణావస్థకన్న మరింత ముందుకు సాగవలెనన్న ఇంకెన్ని ఆవరణలు తొలగవలసియున్నవో తెలియదు. ఆధ్యాత్మిక మానవునియొక్క స్థితిని పొందిన పిమ్మటకూడా ఆరోహణావరోహణల విరామము ఆవాగమనముల యొక్క రహస్యము నిశ్చయముగ గ్రహించుట ఇంకను మిగిలియుండును. ఇంకొక విషయములో కూడా ప్రమాదకరమైన స్థితి యున్నది. ఎంతో అధోగతినుండి ఎంతో ఉన్నతావస్థకు చేరగల్గిన ఒక (సమర్థ వ్యక్తి) ఆధ్యాత్మిక మానవుని యొక్క స్థితి సాధించాలనే తీవ్ర ఆసక్తి యందు కూడా కొంత విరామము తీసుకొనుట ఎంతో ఆవశ్యకము. అప్పుడే అహంకారపు ఆవరణ ఏర్పడటానికి అవకాశముండదు. అందువలన ముందు యాత్ర సఫలము కావలెనన్న కొంత విరామము అవసరము.

చలన విలంభనాలతో కూడిన ఈ యాత్రలో కొంత పురోగమునకు పిమ్మట కొంతకాలము విరామము లభించుట చేత అంతిమ లక్ష్యసాధనాపథంతో మనం ఉన్నామనే భావన ఆ సమయమున మనలో దృఢమవుతుంది. ఈ మధ్యలోని అంతస్తులు మన విలంబన విశ్రామముల పిమ్మట తిరిగి ముందుకు సాగుటలో సహాయ పడును. ఇంతకు తప్పించి మరేమీ లేదు. తదనంతర మార్గం ఎంతో సరళమైనది.

ఈ సాధనా పథంలో భరించలేని శీతోష్ణ వాతావరణములు విషమ సమస్యలు, విపత్తులు తటస్థము కాగలవు. ఇవి అన్నియు శారీరక ఆత్మిక సంబంధమయిన క్లేశములు, మాలిన్యములు అనబడే చోరులు, మోసగాళ్ళు. వీటన్నిటినుండి ఆత్మ సంరక్షణార్థం కొన్ని ప్రయత్నములు చేయవలసి ఉంటుంది. తద్వారా ఎప్పుడో ఒకప్పుడు మనం చేరవలసిన గమ్యస్థానం యొక్క దర్శనం లభిస్తుంది. ఈ ప్రయత్నంలో జీవి సురక్షితంగా ఉంటాడు. ఆ గమ్యం మరింత దగ్గర

అవుతుంది. అపుడే ఈ సాధనా పథమును ఒక మార్గం అని అంటారు. ఇది కూడా ఆ భగవంతుని అనుగ్రహమే. ఏలన కేవలం స్వప్రయత్నం ద్వారానే ముందుకు సాగినట్లుగా అతడు మనలను ఒంటరిగా ఉండనివ్వలేదు. అతడు తనకు గాను కాళ్ళుచేతులు గాని, నోరు గాని ఉంచుకొనలేదు. అయినప్పటికి మనకు మార్గదర్శనార్థం ఉచ్ఛ నీచములు విచక్షణా జ్ఞానము ప్రసాదించి తన కృపా వర్షాన్ని కురిపించుచున్నాడు. మానవుడు ఎంత హీనస్థితిలో ఉన్నప్పటికి అతడు ఉన్నతావస్థను పొంది సఫలీ కృతుడగుటకుగాను, ఇంకా పైపైకి ఎదిగి అధోగతి పాలుగాకుండుటకుగాను అతనిలో ఆత్మరక్షణార్థం, భగవంతుడు ఆవశ్యకమయిన ప్రేరణను జనింపజేస్తాడు. ఎంతో దయతో మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము, ఆరోగ్యము, భోగము, ఆరామము మొదలయిన కానుకలెన్నో ఇస్తాడు. ఇవన్నీ పొందిన మీదట చివరకు వాటిలోనే నిమగ్నమయి పోతాడో లేదా వాటి వలన చెడుదారి పట్టి మార్గభ్రష్టుడవుతాడో అది వాడి సంకల్ప పరిణామం. ఇదంతయూ మన జన్మమునకు పూర్వమే నిర్ణయమై యుండును. మానవునికి ఇంకెన్ని అంతస్థులు దాటవలసి ఉన్నవో, ఇది కూడా పూర్వలిఖితమే.

రోజోశబ్ జేరే జమీఁ లోగ్ చలే జాతే హైఁ

నా మాలూమ్ తాత్వక్ తమాషా క్యాహై?

మహాత్ముని కృప సదా సమేతమైఉంటుంది. మనిషి కేవలం తనయొక్క ధూర్తత్వ కారణంగానే భౌతిక జీవనమునందు అశక్తుడగుచున్నాడు. గొప్ప అంతస్థులు మనిషిని మార్గాన్నించి తప్పించగలవు. లేదా బురదగుంటలోని కమలము వలె వాసనాసంగరాహిత్యము చే పరమాత్మయొక్క కరుణారసా స్వాదన భాగమును కల్పించగలవు. మార్గంలో తగిలే ఎదురుదెబ్బలు బాటసారికి సరియైన బాగ్యమును కల్పించగలవు. మార్గంలో తగిలే ఎదురుదెబ్బల వలన బాటసారి సరియైన మార్గమునకు రాగలిగిన యెడల అదికూడా ఈశ్వరకృప చేతనే గదా! అట్లే అలవంటి ఆ ఈశ్వర కటాక్షమే ఒక పెద్ద తరంగము వలె మారి మార్గమును సుగమము చేయును. కోల్పోయిన మార్గాన్ని తిరిగి పొందేలా వివశుణ్ణి చేస్తుంది. ఈ వివశత్వము చేతనే పరమేశ్వరుని క్షమాబిక్షకై అర్థిస్తాడు. తద్వారా అతనికి సరియైన మార్గం తిరిగి లభిస్తుంది.

తుఫాన్ ఔర్ ఆందీ హమ్కునరోక్పాయె

ఓ ఔర్థే ముసాఫిర్ జోపధ్సె తౌబాకర్ ఆయే

నిజమైన భక్తుని భగవంతుడు స్వయముగా తానే వెతుకుతుంటాడు. భక్తుని హృదయ మందలి ప్రేమభారము భగవంతునియొక్క కృపా దృష్టి తనపై పడేలాగు లాగుతూ ఉంటుంది. ఎందుకనగా జిజ్ఞాసి అయిన భక్తుడు ప్రభువునకు ఎంతో ఇష్టము. ప్రేమభరితమైన హృదయమందలి నిజమైన లగ్నముతో చేసిన ప్రార్ధనకు ప్రత్యుత్తరముగా ప్రభు కృప ధారాపాతమగును. ఆ శరణార్ధిని ప్రభువు ప్రగతి పథంలోనికి తీసుకొనిపోయి నిలబెడుతాడు. శ్రద్ధ మరియు ప్రేమ, భక్తి యొక్క అమూల్యమైన సంపదరాశులు వీటితోనే సరళమైన పరిశ్రమతో లక్ష్యమును సాధింపగలుగుతాము. కష్టముల కలతల వలన బాధలు అతి స్వల్పమైనవిగా కనిపిస్తాయి కాని ఎప్పుడు!

దిల్ మేఁ తస్వీర్ యార్ కీ

జబ్ జరా గర్దన్ ఝుకాయి దేఖ్ లి

హృదయంలో వెలసిన ప్రియునియొక్క రూపము శిరస్సును వంచినప్పుడే కదా దాని దర్శన భాగ్యము కలిగేది.

ప్రభువు ఎన్నెన్నో జన్మలవరకు మనల్ని వదలిపెట్టలేకపోతాడు. మనిషికూడా ప్రభువుకు దూరముగా వెళ్ళలేకపోతాడు. ఈ ప్రభువునే సనాతనుడు అని అంటారు. వీరియొక్క ధారణ చేయకుండా ఉండలేము అందువలన వీరిని ధర్మము అనే పేరుతో సంబోధిస్తారు. ఎవరుగాని అట్టివిచారమును మరియు అటువంటి సంస్కారములను ధారణ చేసినయెడల ఆ ధారణను సనాతన ధర్మము అని అందురు. ఎందుకనగా ఆ సంస్కారములను ధారణ చేయకుండా ఉండలేము. ఇందులో జగత్తునందలి సర్వధర్మములు అన్ని మార్గములు సమస్త సంప్రదాయములు కూడా యుండును. ఏ ధారణ అయితే సంకల్ప శక్తి మరియు లగ్నము తోకూడి ప్రభువుయొక్క దర్శనాసక్తిని, చింత, ఉల్లాసము, పిపాస జనింపజేయునో అట్టి ధారణయే ఆధ్యాత్మికత. ఏ ధారణచేత జగత్తును స్వప్నమనియు యధార్ధమనియు రెండు విధములైన భావన కల్గింపజేయునో అదే ధర్మము.

మనిషి ఈ భూమి మీద అడుగుపెట్టిన తరువాత అతను చేయు వ్యవహారములు, సంస్కారములు సముద్రములోని ఆటుపోటు వంటివి అని చెప్పుట ఒక స్పష్టమైన మరియు దీప్తమైన ఉదాహరణ. ఇహలోకమునందలి సర్వరంగ జ్ఞానసారమును పోగుచేసుకొని గాని, పాఠశాలలయందు విశ్వవిద్యాలయముల యందు శిక్షణ పొంది గాని ఎవ్వరు కూడా జ్ఞానము

యొక్క అంచులు దాటమని గాని ఆనందము యొక్క చరమావస్థను పొందామని గాని లేదా వారి యొక్క జీవనావశ్యకత మరియు కోరికలు అంతమైపోయాయనిగాని నిశ్చయముగా చెప్పలేరు.

హజారోఁ ఖ్వాహిశేఁ ఐసీకీ హర్ ఖ్వాహిశ్ పరమ్ నికలేఁ

బడే నికలే మేరేఁ అర్మాఁ మగర్ ఫిర్ బీ కమ్ నిఖలేఁ

ముందు చెప్పినట్లుగా మనిషి పుట్టకపూర్వమే తాను ఆధ్యాత్మిక మార్గములో పయనించగలడా లేదా అన్న విషయము నిర్ణయింపబడుతుంది. మనిషి శాంతి మార్గములో నడవవలెను. అంతరంగమునందు నిశ్చలత శాంతి పొందే మార్గంలో ప్రభువు ప్రేమయొక్క కోరిక పరితాపము తగ్గకుండా ఉండుట కూడా ప్రభువు యొక్క అనుగ్రహమునకు ఒక రూపాంతరము.

మర్జ్ బఢాగయాఁ జ్యోఁ జ్యోఁ దవాకీఁ

ఇదే జ్ఞానము యొక్క అన్వేషణ. దీన్నే బ్రహ్మవిద్య అని కూడా అంటారు. మానసిక ఆవేదనను పోగొట్టుకొని ఆత్మయొక్క శాంతి అవస్థవైపుకు చేరుకొనుటయే జీవుని యధార్థ లక్ష్యము. మనిషి యొక్క ఆవేదన కేవలము హృదయము మనస్సుయొక్క కుటిల నీతి వలన ఏర్పడిన తారుమారైన స్థితియే గాని మరి ఇతరము కాదు. నిజమునకు ఆత్మకు శుద్ధాశుద్ధములతో పని లేదు. ఆత్మయొక్క దశ ఇటుల అయినచో మరి పరమాత్మ విషయమే వేరు.

దిల్కీ హుజరాఁ సాఫ్కర్ జాన్కేఁ ఆనేకే లియే

ధ్యాన్ గైరోంకా మిటా, ఉస్కో బైఠానేకేలియే

మనిషి తన ధ్యానదృష్టిని బాహ్య ప్రపంచమునుండి మళ్ళించి హృదయాంతరములోనికి సారించి అంతరాత్మను గుర్తించు త్రోవలో పోవుటయే నిజమైన యాత్ర. ఇది ప్రభువు కొరకు చేసే అన్వేషనలో ఉన్నది. ఇది ఆధ్యాత్మిక తో సహాయము చేతనే సంభవము కాగలదు. ఈ విషయము పైన చెప్పిన దోహాలో స్పష్టము గావించబడినది.

ఆది శంకరాచార్యులవారు చెప్పినట్లుగా ప్రతి యొక్క ధార్మిక సముదాయము సహజముగా రెండుభాగములున్నవి.

1. తత్వజ్ఞానము

2. ఆచరణ

వ్యక్తి రెండు భాగములనూ అమలు చేయవలెను. మొదటి భాగమును జీవదృష్టితో తాను పరమేశ్వరుని యొక్క పూజారి అను భావముతో మోక్షప్రాప్తికై నిశ్చయించుకోవలెను. రెండో భాగమందు తాను మోక్షప్రాప్తికొరకై ఉన్న మార్గములను గురించి వాటిని ఆచరించు సాధకుల గురించియూ విచారము చేయవలెను.

నిజానికి పరబ్రహ్మ పరమాత్మయే శాశ్వతమైన వాడు మరియు శుద్ధ స్వరూపము కలిగినవాడు. మనిషి ఆ పరబ్రహ్మ యొక్క ఒక అంశను ధరించిన విస్తృతమైన రూపము. నీటిబొట్టు నదియొక్క ఒక అంశ మాత్రమే. అది నదినుంచి వేరు కాదు. అట్లే నది సముద్రము నుండి కూడా వేరు కాదు. అదే విధంగా ఆత్మ కూడా పరమాత్మనుండి వేరు కాదు. అనుభవము ద్వారా ఈ విషయము తెలియకున్న మోక్షము సంభవింపజాలదు. అట్లే చింతన శుద్ధి లేనిచో ఈశ్వర ప్రాప్తి లభించదు. ఈశ్వర ప్రాప్తిని పొందకనే మోక్ష ప్రాప్తి సంభవించదు. మోక్షము కావాలనే కోరికతో పాటు హక్కులు కర్తవ్యములతో కూడిన మన బాధ్యతలను పూర్తిగా నిర్వహించుట అత్యంత ఆవశ్యకము. మోక్షము కొరకై సన్యాసము స్వీకరింపవలసిన అవసరము లేదు. అంతకు మించి మరింత ముఖ్యమైనది మన బాధ్యతలను సంపూర్ణముగా నిర్వహించుట కర్మలను ఆచరించుచు ఆత్మజ్ఞాన ప్రాప్తి యందు శ్రద్ధానిష్టలు కలిగి యుండుట పరమ ధర్మము. కర్మానుభవ యాత్ర పూర్తి కానంత వరకు జ్ఞానానుభవము కలుగుట దుర్లభము.

జీవము, ప్రపంచము రెండునూ ఈశ్వర సృష్టియే. సృష్టికర్త సాన్నిధ్యము చేరుటకు భక్తి, ప్రేమ ఉపాసనలే ఉచితమైన మార్గములు. జ్ఞాన ప్రాప్తిని పొందుట తద్వార కర్మాచరణ ఈ రెండునూ పరస్పర పూరకములై ఉన్నవి. చక్కటి ఆచరణ జ్ఞానప్రాప్తికి సహాయపడును. భక్తియందు భగవంతుడు భక్తుడుఇద్దరూ ఉన్నారు. ఫలాపేక్షరహితుడై మానవుడు కర్మాచరణ చేయవలెను. ఫలప్రాప్తి గురించిన కోరిక భగవంతునిపై వదిలివేయవలెను. భగవద్గీత యందు శ్రీ కృష్ణ భగవానుడు అదియే సూచించినాడు. విభిన్న సంప్రదాయ గ్రంథములన్నింటియందు జ్ఞానము, కర్మము, జీవము ఈ మూడింటికి సంబంధించిన విషయములను ఆ సంప్రదాయ కర్తలు వారి ఆలోచనారీతిననుసరించి వేరు వేరు శబ్దములలో వర్ణించి చెప్పినారు. వాటి అన్నింటి యొక్క

సారాంశము“ బ్రహ్మయే సర్వోత్తమైనది” ఆత్మను పరమాత్మయందు ఐక్యము చేయుటయే సంపూర్ణమైన అభివ్యక్తముగా భావించుచున్నారు.

సమస్త జీవులు ఈ భూ ప్రపంచములోనికి రాగానే మాయా మోహముల యొక్క చక్ర వ్యూహములో బందీలయిపోవుచున్నారు. మాయామోహములలో చిక్కుకున్న జీవునికి పరమేశ్వరానుగ్రహము లేనియెడల అతనికి జీవన లక్ష్యమైన మోక్షప్రాప్తి సాధ్యము కాదు. మోక్ష సంబంధమైన జ్ఞాన ప్రాప్తికి కూడా భక్తి ప్రేమలే ముఖ్యోపాయములు. తొలిగా జ్ఞానము ఆపై కర్మాచరణ అటు పిమ్మట భక్తి ప్రేమలు జీవన ధర్మములై ఉన్నవి అయిననూ సమస్త ధర్మములూ అంతమొందిన నాడే జీవునియందు శ్రద్ధా భక్తి ప్రేమలు ఉత్పన్నమగును. అవియే మనలను పరమేశ్వరుని యొక్క శరణమునకు చేర్చును. పరమేశ్వరుడు మనలను స్వీకరించు నిమిత్తము వారిని మనము స్వీకరించినట్టి భావముతో ఏ కర్మ చేసినప్పటికి అందులో కేవలము సమర్పణా భావమే నిండియుండును. అదియే భక్తి యొక్క యదార్ధ స్వరూపము.

ప్రపంచములో అంధకారమేఘాలు ఆవృతమైనప్పుడు ధర్మము కన్న అధర్మము యొక్క ప్రభావము ఎక్కువగా పెరుగుతూ ఉంటుంది. రాజు నుండి సేవకుని వరకు సర్వ సమానత్వపు భావన ప్రబలమవుతుంది. సమాజంలో విషపూరితమైన అధర్మము వ్యాపిస్తుంది. అట్టియెడల ఆత్మయోగులకు ప్రాముఖ్యము, గౌరవము లభించును. ఆ సమయంలో సనాతన ధర్మమునకు చెందిన శిక్షణా విధానము ఆదరణ లభించును. ఇట్టి పరిస్థితులలో ప్రకృతి పాలనా యంత్రాంగము స్వయంగా తన స్వాధీనంలోనికి తీసుకొని ఒక విశిష్టమైన వ్యక్తిత్వమును తయారు చేయును. ఆ వ్యక్తి పరమేశ్వరాజ్ఞ ప్రకారము మారుతున్న పరిస్థితులలో కార్యనిర్వాహణార్థం ఒక చేతిలో వెలిగే జ్యోతిని రెండవ చేతిలో శిక్షించే ఖడ్గము ధరించును. ప్రకృతి తన కార్య నిర్వాహణకై ఒక విశేషమైన శక్తి నొసగి ప్రత్యేకమైన కార్యమునప్పగించి ఒక అధ్యాత్మిక పురుషుని ఈ భూమి మీదకు పంపుతుంది. అతనికి అవతార పురుషుడని ఒక మేలిముసుగును కప్పుతుంది. ఆ పురుషుని ద్వారా ఒక యగమునకు కావలసిన పని అంతయూ జరుపబడును. యుగాంతమందు కాలానుగుణముగా అవసరమైన ఒక కొత్త మనిషి ( ప్రత్యేకమైన వ్యక్తిత్వము ) ఈ భూమి మీద అవతరించును. ఇట్టి నిజమైన యోగ్యత కలిగిన పురుషుడు వేల సంవత్సరములకొరకు భూమిమీద అవతరించును. వారు చేయు ప్రతి పని యందు ప్రకృతి వారితో సహకరించును. ఎందుకనగా వారియందు ఈశ్వరశక్తి యున్నది. దైవశక్తి సహాయము చేతనే కొత్త విధానము

ననుసరించి భూమిపై జ్ఞానులు యోగులు మహాత్ములు అవతరిస్తారు. వారు ఆ యుగావశ్యకతను అనుసరించి కార్యములను నిర్వహింతురు. ప్రేమ, వాత్సల్యము, స్నేహము మొదలైన సద్గుణములను కోల్పోయిమార్గ భ్రష్టులై చరించు జీవులను ఉచిత మార్గములోనికి తీసుకొని పోవు నిమిత్తము ఆ మహాత్ములు తమ ఆధ్యాత్మిక శక్తిని వినియోగించి సన్మార్గమును కల్పించుటకు శ్రమింతురు. జీవుని అంతరంగిక పరివర్తన కొరకు ఆత్మసాధనకు సునిశ్చితమైన అభ్యాసము సచ్చిదానంద స్థితికి చెందిన జ్ఞానబోధ చేసి అతి సాధారణమైన జీవునిసైతము ఉద్ధరించుటకు వారు సహాయ పడెదరు.

ధ్యానము, స్మరణము, భజనము మొదలైనవి సాధనా విధానములైనవి. ధర్మాచరణ వలన మహాత్మునితో సాంగత్యము జీవుని సత్యపథంలోనికి తీసుకొనిపోవును. జన్మ జన్మ లనుండి కష్టములను సహించి తన నిజధామమునకు పోవలెనని తపించు జనులకు మహాత్ములు సహాయము చేయుదురు. జీవుడు నిజధామమునకు చేరవలెనన్నది కేవలం మానవ జన్మద్వారానే సాధ్యము కాగలదు. ఏలనగా మానవ జన్మ ఒక మంచి మాధ్యము. దీనిద్వారా జన్మజన్మల సస్కారముననుభవించు జనన మరణ చక్రము నుండి విముక్తి పొందగలము. మహాత్ములు సిద్ధపురుషులు సయితం మోక్షప్రాప్తి కొరకు శరీరధారణ చేయవలసి వస్తుంది. అనగా మోక్షము కొరకు ప్రతి జీవి మానవ శరీరము ధరించి గత జన్మను మరియు ప్రస్తుత జన్మయొక్క సంస్కారములు, కోరికలు, స్థూలత్వము, మాలీన్యము, వికారములన్నింటినీ దేహమునుండి బహిర్గతము చేసి శరీరమును పవిత్రము చేసి మోక్ష ప్రాప్తి పొందుట సంభవము.

సత్సంగము అనగా సత్యము తోటి సాంగత్యము. సత్యం అనగా సత్ ను ఇచ్చునది. ఎవరు? ఈశ్వరుడు. అతని వెంట ఉండుటయే సత్సంగము. అనగా ఈశ్వర సంబంధమయినదంతయు సత్యమే. సత్యముతో సంగమము చేయువాడు సత్సంగీ. సత్సంగీ యొక్క ధర్మము యమనియమములు. సత్సంగము చేసి ఆనందము అనుభవిస్తాడు సత్సంగీ. అసత్యభావమును లేదా ఆలోచనను త్యాగము చేయుట యమము అనబడుతుంది. యమము అనగా త్యాగము. సత్భావము లేదా ఆలోచనను ధారణ చేయుట నియమము అనబడుతుంది. హృదయ రూపి అయిన పాత్రలో అసత్య భావమును త్యాగము సత్యము, శుద్ధము, పవిత్రము అయిన విచారమును హృదయమునందు నింపుట నియంత్రణ అనబడును.

## సాధు ధర్మము

ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము మరియు ధారణ సాధువుయొక్క నాలుగు విధములైన ధర్మములు. చిత్త చాంచల్యవృత్తికి విరామమునిచ్చి సద్విచారములను హృదయమందు ప్రతిష్ఠించుటయే ఆసనమనబడును. శ్వాసను నియంత్రణ చేసి దానిపై బుద్ధియొక్క అధికారము చేత శ్వాసను ప్రాణాయామ అభ్యాసము ద్వారా పొందగలము. ఆయోగమును సాధువులు సాధన చేస్తారు. దీనివలన శ్వాసను నిలుపుకోగలిగే స్తోమత పెరుగుతుంది. ఈ ప్రక్రియను ప్రాణాయామమంటారు. చిత్తవృత్తులను అన్ని వైపులనుండి తప్పించి ఒక విశేషమైన భావము పైన నిలుపుటయే ప్రత్యాహారమనబడును. శుద్ధమైన భావమును హృదయమందు ధారణ చేసి ఒకే భావముపై దృఢ నిశ్చయముతో ఉండుటయే ధారణ అనబడును. ఈ సాధనలన్నింటినీ కలిపి చిత్తవృత్తి అంతర్గతమయినప్పుడు దానిని విద్యాసనము అని అంటారు. దీనినే నాల్గవ ధనమని కూడా అంటారు. బాబూజీ గారి మాటలలో చెప్పాలంటే........

"ఇప్పుడు ఒక వర్గం హంసకు చెందినవారు అనగా సత్ ను గ్రహించువారు. హంస శబ్దము హసన్ (అనగా కొట్టువాడు) అను శబ్దమునుండి పుట్టినది. ఎవరైతే చెడ్డవిచారములు కొట్టి అణచివేస్తాడో లేదా నాశనము చేస్తాడో వాడిని హంస అంటారు. వాడిలో సత్త్వమయై యుంటుంది. ఎవరి ధ్యేయము సాక్షాత్కారమై ఉంటుందో వాడే హంస. అలా మంచి ధారణ చేసి చింతన చేయటమే ధ్యానము.

## సమాధి

ధ్యానము యొక్క లోతైన దశను సమాధి అంటారు. సమ అనగా కలిసిపోయిన 'ధి' యనగా ధారణ చేయుట అనగా సత్ తో పూర్తిగా కలిసిపోయి అందులోని మునిగిపోవుటయే సమాధి అని భావార్ధము. అసత్యము త్యాగము చేసి సత్ ను చక్కగా ధారణ చేసి అదే భావనలో దాని వాస్తవిక స్వరూపమును మేలుకొల్పుట. అక్కడ నేను అను భావము ఉండదు. కేవలము పరమాత్మతో పాటు ఆత్మకు సాక్షాత్కారము కలిగించే భావమే ఉంటుంది.

తనుకాయ్ పింజ్ కియోధరే, రైన్ దిన్ ధ్యాన్

తులసీ మిటై న వాసనా బినా విచారే, జ్ఞాన్

ధ్యానము వలన జ్ఞానము ఉత్పన్నమగును. ధ్యానము లేకుండా జ్ఞానము ఉండజాలదు. ఆధ్యాత్మిక క్షేత్రములో జీవి ముందుకు సాగుతున్నకొలదీ ఉన్నతమైన అవస్థలు లభిస్తాయి. ఈ మార్గంలో గురు సహాయము యొక్క ఆవశ్యకత పెరుగుతూ ఉంటుంది. అక్కడ పుస్తకాలు ఎందుకూ పనికిరావు. పుస్తకాధారమైన యోగక్రియలు సాధనలో చాలావరకు భూమిక మాత్రమే అవుతుంది. పుస్తకజ్ఞానము జీవియొక్క మానసిక స్థితిపైన ఆధారపడి ఉంటుంది. ఇందువలన ఉచితానుచిత విచారములో భ్రమిస్తూ ఉంటాడు. ఇట్టియెడ జీవికి మార్గదర్శకుని సహాయం ఎంతో అవసరం. సయోగ్యమైన మార్గదర్శకుని సహాయంతోనే మనము ఉచితమైన లక్ష్యంవైపునకు పోగలము.

మహాత్ముడైన గురువు అంతర్బాహ్యనియమాలను విధించి అభ్యాసీలకు మార్గదర్శనము చేయుదురు. మనోవచనము కర్మముననుసరించి ఏ మార్గము ఉచితమైనదని తోచునో ఆమార్గమును పాటించుట శ్రేష్టము. మనస్సు, బుద్ధి చిత్తము, అహంకారం, బాహ్యాంతరాభ్యాసములు, బ్రహ్మకార్యములయందు మనస్సు లగ్నము చేయుమని గురుమతము బోధించుచున్నది. ధ్యానము ద్వారా లభ్యమైన ప్రభావమును ఎక్కువ కాలం వరకు మనలో నిలుపుకొనుటకు ప్రయత్నం చేయవలెను. నిరంతర స్మరణము అనగా ప్రతి నిమిషము ప్రతి పనిలోను గురుధ్యానము సహృదయముతో చేయుట ఆత్మోన్నతికి ఎంతో అవసరము. నిజమైన హృదయముతో ఆచరించిన యెడల గురుధ్యానము మన హృదయంలో నిరంతరము ఉంటుంది. ఈ స్థితి మూలంగా అంతరంగదశలోను, బాహ్యస్థితిలోను, అంతటకూడా వారి ఉపస్థితియొక్క అనుభూతి లభించును. ఈ ప్రకారంగా నిరంతరం ఈ విధమైన ధ్యానము చేసినయెడల బాహ్య వాతావరణము యొక్క ప్రభావము మనపై తక్కువగా పడుతుంది. తద్వారా ఆంతరంగికోన్నతి కలుగనారంభించును. ఈ కారణంగా మనం అసలైన లక్ష్యంవైపు ప్రయాణం చేయుట మొదలు పెడుతాము.

## ఆధ్యాత్మిక చైతన్యము

ఆత్మ ప్రకాశముచే హృదయకమలం వికసించి పరమాత్మ ప్రేమతో నిండిపోతుంది. ప్రకృతిలోని సూర్యబింబమందు ఎంత వెలుగు, వేడి నిండి ఉన్నాయో దాన్ని ఒకసారి చూచిన యెడల అర్థమవుతుంది. సమస్త జీవకోటికి జీవనాధారమయిన సర్వస్వము ఆ సూర్యుని యందు

నిండి ఉన్నది. అదే విధముగ మన అంతరంగ తేజో ప్రపంచమయిన ఆధ్యాత్మిక జగత్తునందలి సూర్యుడు మన ఆత్మయొక్క జీవనాధారం ఎందుకు కాకూడదు ? ప్రేమయే ఆధ్యాత్మిక సారము. మైత్రి భావమే నాల్గు దిక్కులలోను నిండి ఉన్న కరుణ, అనుగ్రహములకు ప్రతీక. మోక్షగామి తనలో నిద్రాణమైయున్న చిత్త వృత్తులను జాగృతము చేసి పరమేశ్వర సాన్నిధ్యములో ఉత్తిష్ఠుడు కావలెను. అక్కడ జ్ఞానము విమల ప్రకాశముచే వర్ధిల్లుచుండును. ప్రేమ త్యాగములు సదా పవిత్రగంగవలె ప్రవహిస్తు ఉంటాయి.

మహాత్ములయిన యోగుల సన్నిధానమందు విక సిత హృదయముతో ఆసీనులయిన యెడల, అక్కడ లక్షల సంవత్సరములు ఘోరతపమాచరించినప్పటికీ లభ్యము కానట్టి అమూల్యనిధి మనకు లభ్యమగును. ఈశ్వర ప్రాప్తికై తపించు జీవియొక్క మనస్సు లగ్నమయిన శుభవేళ మహాత్ముడయిన యోగి లభించుటయే దివ్యఫలము. మానవుని మనస్సు జలవాయువులవలె అతి చంచలమైనది. అది వశ్యమగుట దుష్కరకార్యము. కాని అట్టి మనస్సు కేవలం ఒక్క క్షణకాలములోనే ఈశ్వరునిలో సంలగ్నమైపోతుంది. ఒకనాటికి అది సమాధి నిష్ఠను పొందుతుంది. ఉత్తమ యోగియైన మహాత్మునితో సత్సంగం జరిగిననాడు సాధకునికి సాధనా నిమిత్తం ఏదో ఇవ్వాలని ఆయోగి హృదయం పొంగిపోతుంది. తత్పరిణామంగా ఆ సాధకుని యందు శ్రద్ధ, విశ్వాస భావములుదయించును. ఆ క్షణమందు అంతటి దుష్కరకార్యం ఎంత సుగమమయిపోయినదో మనం గ్రహించ వలెను. సూర్యోదయ కాలమందు గృహద్వార బంధములన్నింటిని మూసి ఉంచిన యెడల, ఆ గృహమందు చీకటియే మిగులును. జ్ఞాన ప్రకాశమును పొందవలెనన్న హృదయ కవాటములన్నింటిని తెరచి ఆ మహాత్ముని ముందుంచవలెను. వెంటనే దివ్యజ్ఞాన ప్రకాశము ఎంతో సులభముగ అవసరమయిన మేరకు వ్యాపిస్తుంది. మనము పరమాత్మకే కాక వారి జీవులకు సహితము సేవకులుగా భావించవలెను. ప్రతి కార్యమును ఈశ్వరాజ్ఞగ గ్రహించి సేవాభావముతో చేయవలెను. మన సేవను స్వీకరించు వారిపై కృతజ్ఞత భావమునుంచుకొనవలెను. దీనిని ఒక అధీనతయని గాని సేవకత్వమని గాని భావించరాదు. ఇదే ఆధ్యాత్మికతయొక్క సారం. సమస్తమూ ఆ ప్రభువుదే. వారే మన గురువు. వారే మన దాత.

నమ్రతయే మానవజీవనమందలి విశిష్టమయిన అంశము. నమ్రత చేతనే సంసారిక ఆధ్యాత్మిక రంగముల యందు కార్యములన్నియు సులభముగ జరిగిపోవును. నమ్రతచేతనే

మనము పరమేశ్వరుని నుండి ఈశ్వరీయజ్యోతిని పొందగలము. నమ్రత యందు వినయము, ప్రేమ, సేవకరహస్యము దాగియున్నాయి. నమ్రత వలన మనిషికి గౌరవము, మహోన్నతి లభిస్తాయి. జీవన విధానమందు నమ్రతను ఒక అంగముగ చేసుకున్న వ్యక్తి ఈశ్వర ప్రాప్తి యొక్క దివ్య పథమందు ఒక అడుగు ముందుకు సాగినట్లు గ్రహించవలెను. అతడు ప్రభుప్రాప్తి మార్గంలో విజయం సాధించగలడు. నమ్రత, ప్రేమ నిండిన హృదయంలో భవసాగరం పొంగిపొరలుతుంది. ఈశ్వరీయ ప్రకాశం హృద యంలో పరవళ్ళు త్రొక్కుతుంది. అట్టి మానవునికి సమస్త ప్రపంచము ఈశ్వరమయమయిపోతుంది. సమస్త జీవులు తన ఆత్మానుసారంగ భిన్న భిన్న రూపాలలో కనిపిస్తారు. స్వ, పర భేదాలు అంతమయిపోతాయి. త్యాగమనే దీపం వెలుగుతుంది. అజరము, అమరము సులభసాధ్యమయిపోతాయి. ఏలననగా ఈశ్వర ప్రేమ భరితమయిన త్యాగమే సత్యమయినది. మెప్పుల నాశించి చేయు ఆర్భాట మయిన త్యాగము నిజము కాజాలదు. మహాత్ములయిన యేసుక్రీస్తు, మహాత్మాగాంధీ, సుకరాతుల బలిదానం విశ్వకల్యాణమునకు దోహదమైనది. మనిషి ఈవిధంగా ఆత్మ సంతుష్టి పొందుతాడు. ప్రేమతోనే ఆధ్యాత్మికతకు పరీక్ష జరుగుతుంది. మానవునిలో నిజమయిన జ్ఞానమునకు చిహ్నము అతని హృదయ విశాలత. విద్యారంగంలో డిగ్రీలు మనిషికి అలంకారమివ్వవచ్చు. కానీ మానవ సేవోన్ముఖత లేని అతని విద్య జ్ఞానమునకెంత మాత్రము ప్రతీకకాజాలదు. అది కేవలం అతని అజ్ఞానమునకు ప్రతీక. కూడ అనేక

ప్రపంచమందలి జీవరాసులపై ప్రేమ ఎంత అధికంగా ఉంటుందో అతడు ఈశ్వరుని కంత చేరువలో ఉంటాడు. ఈశ్వర ప్రాప్తియొక్క మార్గంలో ప్రేమయే ప్రధానము. ఇందులో రాగద్వేషములుండజాలవు. ప్రేమకు హద్దులుండవు. ప్రేమ భావన కేవలం మనుష్యుల కొరకే పరిమితమై ఉండదు. పశు, పక్షి, జంతు జాలము, ఫలపుష్పాడి వృక్షజాలములపై కూడ ఉండును. మానవ హృదయమందు అహమునకు నామరూపములుండరాదు. అప్పుడే, నీవు, నేను అను భేదము మాయమవుతుంది. తద్వారా శ్రద్ధ, ప్రేమ, క్రమశిక్షణ మొదలైన గుణములు రూపధారణ పొందగలవు.

ఆధ్యాత్మిక మార్గము అత్యంత సూక్ష్మమయినది. మానవ ప్రేమ, సేవా భావములను స్ఫూర్తితో మన హృదయమందు గైకొని వ్యవహారములందు కూడ వాటిని స్వీకరించిన యెడల ఈశ్వర ప్రాప్తి సంభవించును.

దీనులకు దుఃఖ జీవులకు సేవచేయడంలోనే ఆధ్యాత్మిక విద్యయొక్క సూక్ష్మమార్గము దాగియున్నది. నిస్వార్థమైన సేవ ద్వారానే ఈశ్వరప్రాప్తియొక్క మార్గం సుగమం కాగలదు. ఆధ్యాత్మికోన్నతి పొందుట కొరకు ప్రభుస్మరణ కూడా అవసరము. ఎవరికైనా నిరంతర స్మరణ జరగవలసినంత గాఢంగా జరుగుటలేదని గ్రహించినచో అతని లోటులను క్షమించవలసినదిగను మరియు ఆధ్యాత్మిక మార్గంలో ఆత్మోన్నతి కొరకు కావలసిన గుణసంపదను తనలో ఉత్పన్నము కావలెననియు ప్రార్థించవలెను.

“హే ప్రభు ! ఈశ్వర ప్రాప్తి యొక్క మార్గంలో పయనించే శక్తిని మాకియ్యి. మానవుడు ప్రకృతిలోని బలహీనమైన ప్రాణి. వాడు తన మార్గం తప్పిపోవచ్చు. వాడిని మార్గ భ్రష్టుడు కాకుండ కాపాడు. ప్రభు మేము మీ సేవకులం మీరు చూపించిన మార్గం సర్వశ్రేష్ఠమయినది. అదే మా జీవన ప్రధాన లక్ష్యమునకు చేర్చుటలో సహాయపడగలదు. ఇట్లు నిజమైన ప్రేమతో స్వచ్ఛమైన హృదయంతో చేసిన ప్రార్థనా ప్రభావము ప్రభు హృదయమును ఎంతో ప్రభావితము చేయును. ఆధ్యాత్మిక ప్రగతి ప్రకృతి నియమములపై ఆధారపడి యుండును. ఆత్మ ధ్యానము, ప్రేమ వలన అభ్యాసికి ఈశ్వర ప్రాప్తి మార్గంలో ప్రగతి నిరంతరం జురుగుచు ఉండును. ప్రతి క్షణం మన దృష్టి ధ్యేయం పైన నిలచి ఉండాలని ధ్యానం చేయాలి. ఒక్క క్షణం కూడా ధ్యానం అటు ఇటు పోరాదు. ఎంత తీవ్రంగా మనం ఈ కార్యంలో సంలగ్నమై ఉంటామో, అంత తీవ్రంగా ప్రాణాహుతి ధార మనలో ప్రవేశిస్తుంది. ఈ సంసారం స్వప్నం లాగా మిధ్య, నశ్వరము అందువలన మనం సాంసారిక జీవనం గుడుపుతూ కూడా సంసార మాయ మోహజాలంలో పడకుండా మనలను మనం కాపాడు కోవాలి. సంసారపు వాగ్వివాదాల నుండి దూరంగా ఉండాలి. కాని ఒకసారి సంసారంలో అడుగుపెట్టాక సంసారిక వాతావరణ ప్రభావం పడక తప్పదు. దాని ప్రభావంలో యుండి కూడా మన ధ్యేయం పైనే ధ్యానముండవలయును.

“మనిషియొక్క కర్తవ్యము ఏమిటి" ఇది చాలా అహంకార సంబంధమైన ప్రశ్న. మనిషి కొద్దిగా ఆలోచించినట్లైతే ఈ ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది. తన వాస్తవికతను తెలుసుకొని తన సద్గురు ద్వారా బ్రహ్మజ్ఞానం సంపాదించి అందులోనే లయమై పోవడమే మన కర్తవ్యము. దీనితో పాటు కర్మ, ధర్మము, జ్ఞానములను తన జీవనములో ఉపయోగించుట రెండవ కర్తవ్యము.

మానవుడు, సంపూర్ణ మానవుడుగా మారుట అంత సులభసాధ్యము కాదు. ఎవరైతే ఈశ్వర శక్తులన్నింటిని ప్రయోగములోనికి తీసుకువస్తూ లౌకిక పారమార్థిక కర్తవ్య నిర్వహణ చేయుచూ, సుఖ దుఃఖములు, రాగద్వేషములు, అపేక్షాన పేక్షలు, ఆశనిరాశలు, మాయామోహములు, స్వపరభేదాలకు లొంగక ఎవరైతే దూరంగా స్వచ్ఛంగా ఉంటాడో అట్టివాడు సంపూర్ణమానవుడు కాగలడు. అనుక్షణము తాను ఎట్టి స్థితిలో నున్నప్పటికిని, స్వప్నావస్థలోని మన ఉనికి స్వప్నమునుండి వేరుగ ఉన్న రీతిగా ఉంటాడు. అదేవిధంగా ఆకాశమండలములో సూర్యుని వెలుగుకిరణములచే ఉత్పన్నమయిన చిన్న చిన్న కాంతి పుంజములు భిన్న భిన్న ఆకృతులలో సుందర రూపాలలో భాసమానవుతుంది. కాని ఆకాశతత్వముగాని, సూర్యకాంతిగాని సర్వత్ర ఒకేసారముతో ఒకే వాహినిగ వ్యాప్తి చెంది ఉంటుంది. ఇదే రీతిగ శుద్ధ జ్ఞానస్వరూపమయిన వాసనలు అహంకారము, సుఖదుఃఖాది అనుభూతులు విభిన్న భావాలతో కూడి ఉన్నప్పటికి, వాటితో సంబంధము పెట్టుకోకుండా, వాటన్నింటినీ తన ప్రకాశమందే లీనము చేసుకొని భాసిస్తూంటుంది. అవి అన్నియు, ఉత్పన్నమయి అక్కడికక్కడే నశిస్తూ, పరివర్తన చెందుచూ, దృగ్గోచరమవుతూ ఉన్నప్పటికీ, వాటన్నింటితో ఏరకమైన సంబంధము ఉంచుకొనక, ఆత్మపవిత్రంగా శుద్ధంగా సంపూర్ణంగా విరాజిల్లుచుంటుంది. బ్రహ్మ స్వరూపమయిన ఇట్టి ఆత్మను అనుభవించువారు సంసార సాగరమందున్నప్పటికి, భవ బంధనములను తప్పించుకొని బ్రహ్మలీనము గావించి అనుక్షణము దానిని ఈ మాయా ప్రపంచమునుండి రక్షించుకొంటూ ఆధ్యాత్మిక మార్గములో నాయకులై ముందుకు సాగిపోతారు.

మానవునికి ఆధ్యాత్మికదశలు స్వతఃసిద్ధంగా ప్రాప్తించగలవు. కాని దీని కొరకు ఆధ్యాత్మిక క్షేత్రంలో సద్గురు సహాయం అవసరము. గురువుపై శ్రద్ధ, విశ్వాసము చేత, వారి అనుగ్రహముచేత దివ్యశక్తి సాక్షాత్కార పథమందు ముందుకు సాగినవానికి ఆధ్యాత్మిక దశలు వాటి స్వరూపంలో సహజరీతిలో లభ్యమవుతాయి. సద్గురువుపై విశ్వాసముతో పాటు, శరణాగతి, నిరంతరస్మరణలచే ప్రగతి సాధ్యమగును. ఏలననగా సత్సంగమందు ప్రేమ, భక్తి, విశ్వాసము స్వయంగా ఉత్పన్నమవుతాయి. నిద్రాణమయి ఉన్న ఉత్తమ సంస్కారములు ఈశ్వరీయ ప్రకాశ ప్రభావముచే త్వరగ పెంపొందుతాయి. ఈ ప్రభావం మనిషి యొక్క ప్రతి కార్యకలాపమందు భాసిస్తూ ఉంటుంది. అట్లే మనిషికి తన ఆధ్యాత్మిక ప్రగతిని గురించిన జ్ఞానము బోధపడనారంభించును. ఉదాహరణకు నిప్పుయందు రెండు గుణములున్నవి. వెలుగు, వేడి.

నిప్పు యధార్థానికి ప్రసరించే వెలుగు కాదు, వేడికాదు. అది ఈ రెండు గుణములకన్న భిన్నమయినది. ఏలననగా గుణము, గుణి గణము కలది) కాజాలదు గదా ! అనగా ఈ విధమైన రెండు గుణములు మనలో ఉన్నాయి. కానీ ఈ రెంటి యొక్క గుత్తి విచ్చుకున్నపుడే ప్రేమ, భక్తి, జ్ఞానము ఉత్పన్నమవుతాయి. ఈ రెండు అవస్థలు వాస్తవికత యొక్క జ్ఞానము ఇచ్చును.

మానవునిపై ఈశ్వరానుగ్రహము ధారాళంగా ప్రవహించినపుడు వాని హృదయంలో తాను 'స్వయం' ను గుర్తించి ఈశ్వరుని పొందగలడు. అనగా ఆత్మసాక్షాత్కారం, ఈశ్వరసాక్షాత్కారం పొంది తద్వారా ఈశ్వరప్రాప్తి సాధించవలెనన్న కాంక్ష మొదలవుతుంది. పరమాత్మ కృపచేత మనిషికి ఒక యోగ్యుడయిన గురువు లభిస్తాడు. ఇదియే ఆ కోరిక యొక్క శుభపరిమాణాము. ఆధ్యాత్మిక మార్గమునకు అదే స్వయంగా మార్గదర్శకమగుచున్నది. మనిషి యొక్క యోగ్యత ఆధారంగా అతనికి ఆధ్యాత్మికోన్నతి కల్పిస్తు ఉంటుంది. అపుడే ఈశ్వరానుగ్రహం కలుగును. మన అదృష్టం వలన ఒక సద్గురు సాంగత్యం లభించును. అటువంటి గురువు యొక్క సేవలో సంపూర్ణ శ్రద్ధ ప్రేమలు కలగాలి. వారి యొక్క స్మృతిలోనే మనం ఉండాలి. ఏ విధంగా ఒక మనిషి తనకు స్నానం చేయించడానికి శరీరాన్ని అప్పగిస్తాడో, అదే విధంగా మనకు మనంగా పరమాత్మకు అంకితం చేసుకోవాలి. సర్వగుణ సంపన్నుడయిన గురువును, వెదకడంలో ఎంతో జాగ్రత్త వహించాలి. కానీ అటువంటి గురువు లభించిన పిమ్మట వారు చెప్పిన విధానమును గ్రహించి మన రెండు లోకములను సవరించుకోవాలి. మన గురుమహాత్ముని పైన శ్రద్ధ విశ్వాసముంచాలి. సంపూర్ణ విశ్వాసంతో మనలను గురువునకు సమర్పించుకోవాలి. గురువు ఇచ్చిన ఆజ్ఞను పూర్తిగా పాటించవలెను. తనువు, మనస్సు, ధనము, సర్వమూ ఆ పరమశక్తికే చెందినవని గ్రహించి దానికే అంకితమయిపోవాలి.

ఆధ్యాత్మిక పథంలో మన శరీరము ఆత్మ యొక్క సంబంధం పరమాత్మకే చెందియున్నవి. మన లక్ష్యసాధనం కొరకు వీటన్నింటి యొక్క యదార్థ జ్ఞానము అవసరం.

**శరీరతత్వం** : అనగ దీని సంబంధం శరీరము లేక ఇంద్రియములతో కూడి యున్నది. సంసారములలో ఉంటూ కష్టము గాని దుఃఖముగాని లేనట్టి ఒక సూటియైన మార్గంలో ప్రాపంచిక కార్యములు నిర్వహించుచు ఈ ప్రపంచంలో ముందుకు సాగాలి. ఆ కష్టములు వలన మనము మార్గ భ్రష్టులం కారాదు. ఈ సంసారసాగరంలో ప్రతి క్షణం కూడా చింత, కష్టములనే దుఃఖముల

అలల యొక్క ఆటుపోటూ ఉత్తుంగమవుతూ ఉంటాయి. కానీ వాటికి మన హృదయము గాని మనస్సు గాని లోబడరాదు. మన విచార వ్యవహారములు పవిత్రంగా ఉంచుకోవాలి. దీనివలన ఆధ్యాత్మిక మార్గంలో ఏ విషయం గురించిన బాధ అడ్డం రాకూడదు.

**ఆత్మతత్వం :** దీని యొక్క సంబంధం మన హృదయము మనస్సుకు చెందిన విషయములపై ఆధారపడి యున్నది. మనము మన అంతఃకరణములలో సదా ఈశ్వరధ్యానముంచవలెను. దీనివలన మన హృదయంపై ఎటువంటి సంసారిక విషయమయినను ప్రభావం చూపజాలదు. తద్వారా మన సద్గురువు చెప్పిన విధానంలో ధ్యానం, అభ్యాసం లేదా ఉపాసన చేస్తూ నిరంతరం ఈశ్వర ప్రాప్తియొక్క పథంలో పయనించి మన జీవన లక్ష్యపు తలము చేరుకోగలము. ప్రభువుచే ఈయబడిన నియమపాలన చేస్తూ మన లక్ష్యప్రాప్తి కొరకు సద్విమర్శ చేస్తూ ఉండవలెను.

**పరమాత్మ తత్వము :** దీని యొక్క సంబంధం హృదయం, శరీరము యొక్క శుద్ధతపై ఆధారపడి యున్నది. ఈశ్వర సహాయముతో మన హృదయమును శరీరమును శుద్ధము చేసుకొనవలెను. అలా జరిగిన నాడు అభ్యాసికి ఆనందమే ఆనందము అనుభవమగునట్టి అవస్థ ఉత్పన్నమగును. దానిపై సంసారిక అవస్థల యొక్క ప్రభావం పడదు. మానవుడు ఈ స్థితిలోనికి వచ్చిననాడు బ్రహ్మజ్ఞానమును పొందగల్గుతాడు. నిజానికి ఈ స్థితియే పరమాత్మ యొక్క జ్ఞానప్రాప్తిని కలుగచేయును. ఇటువంటి స్థితిలో వాస్తవికత యొక్క స్థితిని పొందటం సులభమగును. అభ్యాసీ ఈశ్వరీయఆనందము లేక ప్రకాశములో మునిగిపోతాడు. అతనికి తనువు మనస్సు దేని గురించియు తెలియదు. దీనినే సుషుప్తావస్థ లేదా సమాధి అవస్థ అని అంటారు. ఈ స్థితికి చెందిన అభ్యాసికి సత్యాసత్యముల జ్ఞానము ఆత్మస్వరూప జ్ఞానము కలుగును. అదే సత్ యొక్క సచ్చిదానంద రూపమయిన జ్ఞానస్వరూపము.

ధర్మశాస్త్రముల ప్రకారం సంసారిక బాధ్యతల నిర్వహణే ఆధ్యాత్మికతా సారము. అనగా సంసారబాధ్యతలు నెరవేర్చి ఆధ్యాత్మిక మార్గంలో నడవడం ఎంతో గొప్ప విషయం. ఈ మార్గంలో నడవడానికి వ్యక్తికి తన ఇంద్రియములపై నియంత్రణ ఎంతో అవసరం ఇంద్రియములే మనిషి యొక్క మనస్సును చంచలము చేస్తాయి. ఈ కారణముగ అతని హృదయం మెదడు అన్ని వాటి ప్రభావంతో అణిగిపోయి ఉన్నాయి. ఆధ్యాత్మిక మార్గంలో నడవడం కోసం ఇంద్రియములను

నియంత్రణలో ఉంచవలసి వస్తుంది. ప్రభువు ఇంద్రియములను ప్రయోగం కోసమే ఇచ్చాడు. వాటిని అనుచితముగ ఉపయోగించరాదు.

1. ప్రభువు నేత్రములను చూచుటకొరకు ఇచ్చాడు. చూచిన మీదట మంచి భావములతోనే వస్తువులు గ్రహించవలెను. ఎందుకంటే హృదయం మీద దాని ప్రభావం పడుతుంది.

2. ఈశ్వరుడు చెవులను మనిషి వినడం కోసం ఇచ్చాడు వాటితో విన్నప్పుడు హృదయంపై మంచి ప్రభావమే పడుతుంది.

3. నాలుక మూడవ జ్ఞానేంద్రియం దీని ప్రయోగం ఈశ్వరుని గురించిన మంచి మాటల కోసమే. కటుపైన శబ్ద ప్రయోగము వలన ఎవరి హృదయం పైన వాటి ప్రభావం పడకూడదు. అందుచేత అటువంటి అనుచితమైన మాటలు నోటి నుండి వెడలకూడదు.

4. ముక్కుతో వాసన పీల్చుతాము. దాని ప్రభావము హృదయ పటలముపై పడుతుంది. అందువలన దాని ఉపయోగము కూడా మంచి కోసమే వాడవలెను.

5. స్పర్శ చేతులతోనే సంభవమగును. ఈ జ్ఞానేంద్రియపు ప్రభావం కూడా మనిషి హృదయంపైన పడుతుంది. ఈ కారణం చేత చేతులను మంచి సేవా భావముతో ప్రయోగించవలయును. దీని యొక్క అనుచిత ప్రయోగం అయినట్టి నేరం, దౌర్జన్యం, కొట్లాట, ఇతరులను దుఃఖపెట్టుట, మొదలైనవి చేయరాదు. మనిషి తన చేతులను ధార్మిక కార్యముల యొక్క సేవాభావమునకు ఉపయోగించవలెను. పాదములు చెడు స్థానములకు పోరాదు. మన మనోసాగరమును సదా శాంతిగా ఉంచడం కోసమే ప్రయత్నం చేయవలెను. మనిషి తన దృష్టి స్థిరముగా శాంతముగా ఉంచుకొంటూ తన జీవన విధానమును అతి సాధారణముగా ఉండుటకు పూర్తి ధ్యానముంచవలెను. సద్విచారము కొరకు ప్రయత్నించుట వలన అనతికాలంలోనే పరివర్తన ప్రారంభమగును. మనందరికీ మనసావాచా కర్మణా ఒక మంచి మనిషిగా మారుటకు ప్రయత్నము చేయవలసియున్నది. తద్వారా సద్గురు కృపచే పరమశాంతి పదము ప్రాప్తమగును. అదే ఈశ్వరుని యొక్క వాస్తవికతలో లయమయి మనిషి యొక్క జీవన పూర్ణత్వమునకు ప్రతీకయగును.

మనిషి యొక్క పూర్ణత్వం ఇహలోకము, పరలోకం రెండిటితోను సహకరించి మన కర్తవ్య పాలన చేస్తూ మన జీవన పథంపై నడుస్తూ పోవడంలోనే ఉంది. ఆధ్యాత్మిక సంసారిక అవస్థలను

సమతుల్యము చేయవలెను. దీనివలన మనిషి యొక్క ఆరోగ్యం చక్కగా ఉంటుంది. శారీరక మానసిక ఆత్మక సంబంధం సరిగా ఉన్నచో రెండు లోక ములలోనూ మనస్థితి బాగుంటుంది.

ఆధ్యాత్మిక స్థితిలో కూడా మన సంసార పరిస్థితికి తగినట్లుగా కాలానికి తగినట్లుగా పరివర్తన చెందుతూ ఉంటుంది. దీనివలన వ్యక్తి ఎక్కడైతే దుఃఖము, సంతోషము వ్యధ ఇవన్నీ ఏ రకంగానూ తనను ప్రభావితం చేయజాలవో అటువంటి స్థితికి చేరుకుంటాడు. మనిషి చిత్తము శాంతిమయమవుతుంది. ఇటువంటి అవస్థ కలిగిన తరువాత శారీరక, మానసిక ఆత్మక అవస్థలు ఒకే స్థితిలో ఉంటాయి. నిత్యజీవనములో ఏ పని అనివార్యమో దాన్ని ఏ విధమైన జంకు, సంకోచము లేకుండా చేయవలెను. సమాజంలో పరివర్తన తీసుకురావలసిన ప్రయత్నము చేయవలెను. గృహస్తము, సమాజము తమతమ స్థానములలో ఉన్నాయి. సమాజము గృహస్తముతో మన పేరు ప్రతిష్ఠలకు అనావశ్యకమైన ప్రగల్భములు పలుకరాదు. ఎల్లప్పుడూ సత్యమునకు ప్రాముఖ్యతనీయవలెను. ప్రతి స్థితిలోనూ నిశ్చలముగా ఉండవలెను. సముద్రపుటలలు ఉపరితంలోనే ఎత్తుగా లేస్తాయి. కానీ సమతలంలో శాంతంగా ఉంటాయి. అదే విధమైన ఆధ్యాత్మిక స్థితి మానవునికి ఉంటుంది. పరమాత్మ ఈ సంపూర్ణమయిన సంసారాన్ని నడిపించడానికి ప్రతిక్షణం ప్రతిజీవియొక్క ప్రతిపనిలోనూ తెలిసీ తెలియకుండా సహాయపడుతుంటాడు. పరమాత్ముని అస్థిత్వమును ఎవరు ఒప్పుకున్న, ఒప్పుకోకపోయిన వారిని పూజించినా పూజించకపోయినా, వారు మనిషియొక్క అన్ని అవసరములు పూర్తి చేస్తూంటాడు. ఇదే విధంగా మహాత్ముడు, యోగి, గురువు తమ కార్యమును పూర్తి చేయుటకు వచ్చెదరు. వారు పరమాత్ముని ప్రేమిస్తూ లోకమందలి జీవుల కొరకు తమ కర్తవ్యం సయితము నెరవేరుస్తూ తమ జీవిత కాలం ఈ ప్రపంచంలో గడుపుతూ ఉంటారు. వారు ఎవరు కూడ ఈశ్వరకృపకు వంచితులు కాకుండా కాపాడుతారు. తాను ఎంతగానో ప్రేమించే వ్యక్తికి ఈశ్వరుడు ఎల్లప్పుడూ కష్టాలు సమస్యలు ఇస్తాడు. ఈ కారణంగా అనేక కష్టాలు సమస్యలు ఉన్నప్పటికీ భక్తులు వారిని సదా గుర్తుంచుకొంటారు. ఈ కష్టాలు సమస్యలను ఈశ్వరుని వరప్రసాదముగా భావించి, సహన శీలముతో సంతోషముగా ధైర్యముతో ఓర్పును వహించి నిర్వహించినచో ఒక ఆనందపు స్థితి కల్గును లేదా ఆశ్చర్యకరమైనట్టి ఆనందదాయకమయినదుగు సంఘటన జరుగును. ఈ విధంగా ఈశ్వరుడొసగిన దుఃఖబాధల యొక్క పరిణామం శుభమైన ఫలము

నిచ్చును. ఏలననగా ఈశ్వరకృపావర్షం వారియొక్క ప్రియమైన వారిపై విశేషంగా కురుస్తుంది. నిజానికి ఏ పనిచేయడానికైనా శక్తి వారే ఇస్తారు.

కానీ ప్రతి జీవికి ఈశ్వర దత్తమయిన శక్తి యొక్క అనుభూతియుండదు. ప్రతిపనిలోనూ ప్రభువు యొక్క సహాయముపై ధ్యానముంచడం చాలా అవసరం కాని, అన్ని పనులు ఈశ్వరునిపైనే వదిలివేయడం ఉచితం కాదు. మనందరకు మన పనులు మనమే చేసుకోవలసియున్నది. మనందరం మన చెడ్డ కర్మలు అనుచిత విచారములు తప్పుడు సంస్కారముల వలన ఏర్పడిన దుఃఖబాధలు అనెడి అడ్డుగోడ కట్టుకొని యున్నాము. అనగా మన జీవన పథంలోని సమస్యలు కూడ మనమే స్వయంగా సృష్టించుకొంటున్నాం. ఈశ్వర సాన్నిధ్యమునకు చేర్చు మన జీవన పథమును పావనము చేసుకొనవచ్చును. ఈశ్వరుడు మనందరికి భోగములనుభవించు శక్తినిస్తాడు. మంచి చెడుల విచక్షణా జ్ఞానాన్ని కూడా ఇస్తాడు. కాని వాటిని అర్థం చేసుకోవడమో, చేసుకోకపోవడమో మనపైనే ఆధారపడి ఉన్నది. మనం మహాత్ముడైన గురువు గొప్పతనం అర్థం అయినపుడు స్వయంగా వారి యొక్క ధ్యానములో యుండి వాని వలన ఆత్మసాక్షాత్కారం మరియు ఈశ్వరసాక్షాత్కారం వంటి దుర్లభమయిన స్థితులను సులభం చేయమని ఈశ్వరుని ప్రార్థించవలయును. సుఖ దుఃఖములు జీవనము యొక్క రెండు పార్శ్వములు. అవి మనిషితో పాటు సదా ఉంటాయి. వాటిని గురుకృపగ భావించి ధైర్యముతో సహించవలెను. ఎవరో సరిగా చెప్పారు.

కర్మయోగ్ కాటే కటే జ్ఞానీ మూరఖోయ్

జానీకాటే జ్ఞాన్సే మూరఖ్ కాటే రోయ్

క్రమక్రమముగ ప్రభువు పైన సమర్పణాభావము బలపడుతూ ఉంటుంది. దాని ఫలస్వరూపంగా శ్రద్ధాప్రేమలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక స్థితి మెరుగుపడుతుంది. తత్ఫలితంగా అసంభవమైన సంఘటనలు. అజ్ఞాతమయిన స్థితులు, దశలు వాటంతటవే ఆలోచనా రూపంలో వస్తాయి. కానీ ఆ స్థితులు అవస్థలు కలుగుతున్నట్టి జ్ఞానం మనిషికి కలుగదు. అతడు ప్రభువు యొక్క స్మృతిలో లగ్నమై ఉంటూ ఉన్న యెడల ఇహ, పరాల నుండి తెలియకుండానే అన్నీ ఆధ్యాత్మికతా నిచ్చెనలు దాటుకుంటూ వెడతాడు.

సూర్యోదయమవుతూనే దాని యొక్క ప్రభావం సంపూర్ణ అంధకారమును తొలగించి యావద్విశ్వమంతటనూ ప్రకాశమును వ్యాపింపజేయును విశ్వమంతా ఆనందకోలాహలంతో నిండిపోతుంది.

ప్రతి జీవిలోను ఒక ప్రత్యేకమయిన ఉత్సాహం కానవస్తుంది. ప్రతిరోజు ఉల్లాసభరితమైన ఒక నూత్నత్వము అనుభవమవుతంది. దాని ప్రభావము చేత ప్రకృతి అంతయూ ప్రభావితమవుతుంది. అట్లే మనిషి కూడా ప్రభావితము కాకుండా ఉండలేడు. అదే విధంగా మనిషి హృదయంలో గురుప్రభావ సూర్యోదయమయినచో అతని హృదయం ఈశ్వరీయ ప్రకాశంతో నిండిపోతుంది. దానివలన అతని హృదయంలో ఆధ్యాత్మిక రహస్యముల యొక్క ఉద్ఘాటనమవుతూ ఉంటుంది. అభ్యాసి తన గురు ప్రేమాంబరములో తన్నుతానే కోల్పోతాడు. ప్రతి మానవుడు ఆధ్యాత్మిక జ్ఞాన ప్రాప్తి కొరకు ప్రయత్నము చేయవలెను. ప్రతి ఫలాపేక్ష లేకుండా నిరంతరం ఒక శ్రద్ధ, నిష్ఠ, ప్రేమలతో అభ్యాసం చేస్తూ ఉండవలెను. మానవుని మనసు చంచలమైనది కానీ బుద్ధిబలము చేత మన కర్తవ్య పాలన చేస్తూ సాధన చేయడమే ఆధ్యాత్మికోన్నతి కొరకు ఉచితమైనది. సోమరితనము నిర్లక్ష్యమునకు దూరముగా ఉండి సత్పరిణామముపై ధ్యానముంచక కర్తవ్యపాలన చేయవలెను. ఏలననగా సఫలతగానీ అసఫలత గానీ మన వశములో లేదు. దానిని ఈశ్వరునిపై విశ్వాసముతో వదిలి పెట్టుట అందరికీ హితకరమైనది.

మనిషికి తన ఆధ్యాత్మికోన్నతితోపాటు మోక్షప్రాప్తి కొరకు సుఖ దుఃఖములు రెంటినీ ఆశ్రయించవలసి వస్తుంది. రెండు స్థితులలోని జీవనమందు కూడ మర్యాద శీలము క్రమశిక్షణా యుక్తమైన అలవాట్లు, నమ్రుతతో కూడిన ప్రవర్తన యొక్క గొప్ప ప్రభావమును మరిచిపోరాదు. దుఃఖము లేకుండా సుఖము యొక్క అనుభూతి సంభవము కాదు. మరియు సుఖానుభూతి దుఃఖానుభవంతోటే జరుగుతుంది. సుఖ దుఃఖముల అనుభూతి కల్పనయే ప్రకృతి నియమము. ఈ రెంటియొక్క అనుభవం ఒకటి లేకుండా రెండవది సంభవము కాదు. ఈ రెండునూ ఒకదానికొకటి పూరకము. మానవ శరీరమున్నంత వరకూ సుఖదుఃఖముల అవస్థ నడుస్తూనే ఉంటుంది. కానీ సుఖావస్థ మనిషిని పరమాత్మనుంచి దూరంగా తీసుకెడుతుంది. దుఃఖావస్థలో మనిషి ప్రతి క్షణం ఈశ్వరుని గుర్తు చేసుకొని అతనికి మరింత దగ్గరకు చేరుకుంటాడు. సాధారణమైన వ్యక్తికి సుఖము వెలుగైతే దుఃఖం పొగవంటిది. కానీ ఆధ్యాత్మికముగా సుఖము మత్తువంటిది. అందులో తాను కోల్పోతాడు. కానీ దుఃఖమనే పొగలో పరమాత్మ ప్రకాశ దర్శనం

కాగలదు. ఏలననగా అంధకారంలోనే మెరుపు, వెలుతురు ప్రకాశంల యొక్క అనుభూతి కలుగజేస్తుంది. వెలుగులో వెలుగు కానరాదు. దానికై అంధకారమే కావాలి. సుఖ దుఃఖములనేవి తులాభారము పళ్ళెముల వంటివి.

సాధారణ మనిషికి సుఖమనే పళ్ళెం దుఃఖము అనే పళ్ళెం కంటే బరువుగా ఉంటుంది. కానీ ఆధ్యాత్మిక మనిషికి దుఃఖమనే పళ్ళెం మాత్రమే నిండి ఉంటుంది. ఏలననగా దుఃఖం యొక్క నల్లని ఛాయలోనే ప్రకాశం యొక్క దర్శనం కల్గుతుంది. అగ్నిలో కాలినపుడే కాంచనం శుభ్రమవుతుంది. అదే విధంగా మనిషిని దహించే దుఃఖములనే అగ్నిపై నడిచినచో తన సంస్కారం, చెడు ఆలోచనలు స్థూలత్వము మాడిమసి అయిపోతాయి. పరిశుభ్రమవుతాడు. అనగా పావనమయి మోక్షపథంలో విజయం సాధిస్తాడు. మోక్షమార్గం అయిన ఆధ్యాత్మికాపథం, దుఃఖములు బాధలు అనే ముళ్లతో నిండి ఉంది, కానీ శాంతి, సహనశీలత, విశ్వాసము, ప్రేమ యొక్క భావన కలిగి గురువు చేయి పట్టుకొని ఈ మార్గంలో నడిచిపోయిన యెడల గురు మహారాజు దివ్యానుగ్రహం వ్యక్తిని మార్గభ్రష్టుడిని కానీయదు. దానితో పాటే ధైర్యము, గురువుపై విశ్వాసము, ప్రేమలతో అనుక్షణం అభ్యాసం చేసినయెడల అతడు ఈ మార్గంలో సఫలుడగును. ప్రతి సామాజిక ఆధ్యాత్మిక కార్యం స్వయంగ రమణీయమై జరిగిపోతూ ఉంటుంది.

సుఖం ప్రతి దుఃఖానికి ఒక నివాసం. మానవ దేహధారణకు ముందుగ ఆత్మ 84 లక్షల యోనుల గుండా పయనిస్తూ అనేక కష్ట సుఖాలను అనుభవించవలసి వస్తుందన్న విషయం సర్వవిదితమే. ఈమార్గంలో జీవి యొక్క సంస్కారం మంచిదయిన యెడల దాని యొక్క ఆకర్షణావేగం ఈశ్వరుని వైపుకే ఎక్కువగా ఉంటుంది. అట్టి ఆకర్షణ ఈశ్వరుని తన వైపునకు ఆకర్షిస్తుంది. అపుడు ఈశ్వరుని హృదయంలో జీవిపైలాగు చున్నట్టి ఆకర్షణావేగం జనిస్తుంది. అపుడు ఈశ్వరుడు కొన్ని యోనులలోని భోగమును తగ్గించి అతనికి మానవ శరీరమును ప్రదానము చేయును. కర్మయోగమునునుభవింపచేసి అతనికి సంసారమందలి ఈశ్వరశక్తిని గ్రహించే అవకాశమునిస్తాడు. మానవుడు తన జీవితకాలమందే తనను సవరించుకొని ఈశ్వరునిపై శ్రద్ధ ప్రేమ విశ్వాసములనాశ్రయించి ఆధ్యాత్మిక మార్గంపైన నడువనారంభించును. ఇదే అతని మరుసటి జన్మను నిర్ధారణ చేయును. అనగా ఈ జీవితంలోనికి వచ్చి భూతభవిష్యత్తులను అన్నింటిని సరిదిద్దుకోగలడు. దీని కొరకు ఈశ్వరునిపై శ్రద్ధా, ప్రేమ విశ్వాసం ఎంతో ఆవశ్యకము.

మనిషి తన జీవితకాలంలోనే తనను తాను తెలుసుకోగలగాలి. అప్పుడే తాను ఈశ్వరుని తెలుసుకోవడానికి యోగ్యుడు కాగలడు.

అప్నే ఆప్ ఆప్ పహచానోఁ

కహాఁ ఔర్ క్యానేకమానో

మనిషి ఏమిటనే ప్రశ్న ఉదయిస్తుంది. మానవుడు శారీరక మానసిక ఆత్మిక, వ్యవహారిక మొదలయిన అన్ని శక్తులతో గూడిన ఒక పరిపూర్ణమయిన వ్యక్తిత్వం. తాను వీటన్నిటి మీద నియంత్రణ చేయగలడు. తన శారీర పునర్మిర్మాణతత్వమును గుర్తించి సమతుల్యావస్థలో ఉండగలడు. అతనిలో విమర్శించి జ్ఞానమును పొందు శక్తి కూడి యున్నది. అతను మంచి చెడుల భేదమును అర్థం చేసుకొని చెడును వదిలివేసి మంచిపైన నడువగలడు. సమతుల్యమైన జీవనమును గడిపి ఏ ప్రాణి అయినా సరే తగు ఆధ్యాత్మిక సామాజిక రెండు మార్గములపై సులభంగా చరించగలడు. వాస్తవంలో మనిషి తన సజ్జనత్వం, సరళస్వభావం మరియు తన పవిత్రమైన నడత, ఆచారనీతి వలన వాస్తవికతతో ఐక్యమైపోతాడు. ఆధ్యాత్మిక మార్గంపై నడవడానికి

1. హృదయం, మనస్సు యొక్క శుద్ధత

2. హృదయం, మనస్సు యొక్క స్వచ్ఛత

హృదయము మనస్సు యొక్క శుద్ధత, దాని స్వచ్ఛతపైన ఆధారపడియుంటుంది. స్వచ్ఛత ఆధ్యాత్మికతా మార్గంలో గురుదత్తమయిన విచార శక్తి వలన సంభవము కాగలదు. దీన్ని పాటించిన యెడల దాని ఉపస్థితి యొక్క అనుభూతి ప్రతిక్షణము అనుభవమగును. దాని వలన హృదయమందులగ్నము, గురువుపైన ధ్యానము ఎల్లప్పుడూ ఏర్పడి ఉంటుంది.

అనుక్షణము గురువుపై ప్రేమ మరియు వారిపై మనస్సు లగ్నము చేసుకొని ఆయన ప్రేమ యొక్క రసాస్వాదన చేసి, ఆనందంలో మునిగిపోవుట లేదా గురువులో తనని తాను మరచిపోవుట. దీని వలన గురు ప్రేమపై విశ్వాసము, క్షణక్షణమునకు పెరుగుతూ ఉంటుంది. యదార్థంగా ఉత్పన్నమైన దైవ యోగంలో అంతరిద్రాణమైయున్న ప్రయత్నము జరుగును. అది గురు ప్రేము, విశ్వాసముతో ఉప్పొంగుతుంది. దాని వలన మనిషిలో ఆనందం, శాంతి, స్వచ్ఛంగా

రూపుదిద్దుకుంటాయి. ఈశ్వర ప్రేమ యొక్క ఈ స్థితి లభించిన పిదప సంసారిక సుఖ దుఃఖములలో శాంతిని అన్వేషించే అభిలాష సమాప్తమవుతుంది. గురువుపై ప్రేమోల్లాసము ఉప్పొంగ నారంభించును. దాని స్వాభావికమైన పరిణామమువలన మనిషి యొక్క సాంసారిక జీవితంలోని ఆచరణీయతకు చెందిన నిబంధనములను సడలించును. క్రమంగా ఈ పరివర్తన స్వయంగానే ప్రారంభమవుతూ ఉంటుంది. యోగవాసిష్ఠం యొక్క సారం కేవలం నాలుగు ముక్కలలో చెప్పవచ్చు.

1. సమత్వం

2. సంతోషం

3. విచారం

4. అభ్యాసం

ఈ నాలుగు నియమముల సారం పై దృష్టి నుంచి సాంసారిక, మానసిక వ్యవహారములలో మంచి నడత అనే బంధనమవడం, స్వయం శాంతికి మార్గం. మన మానవ జాతియొక్క శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రాపంచిక స్వభావము తోనే చరించువాడు శాంతిని తనంతట తానే పొందగలడు. ఏకారణంగా అంతర్గత స్థితి పైన బాహ్య స్థితుల యొక్క ప్రభావము పడుతుందో అది దానికి సంబంధించిన కార్యముల పై ఆధారపడును. పైన చెప్పబడిన నియమముల యొక్క మహత్వమును తెలుసుకొని సంసారిక, ఆధ్యాత్మిక మార్గములలో నడిచినచో అవి మానవుని యోగ్యమైన వికాసమునకు తోడ్పడును.

వాస్తవానికి ఎవరిని గురువని చెప్పగలం ? ఎవరిని నమ్మగలం? లాలాజీ మహారాజ్ గారు సరళమైన మాటలలో చెప్పినట్లుగా "ఎవరైతే సాధారణ మానవదుర్బలత్వమును అధిగమించినారో, సాధారణ మానవులకంటే భిన్నంగా ఉన్నారో'' సంసారంలో ఉండి కూడా సంసారవాతావరణం నుండి ప్రభావితుడు కాడో మరియు ఎవరినైతే అనుసరించగ, ఏ శిష్యుడు గానీ, అభ్యాసీగానీ తాను ధన్యుడయ్యాడని తెలుసుకుంటాడో, అట్టి గురువు యొక్క గుణముల దీప్తి తన యొక్క వ్యక్తిత్వములో భాసిస్తుంది. ప్రకృతి ప్రతి మనిషికి గుణావగుణములు రెంటిని ఇచ్చింది. అవే అతనిలో ప్రభవిస్తూ ఉంటాయి. గుణము యొక్క ఎక్కువతక్కువలు మానవుని మంచివాడు గానో

చెడ్డవాడిగానో ప్రకటిస్తాయి. గుణదోషముల యొక్క హెచ్చుతగ్గుల భ్రమ మనిషిలో సుఖదుఃఖాలుగా రూపొందుతాయి. కానీ ఇక్కడ విషయం కేవలం జ్ఞానులు, పుణ్యపురుషులు, సాధువుల ననుసరించి మాత్రమే ప్రస్తావన జరుగుతున్నది. సాధన యొక్క పరిణామము చేతనే సాధువులుగను పుణ్య పురుషులుగను అవుతున్నారు. సద్గురువు తమ సాధనా విధాన విషయములను భాషింతురు. వారి శిష్యులు ఆ విధానం ద్వారా చేసి లాభమును పొందెదరు. ఉచితమైన మార్గం ద్వారా సాధన చేసి సాధన శాంతిని పొందెదరు.

ప్రతి అభ్యాసి హృదయంలోని గురువుపై గల ప్రేమ, విశ్వాసము, మరియు శ్రద్ధవలన భక్తి భావోదయం కలుగుతుంది. ఎంత ఎక్కువగా ప్రేమ విశ్వాసము మరియు శ్రద్ధాభావము దృఢపడుతాయో అంతే దృఢమైన భక్తి భావము అభ్యాసీలో కలుగుతుంది. అట్లయినచో వ్యక్తికి సద్గురువు మరియు వారి సత్సంగ ప్రాప్తి తప్పక లభిస్తుంది. దాని యొక్క సత్ప్రభావము మనిషి యొక్క వ్యక్తిత్వం పై పడుతుంది. తద్వారా మనిషి యొక్క ఆలోచన మారుతుంది. దానిలో మొండితనం మరియు అజ్ఞానం తగ్గిపోవును. వీటిస్థానంలో ప్రేమ, గ్రహణశక్తి సేవ మరియు భక్తిభావము యొక్క ఆలోచనలు పెరుగనారంభించును. ఇదియే ఆధ్యాత్మికత మార్గంలో నడవడానికి సహాయపడును. దానివలన ఈశ్వర ప్రాప్తి సుగమం అవుతుంది. వ్యక్తి యొక్క బుద్ధి పనిచేయుస్థాయి పెరుగుతుంది. దానివలన అతనికి విచక్షణా శక్తి కలుగుతుంది. తన గురువు చెప్పిన మంచి సలహా స్వీకరించు శక్తి పెరుగుతుంది. తనగురువు చెప్పిన ప్రతి మాటనూ స్వీకరించే శక్తి లభిస్తుంది. గురువాణిని గ్రహించే శక్తి పెరుగుతూ ఉన్న కొద్దీ గురువుపైన తనకు అనురాగము, ప్రేమ పెరుగుతాయి. అటువంటి స్థితిలో అభ్యాసీ కేవలం ఈశ్వరుడు లేదా గురువు ప్రసాదించిన దానిని గుట్టుచప్పుడు కాకుండా గ్రహించి దానిని జీర్ణించుకునే ప్రయత్నం చేయవలెను. గురువును స్వీకరించే ముందు తన సద్గురువు స్వయం బ్రహ్మనిష్ఠాగరిష్టుడు అవునా, కాదా ? శక్తిశాలియా కాదా ? సంపూర్ణమయిన ఆధ్యాత్మిక వ్యక్తియా? కాదా? అని విమర్శించి చూచుకోవడం అత్యంతావశ్యకము.

గురుకీజియే జాన్

ఫానీ ఫీజియే ఛాన్

అయోగ్యమయిన వృక్షమునకు సరియైన ఫలములు కాయవు. ఒక వేళ కాసినా అవి రుచిగానూ, రసవంతంగానూ ఉండవు. అట్లే సంపూర్ణమయిన జ్ఞానియు బ్రహ్మలీనమయిన గురువు యొక్క శరణము లేనిదే మనకు ఈశ్వర ప్రాప్తి జరగదు. పరమార్థం, ఈశ్వరప్రేమ, గురుప్రేమ మొదలయిన సంస్కారములు మానవునిలో జాగృతమైతే అతనికి ఈశ్వర కృపవలన సద్గురువు లభిస్తాడు. అటువంటి స్థితిలో మానవునిలో సత్సంగం యొక్క అవసరం ఉండదు. అపుడు గురువుతో అతని యొక్క సంబంధం కోపానికి గురియైన మృత కళేబరము వలె ఉండునట్లు మార్చుకొనవలెను.

తమన్నా దర్దే దిల్కీహో తో కర్ ఖద్ మత్ ఫకీరోంకీ

నహీమిలతా హై యహ్ గౌహర్ శహూహీ ఖజానోంమే౹ ||

లాలాజీ గారి ఆలోచన ప్రకారం హృదయమందు బాధల కొరకు వాంఛించే వ్యక్తియే శీఘ్రంగా ఈశ్వరసాన్నిధ్యానికి రాగలుగుతాడు.

వాస్తవానికి పకీరుల సేవలో ఉన్న ఆనందం మహారాజుల ఖజానాలో వెతికినా దొరకదు. దీనివలన సేవకునికి కష్టము కలుగవచ్చు. కానీ భగవంతుడు మంచి ఫలితమును ప్రసాదిస్తాడు. ఏలననగా ఇది భక్తి ప్రేమలకు చెందిన మార్గం. దీని విశేషం ఏమిటంటే ఇందులో ఒకసారి గురువుతో సంబంధం ఏర్పడినప్పుడు శిష్యుడు దానినే జీవితాంతం దృఢంగా నిలుపుకుంటాడు. మరియు అతను స్వయంగా ఎవరికో చెందినట్లుగానూ. ఈ విధమైన ప్రేమ శ్రద్ధ విశ్వాసముతో కల్గనున్న ఆధ్యాత్మిక ఉన్నతి స్వయంగా జరిగిపోతూ ఉంటుంది.

ఖామోష్ ఏ దిల్ భరీ మెహఫిల్మే ం౹ చిల్లానా నహీ అచ్ఛా

అదబ్ పహలా కరీనా హై మొహబ్బత్ కరీనోమే౹ II

మానవ జీవనములోని ప్రతి రంగమును ప్రసన్నతతో నింపుకొనుటకు మనిషి తన కర్తవ్య పాలన చేయవలయును. ఈశ్వరుడు అంతర్యామి. ఆయన సర్వప్రాణులయందు అంతర బాహ్య వ్యవహారములను చూడగలడు. ఈ కారణముగా హృదయములోని ఈశ్వరుని గురించిన భయముతో చెడు ఆలోచనలు, చెడుపనుల నుండి దూరంగా మసలుకొనవలయును. మంచి లక్షణములైన ధైర్యం ప్రసన్న చిత్తము లాంటివి ఉండుటవలన ఆపద సమయమందు గాని,

విరామసయమమం గానీ ఈ రెండు దశలయందును మనిషి శాంతిగా జీవనము గడపగలడు. ఏ వ్యక్తి అయితే సంసారవిషయములకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తాడో మరియు సంసారిక ఆనందంలో మునిగి ఉండాలని కోరుకుంటాడో, అతనికి ఈశ్వరుని మరచి ఏదో రకంగా అనేకసార్లు నిరాశ, మానసిక పరిశ్రమ మరియు శారీరక పరిశ్రమములను ఎదుర్కొనవలసి వస్తుంది.

అట్లుకాక ఎవరైతే సాంసారిక విషయములు మరియు నిత్యావసరములను భగవంతుడు ఇచ్చిన కర్తవ్య రూపములో గ్రహిస్తాడో అతడు ఎప్పుడూ కలవరమునకు గానీ దుఃఖమునకు గానీ గురికాడు. ఒక వయోవృద్ధుడైన మహాత్మునితో "వాస్తవానికి ఈ ప్రపంచం ఏమిటి ? మరియు ఇందులో ఉండు సమస్యలు, కష్టములు ఏమిటి ? మరియు ఇందులో ఉండు సమస్యలనుండి కష్టములనుండి ఎప్పుడైన దూరంగా ఉండగలమా ? అని ఒకడు ప్రశ్నించాడు. అప్పుడు ఆ మహాత్ముడు 'ప్రపంచములో ఉండి ప్రపంచము యొక్క తత్వములతోనే మనమందరము తయారు అయినాము. మరి ఏ జీవిగానీ ఈ లోకమందు ఉంటూ ప్రపంచమనెడి గానుగ నుండి ఎలా విముక్తుడు కాగలడు? ప్రపంచము యొక్క భౌతికత్వముతో తయారైన శరీరము ఈ లోకములో ఉన్నంతవరకు ప్రాపంచికమైన సంబంధములు, రహస్యములు ఆచారముల నుండి తప్పించుకోలేము. ఏలననగా రెండింటికి ఒకదానితో ఒకటి గట్టి సంబంధం ఉన్నది".

అయితే ఈ కారణంగా ఒకదాన్నించి వేరొకదాన్ని వేరుచేయలేము అనే భావన చేయుట కాదు. ఏలననగా ప్రపంచము, మనిషి ఈ రెంటినీ వేరు చేయలేకపోయినప్పటికి, సహజమార్గ విధానము యొక్క సంస్థాపకులైన సద్గురు మహాత్మ శ్రీ రామచంద్రజీ మహారాజ్ (షాహజహానుపూర్) చెప్పినట్లు లోకము మరియు ప్రాపంచిక ఆచార వ్యవహారములతో సంబంధం పెట్టుకున్నప్పటికి మనిషి సామాజిక సాంసారిక సమస్యలనుండి తప్పించుకోగలడు. అది ఎట్లన, సంసారము వైపు నుంచి మన విచార శక్తిని తప్పించి ఈశ్వర సంబంధములో మునిగిపోవుటయే. ఈశ్వరుడు ఇచ్చిన సమస్యలను, కష్టములను భగవంతుని యొక్క ప్రసాదము అని భావించి సహించినచో ఈశ్వరుడు సహన శక్తిని కూడా ప్రసాదిస్తాడు. ఈశ్వరునినుంచి శక్తి గ్రహించుటకు మన గురువుయందు ప్రేమ, శ్రద్ధాభావములు హృదయమందు గట్టిగా నిలుపుకొనవలయును. ఎందుకంటే సమస్త ప్రపంచమును అనుక్షణం నడిపించువాడు ఈశ్వరుడు. అట్టి ఈశ్వరేచ్ఛ వలననే సంసారమునందలి కార్యకలాపాలన్నియు జరుగుచున్నవి. అందువలన ఎక్కడైతే సద్గురు ఇచ్ఛ ఈశ్వరేచ్ఛ అనే విచారము ఉంటుందో అక్కడే ప్రకృతి సిద్ధంగా ఉన్న హృదయం సంసారిక స్థితులలో

ఉన్నప్పటికీ, వాటినుండి ఇలా దూరంగానూ శాంతిగానూ ఉండగలుగుతుంది. ఒకవేళ నిజమైన ప్రేమ, శ్రద్ధ, భక్తి మనిషిలో ఉత్పన్నమైనచో అతడు తన యొక్క గురువు లేదా ప్రభువు యొక్క స్మృతిలో ఈ ప్రపంచపు ప్రతి కష్టమును సహించగలిగే శక్తి తనలో ఉత్పన్నము చేసుకోగలడు. అనగా ప్రభువు అతనికి సహాయకారి అవుతాడు. డబ్బు, పొలాలు, స్థలాలు, తల్లీ, తండ్రి, భార్యపిల్లలు మొదలగు సంసారిక విషయ సంబంధమైన స్నేహము మోహములో చిక్కుకుని మనిషి తన అమూల్యమైన జీవన కాలమును వాటియందే వ్యర్థం చేస్తాడు. ఈ ప్రేమ మోహముల ప్రభావము వలన మనిషి మనస్సు నుండి భగవత్ స్మరణ, ప్రేమ భక్తి, విశ్వాసములోని పవిత్రత మరియు దివ్యత్వము క్షీణించి పోతాయి. దీనివలన మనిషి హృదయంలో ఈశ్వరరూపం మసకపడిపోవును. మనిషిపై ప్రభావం కల్పించు విషయములన్నియు సాంసారికములని తెలియవలయును. ఈ సాంసారిక కార్యకలాపములలో మనిషి క్రమక్రమంగా చిక్కుకునిపోయి త్వరగా బయటపడటం కష్టమైపోతుంది. ఇటువంటి పరిస్థితి ఏర్పడిన మనిషికి దైవికశక్తి సహాయము అవసరం. మనిషికి ఈ స్థితినుండి బయట పడాలని కోరిక ఉంటే భగవంతుడు ఒక మహాత్ముని గురువు రూపంలో అతని యొక్క సహాయము కొరకు పంపుతాడు. కానీ వ్యక్తి యొక్క మనస్సు చంచలమైనది హృదయము పై బడిన సంస్కారము యొక్క ప్రభావమును తప్పించుటలో కొంతకాలము పట్టును. మనస్సు చంచలమగుట చేత అది వెంటనే సుఖము విశ్రాంతి యొక్క మార్గములోనికే పోతూ ఉంటుంది. ఈశ్వరప్రాప్తియొక్క మార్గము కఠినమైనది. సాధారణ జీవుల యొక్క స్వభావం సహజంగానే ఆ విశ్రాంతి, సుఖము వైపుకే ఆకర్షింపబడుతుంది. ఆధ్యాత్మిక వ్యక్తిపైన తన గురువు యొక్క ప్రభావం ఉంటుంది. ఈ కారణంగా అతడు ఆధ్యాత్మిక మార్గము వదిలిపెట్టుటకు తొందరగా ఇష్టపడడు.సాధారణంగా మనిషిలో అహము, అహంకారము యొక్క భావన చాలా బలంగా ఉంటుంది. ఎవరైతే ఈశ్వరుని ఆశీర్వాదంతో తన యొక్క అహము, అహంకారములను ఆహుతి చేసుకున్నాడో అతనిని ఆధ్యాత్మిక వ్యక్తి అని అంటారు. అహంకార వ్యక్తికి ఏ రంగమందైననూ ఉన్నతి కలుగదు. సంసారములో ఉన్నటువంటి వ్యక్తి ఎక్కడనూ సఫలీకృతుడు కాలేడు. మరియు ఆధ్యాత్మిక మార్గంలో కూడా అతనికి ఉన్నతి యొక్క పథం బాధాదాయకమైనది. మనిషిలో అహం, అహంభావన ఈ రెంటియొక్క ఉపస్థితి హానికరమైనది. దీని యొక్క తీవ్రత చేత మాయామోహముల భావము ఉత్పన్నమవుతుంది. అది మనిషిని మాయతో అతని జీవన లక్ష్యము మరిచిపోయేలాగా ఘర్షణ పెడుతుంది. మాయా ప్రభావం చేత ఈశ్వరుని

(గురువు) యొక్క మహత్తును కూడా మరచిపోతాడు. నాస్తికుడు అయి తన మార్గం నుంచి దూరముగా మరలిపోతాడు. చందల మనస్సు యొక్క ప్రభావము హృదయంపై కూడా పడుతుంది.

ఆధ్యాత్మికతలో ఉద్భమైన స్థితియొక్క జ్ఞానము మరియు దాని యొక్క అత్మిక స్థితి మనిషి యందలి అహంకారము, అహంభావము యొక్క స్థితి వలన కలుగుతుంది. ఆధ్యాత్మిక వ్యక్తి తనలోని అహంకారము పెరగనివ్వడు. ఎందువలననగా అహంకారము ఆధ్యాత్మిక ఉన్నతికి బాధాకరము. ఉదాహరణకు జనక మహారాజు ఒక మహాత్ముడు. ఆ యుగమందు వారి ఆధ్యాత్మిక స్థితి చాలా గొప్పగ పరిగణింపబడింది. ఒకరోజున ఆయనకు ఇలా అనుభవం కలిగింది". 'ఇంత గొప్ప ఆధ్యాత్మికోన్నతి ప్రాప్తమయినప్పటికీ మనిషి యొక్క విషయ ప్రభావం, సూక్ష్మతత్వమయిన అహంకార రూపంలో విద్యమాన మగుచున్నది. ఇందువలన ఈ విషయ ప్రభావము నుండి తప్పించి నన్ను ఎవరైతే జీను యొక్క ఒక కొక్కెము నుండి వేరొక కొక్కెమునకు చేర్చునట్టి జ్ఞానమును ప్రసాదింతురో అట్టివారిని నేను సద్గురువుగ స్వీకరిస్తాను" అని ఆ రాజు ప్రణతి చేసినాడు. (విషయం ; ఇక్కడ కొక్కెము అనగా ఏమిటి ఇంద్రియములనెడి గుఱ్ఱముల మీద మనస్సు అనే జీను పై కూర్చుండి కోరికలు అనే రౌతులు సవారీ చేయుచున్నారు. ఈ ప్రయాసలో మనస్సు ఒక బంధనము అనే కొక్కెమునకు చిక్కుకొని పోయింది. ఇటువంటి నిస్సహాయమైన మనస్సును కర్మబంధనములనుండి తప్పించుటకు సమర్థ గురుమహాత్ముడు కావలెను. వారు మాత్రమే ఒకొక్క బంధనమునుండి తప్పించుచు మరియొక బంధనమునకు తగిలించుచు ఆత్మోన్నతి కలుగచేయుదురు).

ఆ రాజు తన యొక్క అహంకారము, తన ఆధ్యాత్మికస్థితిని హత మార్చకుండ కాపాడుటకు గాను, తాను సంవత్సరముల తరబడి చేసిన పరిశ్రమ వ్యర్థమగునేమోనన్న భయముతో ప్రతిజ్ఞ చేసినాడు. ఎందువలననగ అతని యొక్క మనస్సు స్వతహాగా తనలోనే విదితమగుచుండెను. “నా మనస్సును పరమాత్మునిలో లీనము చేయగలిగినంత గాఢంగా నా హృదయములో ఈశ్వరముద్ర పడలేదు. నా హృదయం నాది కాదు. ఈశ్వరునిది అనే లాగున ఎవరైతే ఈశ్వర మహిమ చేత నన్ను ప్రభావితుని చేస్తారో, ఎవరి కృపవలన నా శరీరము మరియు హృదయము యొక్క వ్యక్తిగత సంబంధము నుండి స్వతంత్రుడుగా అవుతానో అట్టి మహాత్ముణ్ణి నేను గురువుగా స్వీకరిస్తాను'' అని నిశ్చయించుకొనినాడు.

అష్టావక్రునితో జనక మహారాజుకు పరిచయం ఏర్పడింది. అష్టాంగములను జయించగల్గినవాడు అష్టావక్రుడు. శబ్దార్థమును బట్టి అతని దేహములో ఎనిమిది అంగములలో వంకర లున్నవని తోచుచున్నది. అతను జనక మహారాజు యొక్క వ్యాకులము లర్థం చేసుకొని జాలితో జ్ఞాన బోధచేయ నిశ్చయించుకొన్నాడు. జ్ఞాన బోధకు గురుదక్షిణగ ఆ రాజును కేవలము తనదైనటువంటి దానిని మాత్రమే ఇమ్మనికోరినాడు. అందులకు ఆ రాజు అమితానందముతో తన రాజ్యపాలనాధికార సర్వస్వము, సర్వసంపదలు, స్త్రీలు, పిల్లలుసమస్తము ఆ గురువునకు సమర్పించుటకు యత్నించెను. కానిఆ గురువు " వీటిలో ఏ ఒక్కటియునీది కాదు. వీటన్నింటిపై నీకు గల అధికార దృష్ట్యా సమస్తము నీదనుభ్రమలో మునిగి ఉన్నావు. కేవలం నీదయినదేదో అది మాత్రమే నాకు కావాలి' అని అన్నాడు. అప్పుడు జనకుడు క్షణకాలము మౌనము వహించి స్వామి నాదైన దేదో మీరే సెలవీయండి. నా దృష్టిలో నా హృదయము, నా మనస్సు తప్ప మరి ఏవియు నావికావు. అందుచేత వాటినే మీకు సమర్పించుకొంటున్నాను" అని సమాధానము చెప్పెను. ఇందులకు ఈ క్షణమునుంచి నీ హృదయము, మనస్సు గురువు సంతోషించి ఈ రెంటిని నీవు ఉపయోగించలేవు" అప్పటి నుండి ఆ రాజు మౌనావస్థలో ఉండి పోయినాడు. ఎప్పుడైన ఆలోచనలోనికి మనస్సు పోగానే వెంటనే గురువుగారి మాటలు గుర్తుకొచ్చేవి. ఈ విధంగా ఆ రాజు శూన్యావస్థలో ఉండనారంభించెను. క్రమక్రమంగా అతని స్థితి సమాధి, మహా సమాధి వంటి అవస్థల లోనికి దారి తీసింది. ఏ విషయం పై న సంబంధం లేకుండ పోయినది. మోహం నశించింది. ఎవ్వరితోను స్నేహం లేదు. అహం, అహంభావన రెండు సమాప్తమయిపోయినవి. అట్టిస్థితిలో ఆ గురువు రాజును దర్శించి "రాజా ఇప్పుడు నీవు ఉచితమయిన మార్గములో రాజ్యపాలన సేయుము. ఇంతకాలము నీది కాని దానిని నీదని భావించినావు. అది నీది కాదు. నీదైనదంటూ ఉన్నది కాస్త ఈ ఫకీరు పాలయిపోయింది. అనగా నీహృదయము, మనస్సు రాజ్యపాలన సమస్తము ఒక ఫకీరు యొక్క గృహముగ భావింపుము. ఫకీరు వలె జీవింపుము" అశీర్వదించాడు. ఈ మాటలు విన్న జనక మహారాజుకు జ్ఞానోదయము కల్గినది. అతని భ్రమ, అహంకారము, మటు మాయమైపోయినవి. అతని యధార్థమైన అస్తిత్వమును గ్రహించాడు. విదేహతియొక్క మాన్యతను పొందినాడు.

పై కథలోని సారాంశము 'ఈ సంసారములో మనది అనేది లేనే లేదు, హృదయము మనస్సు తప్పించి, అది కూడ కేవలం శరీరము ఉన్నంత వరకే" ఏలననగా శరీరము కూడ

ఈశ్వరాంశయే దానిని ఈశ్వరునిలో ఐక్యము చేయుటయే మానవ జన్మసాఫల్యత. కావున సంసార సంబంధ కార్య కలాపములన్నియు భగవద్దత్తములే. వాటిని మన కర్తవ్యముగ భావించి చేసుకుంటూ పోవలెను. మన సంబంధం కేవలం గురువు (ప్రభువు) తోనే ఉంచుకొనవలెను. భక్తి, ప్రేమ, విశ్వాస మార్గముననుసరించి మనిషి ఒక మంచి మానవుడుగ మారగలడు. అప్పుడే అతనికి మానసిక శాంతి మరియు సుఖము ప్రాప్తించగలవు. హృదయమందు 'సత్నామ్' ను ( భగవంతుని) ధారణ చేసి సద్గురువుతో నిరంతరము నిష్ఠాపూర్వకమయిన సత్సంగమము హృదయమందే చేయుచున్నప్పుడు మనిషి తన యొక్క వాస్తవికస్థితిని చేరుకోగలడు. హృదయమందు ఎంత ఎక్కువగా నిరంతరాభ్యాసముతో సాధన చేస్తామో అంత ఎక్కువగా స్వచ్ఛత మరియు పవిత్రత యొక్క వెలుగు మనలో ఆధ్యాత్మిక స్థితులను వ్యక్తము చేయును. అట్టి అనుభవమును సాక్షాత్కారమందురు. మన వ్యవహారములలో మన నడతపైన దృష్టి ఉంచడమే ఆధ్యాత్మిక వ్యవహారమనబడును. ఇట్టి ఆధ్యాత్మిక వ్యవహారము, వ్యక్తి తన వ్యక్తిత్వమునకు తన మానసిక భావములకు, విమర్శనాత్మక దృష్టికి ప్రాముఖ్యత ఇచ్చినపుడే సంభవమగును. దీనితో పాటు హృదయము యొక్క స్వచ్ఛతపైన దృష్టి ఉంచవలెను. అప్పుడే ఆధ్యాత్మికోన్నతి సంభవించును. గురువు యొక్క అనుగ్రహము వలన లభించు ప్రాణాహుతి శక్తి యొక్క ప్రభావము వలన మన విచార వ్యవహారములయందు కల్గుచున్న పరివర్తన యొక్క అనుభవము పొందెదము. ప్రతి అభ్యాసీ, ప్రభు (గురు) కృపపై విశ్వాసముంచి పరమాత్మయొక్క ధ్యానమందు అనుక్షణము లీనమై ఉండవలెను.

నిద్రలోగాని మెలకువలో గానీ సంసారిక జీవనమునకు చెందిన సమస్త కార్యాచరణలో సర్వ కాల సర్వావస్థలయందు గురుధ్యానం చేయుచుండవలెను. అస్తిత్వము సైతము మరచిపోవునంతవరకు ఆ పరధ్యానమందు మునిగిపోవలెను. ఎప్పుడైతే ప్రతి పనిలోనూ పరమాత్మ ప్రభావము గోచరమవుతుందో అప్పుడు సుఖ దుఃఖములలోని భేదము అనుభవమునకు రాజాలదు. ఇట్టి స్థితి కలిగిన తరువాత ప్రభువుపై ప్రేమ, శ్రద్ధ అచంచలమైన విశ్వాసం, భక్తి మనిషిని ప్రభువుకు మరింత సమీపమునకు తీసుకొనిపోవును.

ప్రభు సాన్నిధ్యమునకు చేరినపుడు వారి అనుగ్రహం ప్రేమానురాగములు వర్షింపనారంభించును. మనిషి ముందుగ ఆత్మసాక్షాత్కారం చేసుకోవలెను. అటు పిమ్మటనే ఈశ్వరసాక్షాత్కారం సంభవమగును. ఈశ్వర ప్రాప్తి దీనియొక్క వేరొక అంశం. “ఈశ్వర ప్రాప్తి

అన్నింటికన్నా పెద్ద నిధి. ఈ నిధి అమూల్యమైనది. ఇది కేవలం ప్రేమ, శ్రద్ధ, విశ్వాసం మరియు భక్తి తోనే లభ్యము కాగలదు. పరమాత్మను పొందుటకు మనిషికి తన అస్తిత్వము శరీరం ఆత్మ అన్నింటినీ మరచి అనుక్షణం పరమాత్మ ధ్యానం చేయవలెను" లాలాజీ గారి మాటలలో చెప్పాలంటే ప్రేమానురాగములతో కూడిన ఆదరణ త్వరగా శాశ్వతమై గట్టిపడవలెను. దీనివలన ప్రభువుపై నమ్మకం, విశ్వాసం, సంతోషం, ధైర్యం, ఓర్పు, కృతజ్ఞతా భావం, స్వీకృతి, అనుమతి, వందనం మొదలైన సద్గుణములతో కూడిన స్థితి ఉత్పన్నమగును". "మన అంతరంగంలో ఏర్పడినట్టి లక్ష్యము ప్రేమతో పాటు ధృఢము శాశ్వతముకాక ఈ అవస్థలు మనలో ఉద్భవించవు. ఈశ్వరప్రేమయే అన్నింటికంటే గొప్ప విషయం ఆధ్యాత్మికతతో పాటు ఈశ్వర ప్రేమ బంధాన్ని ఎంతగా పేనవేయాలంటే ప్రతి శ్వాసలోనూ ప్రతి పనిలోనూ ప్రతి క్షణంలోనూ మన హృదయమందు ఏర్పడిన లక్ష్యము విస్మరించకుండా యుండునట్లు బిగింపవలయును. ప్రభువు మినహా ఎవరితోనూ ఎటువంటి సంబంధం ఉండరాదు. ఎవరిపైన విశ్వాసముండకూడదు. జీవితమందు ఏది జరిగినప్పటికీ ఈశ్వరేచ్ఛగా భావించి మన ఆధ్యాత్మిక పథమునందు పయనించవలెను. వాస్తవానికి ఏ వ్యక్తియైన గురుశరణార్థిపయై హృదయముపై ధ్యానము చేసిన యెడల స్వయంగా భగవంతుని చూడటం లేదా అతని సమ్ముఖమున నిలవడం తటస్థించును.

నిశాతే జిందగీ కాయోఃఐసర్ హోనా

నిశాతే జిందగీసే జిందగీ మేఃబే ఖబర్ హోనా

ఆధ్యాత్మికతలో ఒకస్థితికి చేరిన తర్వాత సుఖ దుఃఖముల భావనలో ఎంతో పరివర్తన కలుగుతుంది. ఈశ్వరేచ్ఛనే సర్వంగా భావించి ఈశ్వరధ్యానంతో లగ్నమైన వారు ఒకరు వచ్చారనే సంతోషం కాని ఒకరు వెళ్ళారనే దుఃఖము కాని రాని స్థితికి చేరుకుంటారు. అతడు సంసారిక కార్యములను ఈశ్వరదత్తములుగ భావించి శుద్ధత పై శ్రద్ధ వహించి పనిచేయును. శుద్ధతతోపాటు సేవాభావము కూడ మరిచిపోరాదు. దీనివలన ప్రభువు యొక్క అనుగ్రహముచేత ఆధ్యాత్మికోన్నతి కలుగును. అన్ని ఇబ్బందులు సమస్యలను ప్రభుదత్తములుగా భావించి వారికి ధన్యవాదములు అర్పిస్తూ సహించినచో ఈశ్వర కటాక్షము చేత సహన శీలత పెరుగును. ప్రభువు సమక్షంలో మన హృదయము నర్పించునపుడు హృదయమంతా ప్రేమ శ్రద్ధ, స్వచ్ఛత మరియు శుద్ధత నిండియుండవలెను. సుఖ దుఃఖములు రెంటిలోనూ ఎవ్వరైతే ధన్యవాదములర్పిస్తారో

ప్రభువుయొక్క దర్బారులో అతనికే ఆదరణ లభించును. అతనికే ఆధ్యాత్మికోన్నతి ప్రసాదించును. ఈశ్వరీయ ధ్యానములో ప్రభువు తననెవరెంతగ కోరుకుంటారో దానికి తగినట్లు వారికి ఆదేశములిచ్చును. అన్ని ఇబ్బందులలోను, సమస్యలలోను ప్రభువుపై ఎవరికైతే భక్తి ప్రేమలు తగ్గవో అతనిపై కృపావృష్టి కురిపించును. ఇందువలన మనిషి ఏ కార్యము చేయవలసి వచ్చినప్పటికీ సజ్జనత్వము, నియతి మరియు సేవా భావములతో చేసిన యెడల అతనిలో ఈశ్వరకృపవలన ఆధ్యాత్మికోన్నతి అవశ్యము కలుగును. ఇది ఒక అసాధారణమైన మార్గము. ఇందలి ప్రతి మెట్టులోను, ఇబ్బందులు, కష్టములు వస్తూ ఉంటాయి. అవే మన అహమును, అహంకారము యొక్క శ్రేష్ఠత్వమును నిర్ణయించి వాటిని శుద్ధము, కోమలము, మృదువుగను తయారు చేయును. వీటివలన సహన శక్తి, శాంతి, ప్రేమ, నిష్ఠల అలవాటగును.

మనిషి యొక్క వ్యక్తిత్వము దేహాత్మల సంయోగ పరిణామము. మరోమాటలో చెప్పవలెనన్న సారాసారముల సంయోగము వలన మనిషి యొక్క వ్యక్తి నిర్మాణము జరుగును. దేహాత్మలు రెండును అనుక్షణము అసంఖ్యాకమయిన విధములలో పరిణామము చెందుచూనే ఉంటాయి. సారము అనగా ఆత్మలేదా ఆత్మిక శక్తిలో ఉన్నట్టిది. అసారము అనగా మనిషి యొక్క శరీరము, దాని అవయవములలో నున్నట్టిది. మనిషి కేవలం ఒక సామాన్యమైన వ్యక్తి అయినచో సంసారిక ప్రభావము చేత అతనిలో శరీరమునకే ప్రాధాన్యత ఉంటుంది. మనిషి ఆధ్యాత్మిక వ్యక్తి అయినచో అతనిలో సారము అనగా ఆత్మయొక్క ప్రభావము ఎక్కువగా ఉండును.

ఒకదాని యొక్క ప్రాధాన్యత ఎంత ఎక్కువగా ఉన్నచో అది రెండవ దాని ప్రభావమును అంతగా తగ్గించి వేయును. ఇది ప్రకృతి యొక్క నియమము. ఒక గుణ ప్రభావము క్షీణించినప్పుడు సహజంగా రెండవ గుణప్రభావము వైపు గాలి మళ్ళును. అశాంతి సమయంలో ఈశ్వర మహిమా ప్రభావము పై ధ్యానముంచి కాలము గడపవలయును. అశాంతి ఎంత ఎక్కువగా ఉన్నట్లైన అంత ఎక్కువగా హృదయమును ఈశ్వర ధ్యానమందు లగ్నము చేయవలెను. దీనివలన శాంతి, సుఖములు లభ్యమగును. అశాంతి ఎంత ఎక్కువగా ఉంటే హృదయమందలి ధ్యానము అంత దృఢంగా ఉండవలెను. ఈశ్వర ప్రేమ, శ్రద్ధ, భక్తి భావము, దృఢమైన ధ్యానము ఇవన్నియు ఒక రకమైన బలమునిచ్చును. ఈ బలము దుఃఖాభావమును తగ్గించి సుఖమయమైన, శాంతియుతమైన వాతావరణమును నెలకొల్పును. అత్యధికమైన దుఃఖమువలన ఏర్పడిన గ్రంధి నిర్మూలన కొరకు అంతటి శక్తితో కూడిన ఉపాయము ఆలోచించవలెను. ఇటువంటి దృఢత్వము,

మరియు శక్తితో సఫలీకృతుడగుటకు ప్రయత్నము చేయవలెను. అట్టి సమయములో బుద్ధినుపయోగించి మనిషి సమతుల్యావస్థలో ఉండుటకు ఆందోళన యత్నించవలెను. కష్టములు సంప్రాప్తమయినపుడు చెందరాదు. ఎంతటి పెద్ద కష్టములు ఎదురైనప్పటికీ మనిషి తన ధైర్యము బుద్ధిసూక్ష్మతతో కార్యములను సాధించవలయును. ఇట్టి స్థితిలో దేహాత్మలు రెండునూ ప్రభావితమగును. అందువలన ఈ స్థితియందు ఈశ్వరునిపై భారముంచి ధ్యానము చేయవలయును. మన విశ్వాసము యొక్క పట్టును మరింత గట్టిగా బలపరుచుకొనవలయును. ఒక వేళ విశ్వాసము యొక్క పట్టు సడలిపోయినచో మనిషి యొక్క ప్రార్థన నిష్ఫలమగును. ప్రభువుపై విశ్వాసము ఎంత గాఢంగా ఉంటే మనిషి యొక్క ప్రార్థన అంత ఎక్కువగా ప్రభువును ప్రభావితం చేయును. ప్రభువు యొక్క సహాయము దొరికిన పిమ్మట అతనికి విశ్వాస పాత్రుడై యుండవలయును. ప్రభువు పాదములపై శిరస్సు వంచి శరణాగతి భావముతో అనుక్షణం వారియొక్క ప్రేమసాగరములో మునిగి ఉండవలయును. అప్పుడే మనిషి భవసాగరమునుండి తరించగలడు. ఈశ్వర (గురు) ప్రేమసాగరంలో మునిగి చావటమే మన పరలోక గమ్యమును సవరించుకొనుమార్గము.

ఓఛే జలలే రహ్యే చలేకదమ్ దుఈచార్

బూఢ్ మరే జోదాస్ గరీబా, సోహీపల్లె సార్

ఈశ్వరుడు మహిమాన్వితుడు వారియొక్క అనుగ్రహం మానవునిపై ఎల్లప్పుడూ ఉంటుంది. మనిషి ఏ స్థితిలోయున్నప్పటికీ అతను ఈశ్వరానుగ్రహం కొరకు విశ్వాసపాత్రుడై యుండవలయును. అనుక్షణం పరమాత్మ యొక్క శరణములో ఉండు నిమిత్తం సదవకాశము కొరకు ప్రార్థన చేయవలెను. పరమాత్మ యందు పవిత్రమైన ప్రేమ, శ్రద్ధ, విశ్వాసం భక్తి భావనలు మనిషి యొక్క హృదయాన్ని సన్మార్గంపై ధృఢంగా నిలుపుతాయి. ప్రభువుపై ప్రేమానురాగములు స్నేహము పవిత్రమైన ఆత్మీయభావము మొదలైన లక్షణముల యొక్క సరియైన అనుభవం మనిషి యొక్క వ్యవహారముల ద్వారా తెలియును. ప్రేమానురాగములతో పాటు సిగ్గు బిడియం కూడా ఉండుట హృదయము యొక్క పవిత్రతకు నిదర్శనము. జీవనమునందలి ఏవ్యవహారమయినా హృదయము మరియు ఆత్మల యొక్క ఆవరణలలో ఏదో ఒక భావనతో ప్రభావితమవుతూ ఉంటుంది. ససార ఆరామవిరామములు కష్టనష్టములు సంబంధమయిన

మానావమానములు మొదలయినవి. ప్రతినిత్యము కలిగే మార్పులు సత్పురుషార్థులయిన సాధకులకు బాధాకరం అగును. మానవుడు సదా సావధానముతో ఈశ్వరప్రాప్తి యొక్క పథములో నడుస్తూ ఉండవలెను. పరిపూర్ణ ధ్యానములోనూ శాంత మనస్సు లోనూ గురుదేవునిపై ప్రేమ, విశ్వాసములుంచవలెను. మన యోగక్షేమములు చూచుకొంటూ ఇతరులకు కూడా సేవచేయవలెను. పరమార్ధము సంపాదించుకొనవలయును. ఇది మన కర్తవ్యము. ఎవరిసైనా దుఃఖమందుగానీ వ్యాకుల పరిస్థితిలో గానీ గమనించినచో వారికి సేవా సహాయములు చేయవలెను. మరియు వారి యోగక్షేమము కొరకై ఈశ్వర ప్రార్ధన చేయవలెను. స్వార్థపరుడు సమాజసేవ చేయలేడు. మంచి పనులు, పరమార్ధము, ధర్మము, ఈశ్వర ఆరాధన వలన ఆధ్యాత్మికోన్నతితో సహాయకారికాగలవు. ఉనికి లభించును. మంచి పనులు చేయుట వలన మనిషి క్షేమమయిన మరియు విశ్వసనీయమైన మార్గములో నడుస్తాడు. నిర్వహణ శక్తి గ్రహణశక్తి పెంచుకొనుటకు హృదయరూపములో యున్న పాత్రను శుద్ధి చేసుకొని ఖాళీగా ఉంచవలసి వస్తుంది. సాధనా వైరాగ్యములతో జీవనమును బంధించి పావనము చేసుకోవలసి ఉంటుంది.

సంత్ కబీరు దాసు గారి మాటలలో...

యహ్ తన్ విష్ కీ బేలరీ, గురు అమృత్కీ ఖాన్

శీశ్ దియే యది హరి మిలే, తో భీసస్తా జాన్

మానవ శరీరము విషపూరితమైన మారేడు చెట్టు వంటిది. గురువు అమృత తుల్యమైన అనంతనిధి. ఈశ్వర ప్రాప్తి కలిగే పక్షములో శిరస్సునర్పించినప్పటికీ అది చౌక బేరమే.

ఈ ప్రపంచము మరియు మనిషి ఈరెండు ఒక్క అంగమే. ఒకటి రెండవ దానికి పూరకము. అనేక మానవులతో ప్రపంచము తయారగుచున్నది. ప్రపంచం నందుండియే మనిషి తన జీవితమును సఫలము గాని అసఫలము గాని చేసుకొనును. ప్రాపంచిక సంబంధ బాంధవ్యములు అంతా మోసమే ఉంటాయి. ఆధ్యాత్మిక బంధుత్వములో అత్యంత ధృఢత్వం మరియు వాస్తవికత పరమాత్మాయొక్క అనంతమైన కృపవలనను, బ్రహ్మలీనమయిన సద్గురు అనుగ్రహము చేతను ఆధ్యాత్మికత యొక్క ఉచ్చస్థితి ప్రాప్తమగును. ఇందుకొరకు అభ్యాసీ, దీక్షపొందే ముందు శ్రద్ధ, భక్తి, విశ్వాసములను చక్కగా అర్థము చేసుకొనవలెను.

మనలోని శ్రద్ధపై మనకు ఏ విధమయిన అధికార భావం లేకుండ మనము మన సద్గురువు యొక్క సేవకుడై ఉంటూ మన యొక్క ప్రతి కార్యమును గురించిన సమీక్ష మన ప్రభువుకు విన్నవించుకొనవలెను.

ప్రభువునుండి దొరికిన ప్రతి ఆజ్ఞను పూర్తి శ్రద్ధా భక్తి విశ్వాసములతో చేయవలెను. మన మంతా ఈశ్వరుని సంతానము. మనమెలాగైతే మన సంతాన యోగక్షేమములను చూసుకుంటామో, ఈశ్వరుడు కూడా తన సంతానమైన మనలను అలాగే చూసుకుంటాడు. కావున ప్రభువు (గురువు) యొక్క ఆదేశము మన మంచికే అని భావించి దానిని పాటించవలెను.

ఏక్ జన్క్ గురుభక్తి కరే, దూసరేమేఁ సత్ నమ్

తీసరేమేఁ గతి ముక్తి పద్, చౌథేమేఁ నిజథామ్.

మానవ జన్మలోనే మనిషి రూపంలో నున్న ప్రాణి తన బుద్ధి కుశలతతో మోక్షము పొందగలడు. కావున గురుభక్తి ద్వారా భగవంతుని (సతామ్) పొందవలెను. ఈ జన్మలో ముక్తి మార్గము దొరికిన యెడల నిజధామము (మోక్షము) పొందుటసులువగును.

గురుసమరథ్ సర్పర్ ఖడే, కహ్ కథతో హే దాస్

రిద్ సిద్ధ సేవా కరేఁ ముక్తిన ఛోడే సాధ్

యహ్దర్దే దిల్షా హై, జిస్సెకి ఉస్కోపాతే హైఁ

ఖుదా భలాకరే ఉన్కా జోదిల్ దుఖాతే హైఁ

బనయ్ సజ్జాదా రంగీకున్ గరత్ పీరే ముగాఁ గోయద్

కి సాలిక్ సేఖబర్ నబూంద్ జరహాహీ రస్మమంజిల్ హా

పై పద్యములోని గూఢార్థము నధ్యయనము చేసినచో అది ఇట్లున్నది. “నిజభక్తుడైన అభ్యాసీ తన గురువు యొక్క ఆదేశమును త్రికరణశుద్ధిగా పాటించును. అతడు తప్పు ఒప్పులుగాని, ఉచితానుచితములు గాని వేటిమీదను అతని దృష్టి పోదు. అది కేవలం గురువుయొక్క ఆదేశము. గురుపే మనిషి యొక్క ఈ అంధకారమయమైన జీవనమును సరియైన మార్గములో అంధకారము నుండి వెలుగు వైపుకు తీసుకొని పోవును. ఈశ్వరీయప్రకాశ కాంతి

పుంజము యొక్క వెలుతురులో మెల్ల మెల్లగా మనిషి తన అస్తిత్వమును మరచి దానిలో ఐక్యమయ్యే మార్గమును చూపించును. ఎప్పుడైతే మనిషి సంసారిక జీవనంలోనే భ్రమిస్తూ ఉంటాడో అప్పుడు నిజమైన గురువు సహాయము చేసి తన శిష్యుడు మార్గభ్రష్టుడు కాకుండా కాపాడతాడు. అతనిని నిజధామమునకు చేర్చుటలో సహాయపడును. మనిషి తన గురువు యొక్క ఆదేశములపై దృష్టి ఉంచి సత్యభావనతో ఆలోచించిన యెడల అతనికి తన గురువుపై అధికమైన ప్రేమ కలుగును. అచంచలమైన విశ్వాసము కలుగును. ఆధ్యాత్మికోన్నతి కల్గునన్న జ్ఞానము అవగతమగును. నిజానికి ప్రేమ అనేది ప్రదర్శించే వస్తువు కాదు. అయినప్పటికి అది ప్రకటము గాకనుండజాలదు. వెలుగు ఎన్ని తెరల వెనుక ఉన్నప్పటికి దాని కాంతి కన్పిస్తునే ఉంటుంది. పరమాత్ముని అనంత కృపచేత లభ్యమైన గురు శరణము చేత జీవనం సుందర దివ్య స్వరూపంగా పరిణమించనారంభించును. తద్వారా గత జన్మల సంస్కారము క్షీణింపనారంభమగును.

యహ్ మన్ హై ఏక్ హీ చాహేం జహాంలగాయ్

కై సేవా గురు తార్ై కై, యా తు విషమ్ కమాయ్

మానవుని మనస్సు చంచలమైనది. ఈ కారణంగా అతనికి సంయమనంలో ఉండుటకు మరియు ఆధ్యాత్మిక సాధన కొరకు వైరాగ్యము అత్యంతా వశ్యకము. వైరాగ్య సాధన మరియు ఆధ్యాత్మిక సాధన రెండు అతి కష్టము మీద వ్యక్తమగును. ప్రేమానురాగభావమే ఒక సాధనము. ఇది వైరాగ్య సిద్ధికి సహాయపడును. ఈ ప్రపంచం కర్మలకు క్షేత్రము. ఏ తీరుగ నాటితే ఆ తీరునే పంట పండుతుంది. ఏ క్షేత్రంలో ప్రేమ, అనురాగము అనే బీజములు నాటితే అక్కడ దివ్యసుందరమైన ప్రేమయొక్క పరిజ్ఞానముత్పన్నమగును. ప్రతి వస్తువుకి దాని సహజమైన గుణం ఒకటి ఉంటుంది. అదే దానికి గుర్తింపు. ప్రేమానురాగములు కూడా ఒక భావనా పరంపర. దాన్ని కేవలం వ్యవహారముల ద్వారానే గ్రహించగల్గుతాము. ఎక్కడైతే ఆధ్యాత్మికతా బీజం పడుతుందో అక్కడ భక్తియొక్క ప్రభావం ఉత్పన్నమవుతుంది. ఎక్కడైతే సంసారిక విత్తనములు పడుతాయో అక్కడ సంసారిక సుఖానందముల ప్రభావ మధికముగా నుండును.

1. ప్రేమానురాగములతో కూడిన వ్యవహారములలో బిడియము, దయ, క్రమశిక్షణ, అద్వైతము, మానమర్యాదలు అన్నీ నిక్షిప్తమై ఉంటాయి.

2. భీతియందు భయము, అహంకార త్యజింపు ఇమిడి ఉంటాయి.

3. సారములో అన్ని విధములయిన త్యాగ భావము, అర్పణాభావము మొదలైనవి నిండి ఉన్నాయి.

4. మానవత్వములో ధైర్యము, దృఢత్వము, సహనశీలత మొదలైన గుణములున్నవి. వ్యవహారములలో ఒకమనిషిలో ఈ నాల్గుగుణములు ఎంత మాత్రం ఉన్నవి ? అవి అతనిని ఎంత వరకు ప్రభావితుని చేశాయి ? అతని వ్యక్తిత్వనిర్మాణము ఏ స్థాయిలో ఉన్నది ? అనే విషయముల యొక్క అంచనావేయవచ్చును. ఈశ్వర ప్రేమ (గురు(ప్రేమ) మరియు ప్రేమ అనే శబ్దము యొక్క అన్ని విశేషణములు మనిషి యొక్క వ్యవహారములలో ఉన్నప్పుడే అతనిని నిజమైన గురుభక్తుడని చెప్పగలము.

భగవద్గీత మహా భారత కాలము నాటి గ్రంథము. కర్మ, ధర్మము, కర్తవ్యము అనే సాధనాంశములతో పాటు, భక్తి ప్రేమమార్గములో నడిపించునట్టి ఉపదేశమును శ్రీకృష్ణుడు ఉద్బోధించినాడు. భిన్న భిన్న సందర్భములలో ఈ క్రింది అభయ వాక్యములను పలికాడు.

"ఎవరు ఎవరినయితే ఆరాధిస్తారో లేదా హృదయములో ప్రతిష్ఠించుకుంటారో వారు వారినే పొందగలరు"

"ఎవరు నన్నే పూజిస్తారో లేదా భజిస్తారో లేదా నన్నే ప్రేమిస్తారోవారు నన్నే పొందుతారు"

"ఓయి మానవుడా! సర్వధర్మములను త్యజించి నన్నే శరణు పొందుము. నీకు శుభమగును.

సుపర్దంబతూ మాయయేఖేశరా

తూదానీ హిమాట్ ఓకమ్ ఓటేశారా

ఎప్పుడైతే నన్ను ( స్వయం) నీ చేతులలో పూర్తిగా అప్పగించానో అప్పుడు నా దంటూ ఏదీ లేకుండా పోయింది. ఇక నేను దేనిని గురించి చింతించాలి ? హే ప్రభూ ! ఎప్పుడైతే నా సర్వస్వము నీదయిపోయినదో, వాటిని గురించి చింతించుట కూడ నీ కర్తవ్యమే. నా సుఖ దుఃఖములు, వస్తు సమృద్ధి క్షతి అన్నీ నీవే అయినచో నేను ఏదో చింతించి దుఃఖించుట గాని, సంతోషించుటగాని అనావశ్యకమే కదా ! మన హృదయం మనది కాదని' భావించి దానిని ఖాళీగా ఉంచడానికి ప్రయత్నించవలెను. అందువల్ల ఎల్లవేళలా హృదయమందు గురుప్రేమ నిండి ఉంటుంది. అనుక్షణము హృదయము పై ఈశ్వర ప్రేమ చిహ్నమే వెలుగుతూ ఉంటుంది. ఆధ్యాత్మికతా ధ్యాస

చేత ఈ ప్రేమ ముద్ర మరింత తేజోవంతంగా ఏర్పడును. గురుప్రభావము చే హృదయం పరిపూర్ణమయినప్పుడు జ్ఞప్తియందుంచుకొనుట రెండు మాటలు ఎంతో ఆవశ్యకము.

గతి పైన మతి

మతిలోన స్మృతి

1. **<u>గతిపైన మతి</u>**: వ్యక్తి తన కాళ్ళ మీద, అనగా వేసే ప్రతి అడుగుపైన దృష్టి ఉంచవలెను. అట్లే అతని నడవడి, మరియు వేగము పైన దృష్టి ఉండవలెను. ఏలననగా వేసే ప్రతి అడుగు యొక్క గతి ఏ దిశలో పోవుచున్నది? అనే విమర్శనాదృష్టి ఉండవలెను. చూపు క్రిందికి వంగినప్పుడే అది పాదములపై నిలబడుతుంది. దృష్టి సరిగ ఉన్నప్పుడు కాళ్ళతో పాటు మిగిలిన ఇంద్రియములు కూడా నియంత్రణలోనికి వచ్చును. నేత్ర దృష్టి దేని మీద పడితే దాని ప్రభావముచే హృదయమందు సంస్కారమేర్పడుతుంది. సంస్కారమే దుఃఖమునకు కారణమగును. కావున మానవుని దృష్టి నిజమైన ఋజువర్తనము పై నే ఉండవలెను.

2. **<u>మతిలోన స్మృతి:</u>** అనుక్షణము హృదయము ప్రభువు యొక్క స్మృతిలో మునిగి పోయి ఉండవలెను. నిజానికి ప్రతి శ్వాస ప్రభువుదే అయినందున ప్రతి క్షణం ప్రభువును మరువకుండా ఉండవలెను. సంసారంలో ఉంటూ బాధ్యతలను నిర్వర్తిస్తూ, మనస్సు నుండి వేరుగ ఉంటూ, అనుక్షణము ప్రభువుయొక్క భక్తి ప్రేమలలో దేహము, మనస్సు మరియు ఆత్మతో సహా మునిగియుండుట యదార్థమయిన అభ్యాసము కాగలదు. సంసారమందలి విభిన్న సంబంధములు, ధనము, సంపద, ప్రతిష్ట మొదలైనవి అన్నియు ప్రాపంచికములు. సంసారిక ప్రేమ, వ్యవహారములయందు ఈశ్వర ప్రేమ (గురుప్రేమ) బలహీనంగా ఉంటుంది. ఎందుకనగా సంసారిక వాతావరణము ఆధ్యాత్మిక వాతావరణముతో కన్న ఎక్కువ ప్రభావము కలిగియుండును. కాని మానవుడు గురువు యొక్క శరణము పొందినచో అతనికి తన పరలోకమును బాగు పరుచుటకు ఆధ్యాత్మిక వాతావరణముతో అధిక ప్రభావశాలి కావలెను. క్రమక్రమంగా సంసారిక విషయ సంబంధములు దూరంగా వెళ్ళిపోవలెను. ఈశ్వరుని చేరుపైన సుఖదుఃఖములు, మానమర్యాదలు, సమస్త అనుభూతులు సమాప్తమయిపోతాయి. సంసారిక విషయ సంబంధములపై ప్రేమ తగ్గిపోయి ఈశ్వరుని వైపుకి పెరుగుతూ పోతూ ఉంటుంది. ఇదే ఆధ్యాత్మికత. స్వయంగానే సంసారిక వ్యవహారములలో రుచి చప్పబడి పోతుంది. జీవునిపై ఈశ్వర

ప్రేమ ముద్ర గాఢంగా పడుతుంది. కావున నిశ్చలప్రేమ, సేవానిరతి, అర్పణాభావం, త్యాగశీలత మొదలైన గుణములను సంక్రమించుకొని ఆధ్యాత్మిక మార్గములో పయనించవలెను. ఇదే ఈ మార్గమందలి విజయసాధనకు కీలకమైన విధానము.

కిసీకా హోకే తుమ్హాహనా

యకిసీకో అపనాకర్ లేనా

ఈశ్వరుడు శ్రద్ధా ప్రేమ పిపాసి. భక్తులు సదా వారి ప్రభువు (గురువు) పైనే విశ్వాసముంచుతారు. వారు తమ విశ్వాసమును ఎన్నడూ కోల్పోరు. వారికి తమ గురువుయందు ఎటువంటి లోపము గాని వెల్తిగాని కనిపించదు. ఎవరైన ఒక జీవిని తన ప్రాణంతో సమానంగా ప్రేమిస్తే వారికి ఆజీవిలోని ఎటువంటి లోపం దృష్టికి రాదు. ఇది కటిక సత్యం. ఈ సత్యం ఈశ్వర (గురు) ప్రేమకు వర్తించును. ఇదియే ఆదర్శ ప్రేమ. నిజమైన ప్రేమికుడు, భక్తుడు గురువుతో లేకుండా జీవించ లేడు. శంకలు మానవుని తప్పుడు దోవలోనికి తీసుకపోతాయి. వీటికి పొరపాటున కూడా హృదయమందు స్థానమీయరాదు.

ఈ మానవుడు మంచి చెడులతో కూడిన తోలుబొమ్మ. కాని అతడే గొప్పవాడు. ఈశ్వరునికి సమీపంలో ఉంటాడు. తన లోపములను ఒప్పుకొని పశ్చాత్తాపము చెందినచో ఈశ్వరుడు, గురువు ఇద్దరూ క్షమిస్తారు. రాత్రి నిదురపోయే ముందు తన గురువును గాని ఈశ్వరుని గాని ధ్యానించియే పరుండవలెను. దీనివలన రాత్రి అంతయు హృదయ మస్తిష్కములయందు వారి ఛాయయే ఏర్పడి ఉంటుంది. తన గురువు యందు విశ్వాసముంచు అభ్యాసీలకు ధ్యానమాచరించుటలో ఎటువంటి కష్టమూ ఉండదు. ఏలననగా వారందరు గురువునభ్యసించినవారే. నిజమైన అభ్యాసీ తన ప్రభు ధ్యానము చేసి ఆధ్యాత్మికోన్నతి యొక్క చరమసీమను కాంక్షిస్తూ ఉంటాడు. ఈ కారణంగా అభ్యాసీ తనగురు ధ్యానము చేస్తూ నిరంతర స్మరణలోనే ఉంటూ, గురువును తన హృదయంనందే నిలుపుకుంటాడు. “నేను ఏ స్థితిలో ఉన్నాను ? నా మనస్సు యొక్క కళ్ళెం సడలించలేదు కదా !" అన్న విచారములతో ఉండగా దీని పరీక్షాసమయం కొంతకాలానికి ఆసన్నమవుతుంది. అప్పుడు తన వ్యవహారములు, నిత్యకృత్యముల ద్వారా తనలో ఎంతవరకు పరివర్తన కలిగింది తెలుసుకోగల్గుతాడు.

ఆధ్యాత్మిక ప్రగతికి సాధనయే మహోన్నతమైన అంగము. కాని మానవుడు సంసారిక చిక్కులలో మోసపోయి, నియమితమైన సత్సంగము గాని, నిత్యసాధనగాని చేయలేకపోతాడు. అటువంటి స్థితి కల్గినప్పుడు సాధకుడు ఈశ్వరు (గురువు) ని సాక్షిగా భావించి తన సమస్యలను వారి సమక్షమందుంచి ప్రాయశ్చిత్తము చేసుకొనవలెను. దాని ఫలపరిణామము కొరకు ఈశ్వరునిపై భారము వేయవలెను. మనోవృత్తి యందు అనుకూలమైన మార్పు కనిపించేటంతవరకు సాధన సడలించరాదు. లేకున్నచో మనస్సు సంసారిక వాసనలలో చిక్కుకొని పోవును.

గురుబేచారా క్యాకరే, జో హృదయ్ భయాకఠోర్

నౌసే జాపానీ చఢాతోభీ బూఢీనకోర్

సద్గురు, సత్నామ్, సత్సంగం ఈ మూడింటి స్థానము కేవలం సాధనలోనే ఉన్నది.

ఈ మూడింటి సాధన ప్రేమతోనే పరిపూర్ణము కాగలదు.

సత్సంగము కొరకు కనీసం కొద్దిమందైన తక్కువలో తక్కువగసత్సంగీల యొక్క ఆవశ్యకత ఉన్నది. ఎక్కువమంది అయితే ఫరవాలేదు. సత్యనామము అనగ ఈశ్వరుడు లేదా గురువు యొక్క పేరు ఒక్కసారిగా స్మరించుట సత్సంగము కాగలదు.

యహ్ మన్ హై ఏక్, చాహేః జహాఃలగాయ్

కై భక్తి కర్ తారకర్ కైతూ విషయ్ కమాయ్.

ఆధ్యాత్మికోన్నతి కొరకు వినమ్రమైన భావముతో ఈశ్వరుని ప్రార్థించుట అత్యంత మహత్వపూర్ణము. ప్రేమ పరిపూరిత హృదయంతో ఈవిధంగా ప్రార్థించవలెను.

“హే ప్రభూ నీ సహాయముతోనే నీప్రాప్తి సంభవము కాగలదు. నేను మీ నుండి పూర్తి సహాయము నాశించుచున్నాను"

ఆధ్యాత్మికతలో హృదయము యొక్క స్వచ్ఛత అన్నిటికంటె విశేషమయినది. ఏలననగా హృదయ పాత్రను శూన్యము చేసియే అభ్యాసీ తన గురువు ( ప్రభువు ద్వారా లభించిన ప్రాణాహుతి శక్తితో ఆ పాత్రను నింపుకొనును. ఈ విధంగా హృదయ నిర్మలత్వముతో ప్రభు (ఈశ్వర) ప్రేమ నిండిపోవును. తద్వారా ఆధ్యాత్మిక ప్రగతి శీఘ్రముగా జరుగును. హృదయం ఈశ్వరీయ

ప్రకాశంతో నిండిపోతుంది. దానితో ఆధ్యాత్మికోన్నతి శీఘ్రముగా జరుగును. మరియు అజ్ఞానము తొలగిపోవును. సూర్యోదయంతో అంధకారము మాయమై నాల్గుదిశల దివ్యమైన ప్రకాశమే కానవచ్చినట్లు ఈశ్వరీయ ప్రకాశం అజ్ఞానమనే అంధకారమును నశింపచేసి జ్ఞాన ప్రకాశమును వ్యాపింపజేయును.

“జైసే కాగ్ జహాత్ పర్, సూరే ఔర్ నచోర్'

ఈ సంసారం ద్వంద్వావస్థలతో ఆడే ఆటలాంటిది. ఈ ఆటలో ఆ రెండు అవస్థల యొక్క ప్రభావముంటుంది. దీనివలన దుఃఖము, చింత, అశాంతి రూపధారణ చేసుకుంటాయి. ద్వంద్వయుక్తమైన ఈ సంసారం కలతలతో కూడిన సముద్రము వంటిది. ఇందులోని అలల ఆటూపోటూలాంటి ఎదురు దెబ్బలు తగులుతూ ఉంటాయి. ఈ సముద్రంలో మునిగిపోతున్న సాధకుడు ప్రభుప్రేమ అనే చుక్కాని పట్టుకొని నిజధామము అనే లక్ష్యాన్ని చేరుకుంటాడు. ఈ అలలు నిరంతరం ఉత్తుంగమవుతునే ఉంటాయి. వీటివలన జీవులందరు ప్రభావితమవుతునే ఉంటారు. కాని గురువు పరమదయా సముద్రుడు. వారి అనుగ్రహముచే ఆ అలల యొక్క ఎదురు దెబ్బలను సహించగలిగే శక్తి వస్తుంది. హృదయము పరమాత్ముని స్మృతిలో అధికముగా మునగనిచో అభ్యాసీకి శాంతి ఉండదు. అట్లు మునిగినచో అతుడు పరమాత్ముని వైపు ఒక అడుగు ముందుకు వెళ్ళాడని గ్రహించవలెను. కొద్దిసేపైనా మనిషి హృదయం ప్రభువు ప్రేమకై తపించినపుడు అతనికి తక్షణమే పరమాత్మయొక్క అనుగ్రహము లభిస్తుంది. ఎవరి హృదయమందు ప్రేమ విశ్వాసముల వెలుగునిండి ఉంటుందో ఈశ్వరుడు అట్టి హృదయమందలి భావములను గుర్తించును. యధార్థానికి హృదయము ఒక మాంసపిండమే కదా ! అది చేడిపోయినచో హృదయమందలి ఆలోచనలు కూడా మారిపోగలవు. అట్లే హృదయము కుదుట పడినచో శరీరము, మనస్సులోని ఆలోచనలన్నియు కుదుటపడును. మనహృదయములో ప్రభువుపైన విశ్వాసము, ఈశ్వరప్రేమ పవిత్రమైన వెలుగుతో సదా స్వచ్ఛంగా ఉండాలంటే మనం ఎప్పుడూ జాగరూకతతో ఉండవలెను. మాయా మోహముల చక్రభ్రమణములో బిగించి గొప్ప జ్ఞానులను సైతం మార్గభ్రష్ఠులను చేయగలిగేది మాయ. భక్తి ప్రేమలే మార్గముగ కల్గిన బ్రహ్మవిద్య మన హృదయము యొక్క సుందరమైన రూపం. హృదయము యొక్క పరమధర్మమయిన ఈశ్వర ప్రకాశమును సంపాదించి తనేకాకుండా ఇతరులను కూడా భవసాగరములో మునిగిపోకుండా రక్షించుటకు ప్రయత్నించవలెను. ఈ సంసార భవసాగరమునకు హృదయమే

సేతువు. హృదయము నుండియే ఈశ్వర సాన్నిధ్యమునకు సుగమ్యమమైన మార్గము ఏర్పడును. దీని నుంచి ఇరుపైపులకు దారులు వెడలుచున్నవి. ఒకవేళ ప్రాపంచికంగా ఆలోచించి ప్రాపంచిక ధర్మాలనే నిర్వర్తించిన, వాటికే వశీభూతమౌతాము. సంసార భవసాగరము యొక్క ఆవలి ఒడ్డు చేరుకొన్నచో ఈశ్వర ధ్యానమందు లీనమై ఆధ్యాత్మికతను సంపాదించుకొనగలము. సంసార సాగరమందు దుఃఖముల కల్పనచే గృహమందే ఉండిపోతాము. కాని అటు చేరుకున్నపుడు పరమశాంతి, పరమసుఖము మరియు సదాముక్తి అవస్థలోనికి చేరగలము. హృదయరూపసేతువు సహాయముతో భవసాగరము దాటగలము. ధృఢమైన విచారశక్తి సహాయముతో మనిషి త్వరగా తన జీవిత లక్ష్యమయిన నిజధామములోనికి ప్రవేశించగలడు. ఈ లక్ష్యసాధనయే మానవునియొక్క పరమధర్మము మరియు కర్తవ్యము.

ఈ సంసారమందు మనిషి సమస్యలలోను, ద్వంద్వావస్థలలో ను చిక్కుకొని ఉంటాడు. రోజు రోజుకీ అది పెరుగుతూ ఉంటుంది. అందువలన మన కర్తవ్యములను నిర్వహించుచు శాంతి మరియు ధ్యానమందు హృదయమును లగ్నము చేయవలెను. ఇటువంటి గ్రహింపు, విచక్షణా జ్ఞానము ఈశ్వరానుగ్రహము వలన కలుగును. సత్యము, శుద్ధము అయినట్టి విచారములు మన బాహ్యాంతర సాధనలను సత్ప్రయోగము చేయుటచే గల్గును. ఈశ్వరానుగ్రహముచే ఇట్టి స్థితి కల్గినప్పుడు సంసారిక సంకటములు, దుఃఖబాధలు, అశాంతి మొదలైనవి సన్మార్గములో పోవు సాధకుని చలింపజాలవు. కాని సంసార ప్రభావానికి లోనైన మానవులను ఆకష్టాలు సంకటములు, శాంతి ప్రభావితుణ్ణి చేయగలవు. ఇటువంటి నిశ్చలమైన అవస్థ శాంతికి ప్రతీక. సరియైన ధ్యానముచే ఎటువంటి వ్యాకులము లేకుండా ఈ అవస్థను పొందగలము. సత్సంగము ఎంత ఎక్కువగ జరిగితే అంత మంచిది. సత్సంగము వలన పొందునట్టి శాంతి, ఆనందములతో కూడినట్టి అవస్థను అనుభవముగాను ఈశ్వరానుగ్రహముగాను గుర్తించవలెను.

పరమేశ్వరైక్యమార్గము మానవుడు ఊహించినంత సరళమైనది కాదు. ఈ మార్గమందు పలు విధములైన బాధలు కల్గుతాయి. కాని ప్రభువుపై నిజమైన ప్రేమ, శ్రద్ధ విశ్వాసముల బలముచేత సుఖ దుఃఖములు, శాంత్యశాంతులు మొదలైన ద్వంద్వావస్థలన్నింటిని ప్రభువుయొక్క వర ప్రసాదముగా భావించి భరించవలెను. ఇట్లు చేయుటచే తరుణము వచ్చినప్పుడు మనిషిపై ప్రభు కృప ధారపాతమగును. ప్రభువు పై ప్రేమానురాగములు, సంవేదన శీలముతో కూడిన ధ్యానము మనిషిని ప్రభువు యొక్క అమూల్యనిధి అయినటువంటి ప్రేమ ప్రసాదముతో పరిపూర్ణము

గావించును. యదార్థ ప్రగతి యొక్క రహస్యము ప్రభువుపట్ల మనకు గల ప్రేమానురాగములనే సునిశితమైన మడతలలో దాగి ఉన్నది మోహాగ్నిలో దగ్ధమైన భగ్న హృదయము తిరిగి ప్రేమామృతము చేత వర్ధిల్లినట్టి దశ, అన్నితపస్సులకంటే మించిన ప్రభావము కలిగియున్నది. ఇటువంటి దశను ప్రభువు తన నిజమైన ప్రేమికునకు, నిజమయిన సేవానిరతి, మరియు పవిత్రమైన విచారములను పొందుటకొరకు ప్రసాదించును.

స్వామి సేవక్ ఏక్ మతి, జోమతి సేమతి మిల్ జాయ్

ప్రేమసహిత్ సేవా ఉరే గగన్ సగన్ లేజాయ్

నిజమైన ఈశ్వర ప్రేమికుని మార్గములో దుఃఖములు, బాధలు, విపత్తులు, అవమానములు, తిరస్కారములు మొదలైనవి తటస్థించును. వీటివలన వ్యాకులము చెందిన పని జరగదు. ప్రభువు ఎవరో ఒక సజ్జనుని తన యంత్రముగ తయారు చేసుకొని అతని యొక్క సహాయముచే నిజమైన ప్రేమికుని యొక్క మార్గమందలి ముళ్ళను తొలగింపచేస్తారు. కొందరు వ్యక్తులకు ఇటువంటి పనులు చేయుటలో ఆనందము కల్గును. ఈ విధమైన ఈశ్వర కార్యములు చేయుటలో వారి జీవనము యొక్క సహజ సుందర స్వరూపదర్శన భాగ్యము కల్గును. గౌతమబుద్ధుడు ఇలా అన్నారు ఒక వస్తువుపై ఆదరమర్యాదలు, గొప్ప మాన్యత ఉన్నప్పుడు దానిపై హృదయములో ప్రేమభాపం కలుగును. ఇట్టి ప్రేమభరిత హృదయమందు లోటు ఉండనే ఉండదు. ఏలనన నిజమైన ప్రేమికులు స్వయంగా తమ ప్రభువు యొక్క అధీనమందుంటూ ప్రభువు పట్ల ఆత్మసమర్పణా భావంతో ఉంటారు. ఈ సమర్పణ యందు ఒకపేళ ఏదేని అభావమున్నచో అక్కడ ఏవో తప్పులుగాని లోట్లు గాని ఉండి ఉంటాయి. ఏలననగా ఎక్కడైతే ఒక అవసరం దాగి ఉంటుందో అక్కడ ప్రేమ, భయము, అన్నీ కూడా దెబ్బతింటాయి. (మోసపోతాయి). అనగా రెండు విషయములను సమంగ తూచడం అసంభవము. నిజము ఎప్పుడూ దాగదు. ఎదో ఒక రోజు ప్రకటమవుతుంది. అందుచే ప్రభువుపై నిజమైన ప్రేమ ఉంచియే మనము జీవనము యొక్క వాస్తవికతను తెలుసుకొనగలము. తద్వారా ధ్యేయమును పొందగలము.

ఈశ్వర ప్రాప్తి యొక్క మార్గము నిజమైన ప్రేమ విశ్వాసముల యొక్క పథము. ప్రభువు యొక్క శరణమును పొందు ప్రేమాధారము పట్టుకొనుట లోనే మానవ కళ్యాణమున్నది. కబీర్స్ ఇలా అన్నారు.

“సట్ సే భలే హై౹ మూఢమత్, జీస్టే నవ్యాపీ జగత్ గత్

నీచ్ - నీచసట్తరయే, సంత్ చరణ్ లవలీన్

జాత్ మాన్ అభిమాన్ సే బూడేసకల్ కులీన్ ’”

”ప్రభువు యొక్క ప్రేమబిందువు హృదయంపై ఒక్కటి పడినప్పటికీ, ఈ ప్రపంచంలోని ఏ వస్తువు లేదా ఏ భావన దానిని హృదయము నుండి బయటకు తీయజాలదు. ఇది కటిక సత్యము. నిజానికి సత్యము అంటేనే ఈశ్వరుని అన్వేషణ మరియు సత్యప్రాప్తి యొక్క సూటియైన మార్గము. అదియే ఆదర్శప్రేమ మరియు భక్తి. ఎక్కడైతే ప్రేమ భక్తి యొక్క భావన బలవత్తరముగా ఉంటుదో అక్కడ సంసారములో విఫలము ఎదురైనప్పటికీ హృదయమందలి ఈశ్వర ప్రేమ ఆత్మకు సుఖమునిచ్చును. సంపూర్ణ విశ్వాసము, శ్రద్ధతో పాటు పవిత్రమైన భావనతో కార్యమునారంభించిన యెడల ప్రభువు తప్పక తన అనుగ్రహం కురిపించును. ప్రేమయే ఆత్మోన్నతికి జీవన సాఫల్యమునకు నిచ్చెన వంటిది. ప్రేమ ఉన్నచోట దుఃఖము కూడా ఉంటుంది. కానీ దుఃఖము కూడా సుఖము వలె అనిపిస్తుంది.

ఈశ్వర ప్రేమ ఎంత గాఢంగా ఉంటే వారి అనుగ్రహం అంత ఘనంగా కురుస్తుంది. దుఃఖముగానీ సుఖము గానీ ఏదితటస్థించినప్పటికీ ఈశ్వరునికి ధన్యవాదములు అర్పించవలెను. ఏలననగా సర్వకార్యములు ఈశ్వరకృపాధిక్యతతో కూడిన కర్మద్వారానే జరుగుచున్నది. జీవనము అనే గీటురాయిపై వన్నెను పరిశీలించినపుడు ఈశ్వరుడు అందరినీ ప్రేమిస్తున్నాడని, అందరి యొక్క శ్రేయోభిలాషి అని అర్థమవుతున్నది. ప్రేమ, నిరంతర స్మరణ మరియు సమర్పణా భావము ద్వారా మనం ఆ శుభకారకుని ప్రాప్తము చేసుకోగలము. సాత్విక విచారము, పవిత్ర విచారము, సంత్ విచారము ఈ మూడునూ జీవన సాఫల్యమునకు కీలకమైనవి.

దర్దే దిల్ తూహీ బతారాజే హకీ కత్ క్యా హై

పరదయే గైబ్మ౹ అహవాల్ ఛుపారఖే హై

మన సద్గురు రూపాన్ని ఈశ్వరాంశగా భావించి ప్రేమానురాగములతో మన ఆలోచన ఉంచుకొని ఆలోచనా యొక్క సహాయముతో హృదయమును ప్రభువు యొక్క భావనలో లగ్నము చేసి అందులోనే మునిగిపోయినచో మనిషికి ఒకనాటికి తన వ్యక్తిత్వం ఏమిటో తాను ఎవరో

మరిచిపోవునట్టి స్థితి కలుగును. అతడు ప్రతి క్షణము ప్రతిచోట ప్రభుజ్యోతిని చూడగలడు. చివరికి అతని హృదయమందు తన ప్రభువు తప్ప ఇంకెవరినీ పొందనటువంటి స్థితి కలుగును. కానీ మన్మత్ అయిన అభ్యాసీ మనస్సు యొక్క ధోరణిలోనే భ్రమించుచూ ఎన్నంటికినీ పైకి రాలేడు సరికదా ! ఎప్పుడైననూ క్రిందపడి పోగలడు. కానీ ఒక నిజమైన అభ్యాసీకి పరమాత్మపై నుండి ధ్యానమును తప్పించుటకు అవకాశమే ఉండదు. ఈ విధంగా ఆధ్యాత్మికోన్నతి పథంలో ఘటించు అవాంతరములను నిజమైన అభ్యాసీ సులభంగా దాటగలడు. అతని జీవనం క్రమశిక్షణలో శిఖరాగ్రమైనది. పవిత్రమైనది. ఇతర సామాన్య సంసారిక ప్రజలకు వారి హృదయము, శరీరము పైనే అపేక్ష ఉంటుంది.

తెలిసో తెలియకో మనలో ఏదైనా లోటు ఏర్పడినప్పుడు ప్రేమ పశ్చాత్తాపముతో ప్రార్థన చేసి ప్రభువు నుండి క్షమాపణ కోరుకొనవలయును. ప్రభవు భక్తి, శ్రద్ధ, కరుణ, ప్రేమల పిపాసి. ఒక క్షణములో భక్తి కరుణప్రేమతో కూడిన కన్నీళ్ళు ప్రభు హృదయమున ప్రభావితం చేయును.

సంసారిక ఆడంబరములు వదిలిపెట్టి మన అస్తిత్వం మరచిపోయి ప్రభువు (గురువు) శరణములో మనలను మనమే అర్పించుకొనుట ఎంతో ఆవశ్యకం. ఆధునిక విజ్ఞానయుగంలో మానవ జీవనం యొక్క వాస్తవిక ధ్యేయం ఇదే. హృదయమందు ప్రభు ప్రేమ అనేడి దీపం వెలిగించి ప్రేమ అనురాగము, నిష్ఠ, శ్రద్ధలు హృదయమందు నిండినచో భక్తిభావన ప్రారంభమగును. తద్వారా జ్ఞానోదయం కలుగును. ఇది మానవజీవనం యొక్క అమూల్యనిధి. ఏదైనా ఒక వస్తువు యొక్క జ్ఞానమును పొందుటచే మనిషిలో ఒక మంచి స్థితి ఏర్పడును. జ్ఞానమే మనిషికి సుఖదుఃఖముల యొక్క అనుభూతిని కలిగించును. ఈశ్వర సంబంధమైన జ్ఞానం పొందుటచే ఆనందము, సుఖము విస్తృతమగును. అట్టి జ్ఞానమునకు కరువైన వానికి దుఃఖములే కలుగుచుండును. అతడు అజ్ఞానంలోనే మునిగిపోవును.

ఈ ప్రపంచం భ్రమ మరియు వ్యాకులత ఈ రెంటి యొక్క మరోరూపం. సంసార భోగములలో జ్ఞాని ఎల్లప్పుడూ సుఖము యొక్క భావనతోనే యుండును. అజ్ఞాని తన విచారములతో దుఃఖములను కొండలవలె భావించును. జ్ఞానియొక్క విచారములలో ఈశ్వరుడు (ప్రభువు) సదా వెంట ఉంటాడు. ఈ కారణంగా కఠినాతి కఠినమైన సమస్యలకు సయితం సమాధానం దొరుకుతుంది. అజ్ఞాని తనకు తానే ఒంటరిగా తన ఖర్మయని భావించి అనుభవించును.

అయినప్పటికినీ అతని కష్టములకు అంతు కానరాదు. ఈ సంసారములో ఈశ్వరునిపై కృతజ్ఞతా భావమునుంచి నిజాయితీగా పవిత్ర ఆలోచనలతో జీవితం గడపవలెను. అట్లే ఇతరుల వారసత్వమును గానీ లేదా వారి పవిత్ర ఆలోచనలను గానీ నిర్లక్ష్యం చేయరాదు. అట్లే ఈశ్వరునిపై నిశ్చలమైన శ్రద్ధ విశ్వాసముంచవలెను. ప్రభు ప్రేరణచేతనే పనులు జరుగుతాయి. కానీ ఉచితానుచితముల యొక్క విచక్షణా జ్ఞానం కలిగి యోగ్యమైన కార్యములను ఈశ్వర సహాయముతో చేయవలెను. తద్వారా ఇంటిలో సమృద్ధి పెరుగును. కానీ భోగనిమిత్తంగా ఏదైనా నష్టము జరిగినచో దాని యందు కూడా ఈశ్వరానుగ్రహం ఏదో ఒక రూపంలో దాగి ఉంటుంది. మనిషికి స్వచ్ఛము, పవిత్రము అయిన భావముల కారణంగా దైవికంగా మరో రూపంలో లాభం కలిసి వచ్చును. మనిషికి ఈశ్వరునిపై విశ్వాసము ఏవిధంగా పెరుగును ? పరికించి చూసిన, ప్రభుప్రేమ మరియు భక్తియే అన్నింటినీ మించిన లాభదాయకం.

బందావో క్యాజో తాలిసే మైలానహో సకా

కతరావో క్యాజో మా ఇలే దరియాన హోసకా

ప్రభు ప్రేరణయే నిజభక్తుని యందు ప్రేమగా పరిణమించును. ఆ ప్రేరణ చేత కలిగిన భక్తి ప్రేమలు హృదయాంతరాళమందు దాగిన సంస్కారములను ఫలింపజేయును. తద్వారా మనిషిలో ఈశ్వరప్రాప్తి యొక్క ప్రబలమైన వాంఛ జనించును. ఈశ్వర ప్రేమ, భక్తి లభ్యం కానిచో శాంతిని పొందజాలడు ప్రేమికుడైన భక్తుని ఎలా గుర్తించాలి ? అన్న సమస్య కఠినమైనది. ఈశ్వర ప్రేమాశ్రువులు జారిపడినప్పుడు ఈశ్వర హృదయమందు తన భక్తుని పై ప్రేమచే వ్యాకులము కలుగును. గొప్ప గొప్ప హఠయోగులు, మహాతపస్వులు, జ్ఞానులు ప్రభువు యొక్క దృష్టికి రాలేరు. వారి సాధనా ప్రయత్నములు ప్రభు కటాక్షమును కనీసం ఒక్క క్షణం కోసమైన తమ వైపుకి తిప్పుకొనలేక పోయినవి. దీనికి ఒకే ఒక్క కారణం. ప్రభువు కేవలం దీనులను మరియు ప్రయత్నశీలురైన భక్తుల హృదయములు తన ప్రేమలో నిమగ్నమై యుండగా వారిని ప్రభావితులను చేయును.

అట్టి జీవులను ఈశ్వరుడు ప్రేమిస్తాడు. ప్రభు కృపా కటాక్షం కలగిననాడు జీవుని యొక్క స్వరూపం, హృదయ సర్వస్వం ప్రభువుకే చెందును.

వో మరతబా హీ ఔర్ హే ఫహమీయ్ కే పరే

హమ్ జీస్కో పూజతే హై॰ వహ్ అల్లాహ్ హీ ఔర్ హే

సత్సంగము అనగా సత్యముతో సంగమము. అనగా ఈశ్వరునియొక్క సంగమము అక్కడ ఈశ్వరునిలో లీనమై, వారి యొక్క ప్రసంగము జరుగును. అట్లే ప్రతి జీవి తన అస్తిత్వమును మరచి ఆ ప్రసంగమందే లగ్నమైపోవును. అదే సత్సంగము నిజానికి అచ్చట సాధన యొక్క పవిత్ర ఆలోచనల ఫల స్వరూప జీవనము, హృదయం మరియు ఆత్మతో సహా ఈశ్వరునిపే అయి ఉంటాయి. ఉన్నదేదో అంతరంగమందే ఉన్నది దానిని మనలోనే వెదకుకోవాలి. ఎక్కడైతే ప్రభు ప్రేమభావన అనే మత్తులో నిరంతరమూ ఆనందము, శాంతిని అంతర్గతముననే అనుభవించుచూ ఉంటామో అక్కడ వాస్తవికత రూపంలో ఎటువంటి మహత్తుగానీ ఆకర్షణ గానీ ఉండదు.

మన్మేరా పంఛీ హూఆ ఉడకర్ చాలా ఆకాశ్

స్వర్గలోక్ ఖాళీ పడా సాహబ్ సంతోపాస్.

## ధ్యేయము

ధ్యానము హృదయము పైనే చేయవలెను. అన్యులు, అయోగ్యులు అయినట్టి జనులతో చేసిన సహవాసము యొక్క వాసనా ప్రభావమునుండి హృదయమును స్వచ్ఛముగ ఉంచుకొనవలెను. ఈశ్వరీయ ప్రకాశము తప్ప ఏ ఇతర విధమైన ధ్యానము చేయరాదు. ధ్యానములో ఏకాగ్రతతో పాటు హృదయమును సావధానముగా ఉంచుటకు ధృఢమైన సంకల్పము చేయవలెను. బ్రహ్మలీనమైన యోగి మహాత్ముడైనట్టి ప్రభువుతో పరిచయము, సంబంధము పెంచుకొనవలెను. అట్టి మహాత్మునికి నీ అంతట నీవే అర్పణ చేసుకొని అందులోనే లీనమై పొమ్ము. లేదా అందులో లయమగుటకు ప్రయత్నము చేయుము. ఆధ్యాత్మికతా సాధనలోనీ యొక్క అస్తిత్వమును స్వయముగ నీవే తుడిచివేయుము. సాధనయే అన్నింటికంటే దగ్గర మార్గము. అదియే వాస్తవికతాపథము చేరుటకు సత్యపథము.

తమ గురుదేవులపై విశ్వాసమున్న అభ్యాసీల సాధన కొరకు కొన్ని విశేషమైన నియమములు వ్రాయబడుతున్నవి.

ఈ సంస్థలోని అభ్యాసీలందరికి ప్రభువు (గురువు) పైన పూర్తి విశ్వాసముండవలెను. సహజంగా మనిషి తనకవసరమైన వాటిని కోరుకుంటాడు. అవి దొరకని పక్షమున నిరాశ చెంది దిగులుపడతాడు. స్నేహితులు గాని బంధువులు గాని ఎవ్వరిమీదను ఆశలు పెట్టుకోరాదు. ఎవ్వరినీ పూర్తిగా నమ్మరాదు. ఎవ్వరైనా సహాయము చేసినచో దాని కొరకు భగవంతునికి ధన్యవాదములర్పించవలెను. ఎందుకనగా ఈశ్వరుని నుండియే ఆ వ్యక్తియొక్క మనస్సులో ఈ సహాయము చేయునిమిత్తము ప్రేరణ జనించినది. సహాయము చేసినట్టి వ్యక్తికి కృతజ్ఞతా భావమును వ్యక్తము చేయవలెను. ఎందుకనగా అతుడు ఈశ్వరాజ్ఞను స్వీకరించి పాటించాడు.

మనకంటె పెద్దవారి యెడల ఆదరణ మరియు నమ్రతతో వ్యవహ రించవలెను. మనకంటె చిన్నవారి యెడల ప్రేమతో వ్యవహరించవలెను. మన శక్త్యనుసారము వారి అవసరములను తీర్చుటకు బ్రౌన్ సుగర్ వంటి ప్రయత్నించవలెను. వారి యొక్క అపరాధములను గణింపక క్షమించవలెను. సమవయస్కులయిన వారితో ప్రేమ, సానుభూతితో ఉచిత రీతిని వ్యవహరించవలెను. ఎవ్వరైన అకారణముగా విరోధముగాని లేదా మన యెడల అనుచితమైన భావము ఏర్పరచుకొన్నచో అట్టి వారితో దూరముగా యుండుటకు ప్రయత్నము చేయవలెను. అవసరమైనపుడు ఎవ్వరికైనను సహాయము చేయవలెను. అసహ్యించుకొనుట గాని, హాని కలిగించుటకు గాని, ప్రతీ కారము తీర్చుకొనుటకై గాని ప్రయత్నములు చేయరాదు.

ఇతరుల అవగుణములను గురించి నలుగురి ఎదుట ప్రస్తావించరాదు. యాదృచ్ఛికముగా ఎవ్వరి రహస్యములు గాని తెలిసినచో ఆ వ్యక్తి యొక్క అనుమతి లేనిదే ఎవ్వరితోను చెప్పరాదు.

మన అపరాధములను తక్షణమే ఒప్పుకొనుటలో మన పెద్దరికమున్నది. అట్లుగాక దాని నుండి తప్పించుకొను ప్రయత్నములో అవమానము సంభవించవచ్చును. ఇతరుల దుర్గుణములను మన దృష్టికి రానీయరాదు. పరుల దుర్గుణములను చూచి మనము గుణ పాఠములను నేర్చుకొనవలెను. మన నాల్కతో ఇతరుల చెడ్డగుణములను వచించరాదు. అదే చెడ్డ గుణము మన వలన ఎదుటివారికెవరికైన జరగవచ్చును. ఏదో ఒక లోపమునుద్దేశించి, విచారణ చేయకుండ ఎవరిని దోషిగా నిందారోపణ చేయరాదు. మన మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు మొదలైన వారు చేసిన తప్పులను గాని, చెడ్డ పనిని గాని సమర్థించరాదు. అట్లు సమర్థించినచో వారికి తిరిగి తప్పులు చేయుటకు ప్రోత్సాహము దొరికినట్లగును. వారికి

ఉచితానుచిత్రముల యొక్క జ్ఞానమును కల్పించుటకు తగిన ప్రయత్నము చేయవలెను. అయినప్పటికి వారు తమ తప్పును ఒప్పుకొనుటకు సిద్ధము కానిచో వారి నుండి విడిపోవలెను. ఎవ్వరినీ నిరాదరణ చేయరాదు. చెడ్డ నడత నడచుట, అనుచితమైన వ్యవహారములు చేయుట వలన, అవమానము, చెడు సంభవించును. అసత్యపు వాగ్దానములు చేయరాదు. అట్లు చేసినచో నిరాదరణ కల్గును. మెప్పుల నాశించి గాని, గొప్పతనము ప్రదర్శించుకొనుటకు గాని అప్పులు చేయుట ఎంతో అనుచితమైన కార్యము. ఋణావశ్యకతలోని సున్నితత్వమును గ్రహించి గాని ఋణము తీసుకోరాదు. సాధ్యమయినంతవరకు ఇతర ఖర్చులను ఆపుకొని ధనము పోగు చేసి ఋణమును అతి త్వరలో తీర్చవలెను.

గత్యంతరము లేని పరిస్థితిలో ఋణము తీసుకొనిన యెడల ఈశ్వరుడు అతనికి సహాయము చేయును, మరియు అతను శీఘ్రముగ ఋణవిముక్తుడగుటకు గాను తగిన పరిస్థితులను కల్పించును. ఋణము తీసుకున్న తర్వాత ఇచ్చిన వారి నుండి ముఖముచాటు వేయరాదు. ఇది అనుచితమైన కార్యము. అట్లు చేసినచో వ్యక్తి యొక్క శీలము పై శంక ఏర్పడును. మనము చేయలేనటువంటి పనులను మాత్రమే నౌకరు చేత చేయించుకొనవలెను. భోగ విలాసము కొరకు నౌకరును ఉంచుకోరాదు. కూలివానికి, నౌకర్లకు ఈయవలసిన కూలి డబ్బును గడువులోపుగనే ఇవ్వవలెను. దానిని పొడిగించుట శ్రేయస్కరము కాదు.మన పిల్లలకు ఉచితానుచితముల యొక్క జ్ఞాన బోధ చేయవలెను. మరియు మన జీవనమందు గురువు యొక్క మహత్తు గురించి బోధించవలెను. గురువు పై గల ప్రేమ, శ్రద్ధ, విశ్వాసము, భక్తి మొదలయిన సద్గుణములను పిల్లలకు మానసిక వికాసం కొరకు ప్రదర్శించి చూపవలెను. మన ఆలోచనల కనుగుణముగా భార్యను ప్రేమతోను, స్నేహముతోను చూచుకొనవలెను. భార్య గౌరవమైన గొప్పకుటుంబమునకు చెందియుండవలెను. ఎందుకనగా భార్య యొక్క వ్యవహారము వలన మొత్తము పరివారముపై ప్రభావము పడును. ఇతరుల నుండి మనము ఏ విధమైన వ్యవహారమునాశించెదమో అట్లే స్వయంగా మనమే ఆ రీతిగా ఇతరులతో వ్యవహారము చేయవలెను.

మనము సమాజంలో ఉంటూ సామాన్య జన సభలలో పాల్గొనవలసి ఉంటుంది. కాని మాంసము, మద్యపానమున్నచోట్లకి వ్యవహార సంబంధము నిలుపుకొనుటకు గాను

వెళ్ళవలసిఉంటుంది. కాని మనము అక్కడికి వెళ్ళిన తర్వాత మన ఉపస్థితిని నివేదించి సాధ్యమైనంత త్వరగా తిరిగి రావలెను.

గురుభక్తి ప్రేరితమయిన గానములో ఆనందమును పొందుము. కాని అనుచితమైన చిత్తాకర్షణ కల్గించు పాటలను ఇష్టపడవద్దు. అట్టి పాటలు వినినప్పటికీ వాటిలో ఆనందమును గ్రహింపరాదు. ధర్మ సమాజమునకు విరుద్ధమైనట్టి కార్యములు చేయుట కొరకు ఎవ్వరైన బలవంతం చేసినప్పుడు వారు బంధువులైనను, సంబంధీకులయినను వారితోడి సంబంధము తెంపుకొనుము. ఎందుకనగా అటువంటి సంబంధములు కష్టసమయములందు సహాయపడవు. వారు ఏరకంగాను సహాయము చేయరు.

మత్తు పదార్థములకు అలవాటు పడవద్దు. దోషారోపణాయుక్తమైనట్టి గాని, నీచ సంబంధమైనట్టి గాని, నిరంకుశ స్వభావయుక్తమైనట్టి గాని వ్యవహారములు అనుచితములయినట్టివి. అందరి హృదయములపై ప్రభావము చూపునట్టి వ్యవహారములలో అనుచితములయిన ప్రసంగముల యొక్క ప్రభావము చెరగనిదై ఉంటుంది. ఇందుచేత ప్రభావములనుండి దూరముగా ఉండవలెను. అసభ్యమైన ప్రవర్తనతో ఇతరుల ఉత్సవములకు భంగం కల్పింపరాదు.

సాధారణమైన జీవనము, సానుభూతి, విశ్వాసము, ఈశ్వరేచ్ఛా విధానము ఇవి అన్నియు సత్సంగ మార్గమునకు చెందినవి. ఇది తథ్యము. ఈ విధానమందు ఈశ్వరుని పై భారముంచి ప్రకృతి నియమానుసారంగా కార్యాచరణ చేయుట ఉచితము. వ్యక్తికి అన్నపాన ప్రాణవాయువులెంత ఆవశ్యకమో సాధకుల యొక్క సదాచార నిర్మాణముల కొరకు నైతిక నియమములు మరియు కర్తవ్యపాలన అంతే అవసరము. ఒక వస్తువు గాని, విషయమే గాని, దానియొక్క పరిజ్ఞానము, మహత్తు తెలియనంతవరకు ఏ వ్యక్తి కూడ దానికి ప్రాముఖ్యము నీయజాలడు. దీని యొక్క జ్ఞానమును కల్పించుట మన ఆధ్యాత్మిక సంస్థలలోని సాధకులకు ఎంతో అవసరము. ఏ సంస్థకు చెందిన అభ్యాసి గాని, ఆతని నడవడి, వ్యవహారము అతని ఆధ్యాత్మిక సంస్థ యొక్క సదాచార నిర్మాణమునకు ప్రతీక అగును. అందుచేత ప్రవచనములు పల్కుట గాని ఉపదేశములిచ్చుటగాని, ఉపన్యాసములు వినుట గాని ఆవశ్యకముకాదు. వాటిని విన్న మీదట మన జీవన మందు వాటిని

ప్రతి కార్యమందును ఆచరించుట గొప్పతనము. ఒక అభ్యాసీ నిజమైన అభ్యాసీ అగుటకు ఇట్టి కార్యాచరణయే ఒక చిహ్నము. ఆధ్యాత్మిక ప్రగతికి కూడా ఇది అంతే ఆవశ్యకము.

లాలాజీ మహారాజు గారు వచించిన నియమములు, ఆదేశములు, కర్తవ్యములు మొదలైన వాటిలోని ప్రతి శబ్దము మన ""సహజమార్గ" సాధనలో ఎంతో మహత్వపూర్ణమయినవన్న విషయం సర్వ విదితమే.

సత్సంగీలు (అభ్యాసీలు) సూర్యోదయాత్పూర్వమే మేలుకొనవలెను. శౌచాది కర్మలనంతరము స్నానమాచరించవలెను.

కారణాంతరములచే స్నానము సాధ్యము కానిచో శరీర శుభ్రత సాధించి స్వచ్ఛమైన వస్త్ర ధారణ చేయవలెను. అనగా దేహ, వజ్రములకు శుభ్రత శ్రద్ధ వహించవలెను. మన సంస్థలోని అభ్యాసీలకు సూచించబడిన సాధనా విధానమును ప్రతిదినము తప్పనిసరి పాటించవలెను. సాధనను ప్రార్థనతో మొదలిడవలెను. ప్రతి యొక్క అభ్యాస గురు ద్వారా చెప్పబడిన ప్రార్థనను కంఠస్థము చేసి ప్రార్థన యొక్క భావమును అర్థము చేసుకొనవలెను.

సత్సంగము జరుపుటకు స్థల నిర్ణయము జరుగుతుంది. అట్లే కాల నిర్ణయము కూడా చేయబడుతుంది. అభ్యసీలందురు అక్కడ ఆ రోజున నిర్ణీత సమయమందు ధ్యానము, సత్సంగము చేయవలెను. ఎవరికేని అక్కడికి వెళ్ళుటకు సాధ్యము కానిచో అట్టివారు ఇంటియందే కూర్చుని ధ్యానము చేయవలెను.

మానసిక శారీరక స్వచ్ఛత మరియు స్థల శుభ్రత మొదలైన అన్ని విషయముల స్వచ్ఛతపై విశేషమయిన శ్రద్ధ వహించుట ఎంతో ఆవశ్యకము. రాత్రి నిద్రించుటకు ముందుగ ప్రభువు తన ముందు ఉన్నాడని భావించి చక్కటి వినమ్రతతో కూడిన సమర్పణా భావముతో ప్రార్థన చేయవలెను. రాత్రి 9 గం॥లకు విశ్వ సౌభ్రాతృత్వము దృష్టిలో ఉంచుకొని ధ్యానము, ప్రార్థన చేయవలెను. అభ్యాసము చేయుటకు ఒక వేళ. నియమిత సమయము లభ్యము కానిచో సంసారిక కార్యకలాపము, వృత్తి వ్యవసాయ వ్యవహారములు చేయుచూ, సమయమును వెచ్చించి ఏదో ఒక సమయమున అభ్యాసము చేయవలెను. సత్సంగము చేయు సంస్థలలో 'శుద్ధత' పైన ప్రాధాన్యత ఇవ్వబడుతున్నది. అది శరీరముగాని, హృదయము గాని, స్థలముగాని అన్నపానములు గానీ అన్నింటిలో శుద్ధత ఉండవలెను. దోషయుక్తమయినట్టి గాని సందేహాత్మక మైనట్టి గాని

భోజనమును తీసుకోరాదు. భోజనము సాధ్యమయినంత శుద్ధతతో తయారు చేసినదై ఉండవలెను. అభ్యాసీకి భోజనము ఆవశ్యకమే అయితే భుజింపవలెను. ఎంత ఆకలి ఉన్నదో అంతకు తక్కువే తినవలెను. భోజనము చేయునప్పుడు తక్కువగా మాట్లాడుట మంచిది. మాదక ద్రవ్యములయిన మద్యము మొదలైన వాటికి దూరముగా ఉండవలెను. వీటి ఉపయోగము వలన మనస్సుకు చాంచల్యము పెరుగును. ఇందుచేత ధ్యానము నిలుపుటలో ఇబ్బంది కలుగును.

అభ్యాసీ అయిన పిదప మాంసము భుజించుట మానవలెను. మద్యము వలెనే మాంసము కూడా చిత్త చాంచల్యము కలిగించును. కేవలం స్వాదిష్టతనుద్దేశించి వీటిని తీసుకోరాదు. కాని వైద్య సలహా ననుసరించి రోగ నివారణకు గాని, బలహీనతను పోగొట్టుటకు గాని అవసరమైన యెడల ఔషధ భావనతో స్వీకరించవలెను. సార్వజనిక భోజనములకు సాధ్యమయినంత తక్కువగా వెళ్ళవలెను. తప్పనిసరి అయిచోటికే భోజనమునకు వెళ్ళవలెను. భోజనము యొక్క స్వచ్ఛతపై పూర్తి విశ్వాసమున్నపుడు మాత్రమే ఆ భోజనమును గ్రహింపవలెను. అపవిత్రమైన భోజనమును గ్రహించరాదు. గత్యంతరము లేని పరిస్థితులలో కూడా భోజనము ముట్టుట ఉచితము కాదు. దినమందు వ్యర్థముగా కాలము గడపరాదు. పనిలేని సమయమందు, లేదా పనితర్వాత లభించిన అవకాశమందు గురు (ఈశ్వర) సంబంధమైన గ్రంథముల నభ్యసింపవలెను. ఎవ్వరి హృదయమునకు కూడా కష్టము కల్గించరాదు. అది కూడా పాపమే. మననోటితో ఎవరిని గురించి చెడు మాట్లాడరాదు. ఎదురుగా గాని చాటుగ గాని ఇతరుల లోపములను గూర్చి మాట్లాడరాదు. అన్యుల లోపములను గూర్చి మాట్లాడరాదు. వారి అనుచితమైన కార్యముల గూర్చిన వర్ణన సేయరాదు. అన్యుల లోపములను వెదకునట్టి ప్రయాసకూడ అసభ్యమైన వ్యవహారమే. స్నేహితునితో గాని, తోటి అభ్యాసీతో గాని నీచమైన వ్యవహారములు చేయరాదు. కష్టములో ఉన్నవారికి వెంటనే సహాయము చేయవలెను. ఇతరులకు సహాయము చేయుటవలన ఫలము శుభప్రదమగును. అభ్యాసీ అయిన వాడు చెడ్డ మనుషులను ఏవగించుకోరాదు. ఏ మనిషినీ అసహ్యించుకోరాదు. అతని యొక్క చెడు స్వభావమునకు దూరముగా ఉండవలెను. ఏవగింపు భావన అభ్యాసీ హృదయము నందు వసించుట అతనికి శ్రేయస్కరము కాదు. అటువంటి వ్యక్తుల శ్రేయస్సు కొరకు వారికి మంచి చెడుల విచక్షణా జ్ఞానమును కల్పించుటకొరకు ఈశ్వరుని ప్రార్థించవలెను. బికారితో కూడ అనుచితమైన శబ్ద ప్రయోగము చేయరాదు. అతనికి ఏదైన చెప్పదలచిన యెడల నమ్రత తోను మధురమైన మాటలతోను చెప్పవలెను. ఏదైన ఇవ్వదలచిన

యెడల ప్రేమానురాగములతో ఇవ్వవలెను. ఎవ్వరినైన మందలించదలచినచో మధురమైన మాటలతోనే చెప్పవలెను. గాని కఠోర శబ్ద ప్రయోగము చేయరాదు. ఏలననగా వారిని కఠినమైన మాటలు ప్రభావితం చేయజాలవు. రెండు మృదు వచనములే ప్రభావితము చేయగలవు. స్త్రీ పురుషుల మధ్య ఒక దూరము వారి మర్యాదకు చిహ్నము. అభ్యాసీ సోదరీ సోదరులు ఈ మర్యాదను పాటించవలెను. భార్యలేని సమయములో ఏ స్త్రీతో నైనా మాట్లాడవలసి వచ్చినచో ఎవ్వరినైన సమక్షమందు ఉంచుకొని సంభాషించవలెను. అట్లే భర్తలేని సమయములో ఏ పురుషునితో మాట్లాడవలసి వచ్చిన యెడల సమక్షమందు ఎవ్వరినైన ఉంచుకొని భాషించవలెను. ఇతరుల ధనసంపదలపైన గాని పరాయి స్త్రీల పైన చెడు దృష్టిసోకనీయరాదు. ఆవశ్యకతాను సారముగా సామాన్యమైన స్వచ్ఛమైన వస్త్రధారణ చేయవలెను. భూషణాలంకారములు అతిగా వాడరాదు.

రాబడిలో కొంతభాగము దానము కొరకు అవశ్యము కేటాయించవలెను. వీలయినంత ధనము రాబడి నుంచి మిగిల్చిఎల్లప్పుడు దగ్గర ఉంచుకొనవలెను. మన పరివారములో ఆపదలు గాని వ్యాధులు గాని తటస్థించినప్పుడు ఈ డబ్బు అక్కరకు వచ్చును. అట్లు కాకున్నను ఈ ధనమును శుభకార్యములలో వినియోగించవచ్చును.

మనకంటే వయస్సులో పెద్దవారిపై ఆదరణ, చిన్నవారిపై ప్రేమ, సత్సంగీల పై వాత్సల్యము మరియు సజ్జన సాంగత్యము ఉంచుకోవలెను. మనస్సులు కలవని వారితో దూరముగా ఉండవలెను. పరధర్మమును, ఇతర జాతులను, ఇతర గురువులను గాని నిందించరాదు. ఎవ్వరేని ధర్మ సంస్థాపకుని గురించి గాని, తన గురువు గురించి గాని ఎక్కడైన దూషణము జరుగుచున్న యెడల తక్షణమే ఆ స్థానమును వదిలిపెట్టవలెను. పిల్లలకు ఉన్నత మైన విద్యాబుద్ధులు నేర్పించవలెను. ఋణములు తీసుకోరాదు. వడ్డీలకు డబ్బు ఇచ్చి డబ్బు సంపాదించరాదు. ఇది అక్రమ సంపాదన. కఠిన పరిశ్రమతో సంపాదించిన డబ్బు మాత్రమే ఉత్తమమయినది. డబ్బుతో జూదమాడుట వలన మానసికోన్నతి కలుగదు.

ఎవ్వరైన వ్యక్తిగాని బంధువుగాని మరణించినపుడు శాంతము వహించి వారి యొక్క ఆత్మశాంతి కొరకు ప్రార్థన చేయవలెను. మరణానంతరము 10వ రోజు, 11వ రోజు వంటి సంస్కారములు మరణించిన వ్యక్తికి గాని, చేయువారికి గాని లాభదాయకము కాదు. అట్లు గాక

పవిత్రతతోను, శుద్ధతతోను భోజనము వండించి అంగవిహీనులకు, బీద వారికి, పిల్లలకు పంచిన యెడల అది చాలా ఉత్తమమైనది. దివంగతమైన ఆత్మకు ముక్తి కొరకు ఈశ్వరుని ( తన గురువును) ప్రార్థించవలెను. శక్త్యానుసారముగ వస్త్రములు, వంటపాత్రలు, భోజనము మొదలైన వాటిని అంగవిహీనులకు దానము చేయవలెను. ఇట్లు చేసిన యెడల దివంగతమైన ఆత్మకు దానమిచ్చు వ్యక్తికి యిరువురికి లాభదాయకము.

ప్రతి అభ్యాసీ తనకున్నంతలో మసలుకొనవలెను. తన రాబడితో మాన మర్యాదలతో ఉండగలిగితే అందులో ప్రతి మనిషికి గౌరవము గొప్పతనము ఉండును. ఏలననగా మనిషికి అవసరములు ఇచ్ఛానుసారముగా పెరుగుతూ ఉంటాయి. అవసరములను రాబడికి తగినట్లుగా మిత పరచుకొని శ్రమించి తెచ్చిన సంపాదనతో తానుభుజించి తనపరివారమునకు తినిపించవలెను. ఎందుకనగా ఇంటి వద్ద ఖర్చు అయ్యే డబ్బు యొక్క ప్రభావము పరివారములోని ప్రతి జీవిపైన పడుతుంది. అందువలన తన రాబడిని చూచుకొని అవసరములను మితపరచుకొని ప్రతి ఒక్క ఒత్తిడిని తట్టుకోవలెను. అది సమయాసమయములందు ఇబ్బందులు, వ్యాకులతలు వచ్చినప్పుడు తనకు గాని పరివారములోని వారికి గాని ఏదో ఒక ఖర్చుకు పనికి వచ్చును. ఆవశ్యకతానుసారముగా సన్యాసులకు విందు, దాన దక్షిణాదులు మొదలైన మంచి కార్యములు చేయవచ్చును.

## సత్సంగీలకు దినచర్య

మహోన్నత సంస్థలో అభ్యాసీ అగుట చేత మనందరికి దినచర్య నియమ బద్ధమై ఉండవలెను. కర్తవ్య పాలనలో కొన్ని నియమములకు లోబడి బంధీ అయి ఉండవలెను. ఈ నిర్బంధము వ్యక్తిని అనుచితమైన మార్గములోనికి పోనీయక, ఉచిత మార్గము నుండి భ్రష్టత్వము చెందక ఉండునట్లు రక్షించగలదు. ఇది చూచుటకు, చదువుటకు, వినుటకు, కఠినముగ తోచును. కాని ఆచరణలోనికి వచ్చిన పిమ్మట నిత్యసాధనవలన మనమందరము చక్కని అభ్యాసులము కాగలము.

సూర్యోదయాత్పూర్వమే (సూర్యోదయమునకు పూర్వమే) ప్రతి అభ్యాసీ మేల్కొనవలెను. అటు పిమ్మట ఇంటి శుభ్రత మొదలైన కార్యములను పరివారములోని సదస్యులందరు పంచుకొనవలెను. స్నానానంతరము సంధ్యోపాసన సూర్యోదయమునకు పూర్వమే

ముగించుకొనవలెను. ఇంటిలో సంధ్యోపాసన కొరకు ఒక స్థానమును నిర్ణయించుకొనవలెను. తమ స్వంత ఆసనముపై కూర్చొని రోజు ధ్యానమాచరించ వలెను. ధ్యానము చేయు స్థల శుభ్రత గురించి శ్రద్ధ వహించవలెను. పూజ (ధ్యానము) సహజ మార్గము యొక్క ప్రార్థనతోనే ప్రారంభించవలెను. నిత్యావసరమగు పనులను ముగించి అల్పాహారము సేవించవలెను. ఆ తర్వాత వ్యవహారములు లేదా ఉద్యోగములకు వెళ్ళవలెను. అల్పాహారము, భోజనముల సమయములు నిర్ణీతమై ఉండవలెను. నిద్రా సమయము కూడా  నియమితమై ఉండవలెను. గృహమందు పిన్నలు వారి వయస్సుకు తగినట్లు చదువు, ఇంటి పనులు చేయవలెను. స్త్రీలు, పిల్లలు కూడా వారి శక్త్యానుసారముగ పనులు చేయవలెను. వేళ ప్రకారంగ స్త్రీలు చేయవలసిన పనులను కుమార్తెలు పంచుకొవలెను. సంధ్యాసమయమందు పరివార సభ్యులందరు ఆసీనులై ధ్యాన సంబంధమైన సత్సంగము చేయవలెను. రాత్రి 9 గంటలలోపుగా భోజనం ముగించి మెల్లిగ పచారులు చేసి ఈశ్వరుని (గురుని) స్మృతిలో ప్రార్థన చేయుచూ నిద్రలో మునిగిపోవలెను. అనుచితమైన వ్యవహారములకు దూరముగా ఉండవలెను. సంసారమందలి అనుచిత కార్యములు, అలవాట్లు వ్యవహారములు అన్నియు బాధాకరమైనవి. అందుచేత స్వచ్ఛమైన నిర్మలమైన వాతావరణమందు ఉండుట కొరకు ప్రతి అభ్యాసీ ప్రయత్నము చేయవలెను. ఇది అన్ని విధముల అభ్యాసీలకు లాభదాయకమైనది. రాత్రి ఎల్లప్పుడు 10 గం॥

దాటకుండ నిద్రించవలెను. ఉదయం 41/2 గం॥కు మేల్కొని తమ దినచర్యలో లగ్నము కావలెను. ఇదియే జీవనము.